అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :09 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శుక్రవారం- 12 - సెప్టెంబర్- 2025

## నిఫ్టీ సరికొత్త మైలురాయి... 25,000 దాటిన సూచీ!

వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

చరిత్రాత్మక 25,000 మార్కును అధిగమించిన నిఫ్టీ

అమెరికా టారిఫ్ ల షాక్ నుంచి పూర్తిగా కోలుకున్న సూచీలు

బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు

డాలర్‌తో పోలిస్తే బలహీనపడిన రూపాయి... 88.40 వద్ద స్థిరపడ్డ మారకం




ఢిల్లి : భారత స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు కూడా లాభాల జోరును కొనసాగించాయి. గురువారం ట్రేడింగ్‌లో సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి. ముఖ్యంగా, నిఫ్టీ చరిత్రలో తొలిసారి కీలకమైన 25,000 మైలురాయిని దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ఉదయం కాస్త బలహీనంగా ప్రారంభమైనప్పటికీ, ఆ తర్వాత పుంజుకుని లాభాల్లోకి మళ్లాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి మిగతా..2లో

## మరోసారి భారీ వర్షాలు.. హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ కేంద్రం

నగరంలో కొన్ని గంటల నుంచి నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో రహదారులపై నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి.



హైదరాబాద్: నగరంలో మరోసారి వర్షం మొదలైంది. ఇవాళ(గురువారం) నగరంలోని పలు చోట్ల ఇప్పటికే కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగే పరిస్థితికి చేరుకున్నాయి. పంజాగుట్ట, అమీర్ పేట్, కూకట్ పల్లి, సికింద్రాబాద్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్?, ప్యాట్నీ, తార్నాక, ఎల్బీనగర్, పాతబస్తీ ప్రాంతాల్లో వర్షం పడింది. ఉదయం నుంచీ ఉక్కపోత వాతావరణంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నగరవాసులకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించింది. నగరంలో కొన్ని గంటల నుంచి నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో మిగతా..2లో

## నేపాల్ టూ ఏపీ..
## సహాయక చర్యలు సక్సెస్!




- విమానంలో బయలుదేరిన తెలుగువారు
- వారి ఆనందం చూసి తృప్తి కలుగుతోంది
- మంత్రి నారా లోకేశ్ ట్వీట్?

అమరావతి : మంత్రి నారా లోకేశ్?చొరవతో నేపాల్‌లోని తెలుగువారు ఖాట్మాండు విమానాశ్రయం నుంచి ఏపీకి బయలుదేరారు. ప్రత్యేక విమానంలో 144 ఏపీ వారిని ప్రభుత్వం తీసుకువస్తోంది. అక్కడి నుంచి మొదట ప్రత్యేక విమా నం విశాఖకు చేరుకోనుంది. విశాఖలో 104మందిని, తిరుపతిలో 40 మందిని దించనుంది. ఏపీ వాసులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కూటమి ప్రభుత్వం చేసింది. విమానాశ్రయంలో తెలుగువారికి స్థానిక ఎమ్మెల్యేలు స్వాగతం పలక నున్నారు. విమానాశ్రయాల నుంచి వారిని స్వస్థలాలకు చేర్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. తమను తీసుకు వస్తుండగా విమానంలో తెలుగువారు లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు. మిగతా..2లో

## లిక్కర్ స్కాంలో సిట్ దూకుడు
# జగన్ సన్నిహితుడు సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు

- లిక్కర్ స్కాంలో ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక దృష్టి
- కీలక డాక్యుమెంట్లు బయటపడే అవకాశాలు
- సునీల్ రెడ్డికి చెందిన 10 కంపెనీలకు చెందిన 5 కార్యాలయాల్లో సోదాలు జరుగనున్నట్లు తెలుస్తోంది.


మిగతాది 2లో

అమరావతి : లిక్కర్ స్కాంలో సిట్ దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. సునీల్ రెడ్డికి చెందిన 10 కంపెనీలకు చెందిన 5 కార్యాలయాల్లో సోదాలు జరుగనున్నట్లు తెలుస్తోంది. బంజారాహిల్స్ రోడ్ నెంబర్-3-స్నేహ హౌస్, బంజారా హిల్స్-రోడ్ నెంబర్ 2 - సాగర్ సొసైటీ, కాటేదాన్-రాజేందర్ నగర్, ఖైరతాబాద్ - కమలాపురి కాలనీ - ఫేజ్1లో సిట్ సోదాలు జరుగుతున్నాయి. విశాఖలోని వాల్తేర్ రోడ్- వెస్ట్ వింగ్?లో ఉన్న మరో కార్యాలయంలో సోదాలు చేస్తున్నారు. హైదరాబాద్-విశాఖల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నాయి.

ఏకకాలంలో హైదరాబాద్ - విశాఖలో సోదాలు

హైదరాబాద్‌లోని బంజారా హిల్స్ రోడ్ నెంబర్-3 స్నేహ హౌస్

బంజారా హిల్స్ రోడ్ నెంబర్-2 సాగర్ సొసైటీ

కాటేదాన్ - రాజేందర్ నగర్

ఖైరతాబాద్ కమలాపురి కాలనీ ఫేజ్-1

విశాఖ - వాల్తేర్ రోడ్ - వెస్ట్ వింగ్

సునీల్ రెడ్డి కంపెనీలు: సునీల్ రెడ్డికి చెందిన 10 కంపెనీలకు చెందిన 5 కార్యాలయాలపై సిట్ దృష్టి సారించింది. ఇందులో సునీల్ రెడ్డి హైదరాబాద్?లోని 8 కంపెనీలకు 4 కార్యాలయాలు, విశాఖలోని రెండు కంపెనీలకు 1 కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు.

ఆర్ ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్ గ్రీన్ స్మార్ట్ ఇన్ఫ్రాకాన్ గ్రీన్ టెక్ ఇంజనీరింగ్ సిస్టమ్స్ శేఖర్

## నేపాల్‌లో చిక్కుకున్నవారిని
## సురక్షితంగా తీసుకొస్తాం




- నేపాల్‌లోని తెలుగు వారి కోసం ఏపీ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు
- వారి రక్షణ కోసం అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశం

అమరావతి : నేపాల్?లో చిక్కుకున్న వారిని తిరిగి స్వస్థలానికి తీసుకువస్తామని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. నేపాల్‌లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈరోజు అనంతపురంలో సూపర్? సిక్స్?-సూపర్? హిట్? కార్యక్రమానికి వెళ్లాల్సిన లోకేశ్?, ఆ కార్యక్రమాన్ని రద్దు చేసుకుని నేపాల్?లో చిక్కుకున్న వారిని తీసుకువచ్చేందుకు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

## భారత్, మారిషస్ ఒకే కుటుంబం
# ఇకపై లోకల్ కరెన్సీలో వాణిజ్యం

- వారణాసిలో మారిషన్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో ప్రధాని మోదీ భేటీ
- ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో మారిషన్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో భేటీ అయిన ప్రధాని




ఢిల్లి : భారత్, మారిషస్ రెండు దేశాలే కానీ- వాటి కలలు, గమ్యాలు ఒకటేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇరు దేశాలు కేవలం భాగస్వాములు మాత్రమే కాదని ఒక కుటుంబమని వ్యాఖ్యానించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో మారిషన్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో భేటీ అయిన ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో పలు కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, మారిషస్ ప్రత్యేక ఆర్థిక మండలి భద్రత, సముద్ర సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. స్థానిక కరెన్సీలో వాణిజ్యం చేసేందుకు ఇరుదేశాలు నిర్ణయించాయని చెప్పారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్..
## ఇండియా కూటమిలో ప్రకంపనలు!




ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విపక్ష కూటమికి ఎదురుదెబ్బ

ఎన్డీఏ అభ్యర్థికి సంఖ్యాబలం కన్నా 14 ఓట్లు ఎక్కువ

ఇండియా కూటమిలో క్రాస్ ఓటింగ్ జరిగిందన్న ఆరోపణలు

జరిగిందంతా దేశం చూసిందన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి

మనస్సాక్షితో ఓటేశారంటూ కేంద్ర మంత్రి రిజిజు వ్యాఖ్యలు

ఢిల్లి : ఉపరాష్ట్రపతి ఎన్నికల ఫలితాలు విపక్ష ఇండియా కూటమిలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఎన్డీఏ అభ్యర్థికి ఊహించిన దానికంటే 14 ఓట్లు అదనంగా లభించడంతో కూటమి ఐక్యతపై మరోసారి సందేహాలు మొదలయ్యాయి. ఈ పరిణామం జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి

## రాహుల్ గాంధీ గీత
# దాటుతున్నారు!
## ఖర్గేకు లేఖ రాసిన సీఆర్పీఎఫ్

రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై

సీఆర్పీఎఫ్ తీవ్ర ఆందోళన

భద్రతా నిబంధనలను పదేపదే

ఉల్లంఘిస్తున్నారని ఆరోపణ

ఈ విషయంపై కాంగ్రెస్ అధ్యక్షుడు

ఖర్గేకు లేఖ రాసిన కేంద్ర బలగాలు

రాహుల్ తీరుతో భద్రతకు పెను ముప్పు

వాటిల్లుతుందని హెచ్చరిక

జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉన్నా సమాచారం

ఇవ్వడం లేదని వెల్లడి




ఢిల్లి : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తన విదేశీ పర్యటనల సందర్భంగా భద్రతా నిబంధనలను తరచూ ఉల్లంఘిస్తున్నారని, ఇది ఆయన భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

## కేటీఆర్‌కు ప్రతిష్ఠాత్మక
## అంతర్జాతీయ పురస్కారం


2లో..

- ప్రతిష్ఠాత్మక 'గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025'కు ఎంపిక
- పర్యావరణ పరిరక్షణ కృషి చేశారంటూ పురస్కారం
- అమెరికాలోని న్యూయార్క్‌లో జరగనున్న అవార్డు ప్రదానోత్సవం
- ఈ నెల 24న 'ఎన్‌వైసీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్'లో పురస్కార ప్రదానం

## నీకు నీతి ఎక్కడిది...
# కేటీఆర్‌పై సీతక్క ఫైర్

- మీ పార్టీలో అప్పుడు చేర్చుకున్న వాళ్లకు ఏం జీన్స్ ఉన్నాయని ప్రశ్నించారు.
- రాజీనామా చేయకుండానే మీ పార్టీలోకి చేర్చుకున్న ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కూడా ఇచ్చారని
- ఫిరాయింపులపై కోర్టుకు వెళ్లే అర్హత మీకు లేదని అన్నారు.


మిగతాది 2లో

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. జీన్స్ అనేది పుట్టుకకు సంబంధించింది అని మరి మీ పార్టీలో అప్పుడు చేర్చుకున్న వాళ్లకు ఏం జీన్స్ ఉన్నాయని ప్రశ్నించారు. నాడు రాజ్యాంగ ఉల్లంఘన చేసి కాంగ్రెస్, టీడీపీ ఎమ్మెల్యేలను చేర్చుకున్న నువ్వు

## బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుంది..
# మంత్రి పొంగులేటి ఫైర్

- 42శాతం బీసీ రిజర్వేషన్లతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్ఘాటించారు.
- కామారెడ్డి బీసీ విజయోత్సవ బహిరంగ సభ విజయవంతం కోసం జనసమీకరణ ఏర్పాట్లపై చర్చించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



హైదరాబాద్,: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేస్తుంటే.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం అడ్డుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ(గురువారం) హైదరాబాద్‌లోని మంత్రి పొంగులేటి నివాసంలో కాంగ్రెస్ నేతలు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## నిఫ్టీ సరికొత్త మైలురాయి... 25,000 దాటిన సూచీ!

సెన్సెక్స్ 123.58 పాయింట్లు పెరిగి 81,548.73 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 32.40 పాయింట్లు లాభపడి 25,005.50 వద్ద ముగిసింది. రోజులో తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొన్న సెన్సెక్స్, ఒక దశలో 81,642 గరిష్ఠ స్థాయిని తాకింది. కొన్ని రోజుల క్రితం భారత్‌పై అమెరికా అనూహ్యంగా 50 శాతం టారిఫ్‌లు విధించడంతో నిఫ్టీ 24,400 స్థాయికి పడిపోయిన విషయం తెలిసిందే. "ఆ పతనం నుంచి మార్కెట్ క్రమంగా కోలుకుంది. దేశీయ ఆర్థిక వ్యవస్థపై తక్కువ ప్రభావం ఉంటుందన్న అంచనాలు, అమెరికా విధానాలకు భారత ప్రభుత్వం వ్యూహాత్మకంగా స్పందించడం, జీఎస్టీ వంటి కీలక సంస్కరణలు ప్రకటించడం వంటి కారణాలు మార్కెట్ పుంజుకోవడానికి దోహదపడ్డాయి" అని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ విశ్లేషించారు. సెక్టార్ల వారీగా చూస్తే నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ సూచీలు లాభపడగా, ఆటో, ఐటీ రంగాలు నష్టపోయాయి. సెన్సెక్స్ బాస్కెట్‌లో ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ, ఏషియన్ పెయింట్స్ షేర్లు రాణించాయి. మరోవైపు, ఇన్ఫోసిస్, టైటాన్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాలను చవిచూశాయి.

### బలహీనపడిన రూపాయి

ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి విలువ క్షీణించింది. డాలర్ ఇండెక్స్ బలంగా ఉండటం, మిశ్రమ ఎఫ్ఐఐ ప్రవాహాల కారణంగా రూపాయి 0.35 శాతం బలహీనపడి డాలర్‌తో పోలిస్తే 88.40 వద్ద ముగిసింది. "అమెరికాలో వెలువడనున్న సీపీఐ ద్రవ్యోల్బణ గణాంకాలు డాలర్, రూపాయి కదలికలపై ప్రభావం చూపవచ్చు. ముడి చమురు ధరలు తక్కువ స్థాయిలో ఉండటం రూపాయికి పాక్షికంగా మద్దతు ఇస్తోంది" అని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన జతిన్ త్రివేది తెలిపారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్..

## ఇండియా కూటమిలో ప్రకంపనలు!

ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, ఇండియా కూటమి తరఫున బరిలో నిలిచిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు మాత్రమే లభించాయి. వాస్తవానికి ఎన్డీఏకు ఉన్న సంఖ్యాబలం కంటే 14 ఓట్లు ఎక్కువగా పోలవ్వడంతో విపక్షాల శిబిరంలో క్రాస్ ఓటింగ్ జరిగిందని స్పష్టమైంది. ఈ ఫలితాలు ఇండియా కూటమిలోని పార్టీల మధ్య తీవ్ర అపనమ్మకాన్ని సృష్టించాయి. ఈ పరిణామాలపై ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్పందించారు. క్రాస్ ఓటింగ్ గురించి తాను ప్రత్యేకంగా మాట్లాడబోనని, జరిగిందంతా దేశ ప్రజలు గమనించారని ఆయన వ్యాఖ్యానించారు. పదవుల కోసం పార్టీల్లో చేరాల్సిన అవసరం తనకు లేదని ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడుతూ ఆయన స్పష్టం చేశారు. పోలింగ్‌లో కొన్ని ఓట్లు చెల్లుబాటు కాకపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన అన్నారు. మరోవైపు ఈ క్రాస్ ఓటింగ్ వ్యవహారం ఇండియా కూటమిలో అంతర్గత ఆరోపణలకు దారితీసింది. ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ఒకరిపై ఒకరు అనుమానాలు వ్యక్తం చేసుకుంటున్నాయి. ఆర్జేడీ, జేఎంఎం, శివసేన (యూబీటీ) పార్టీలకు చెందిన కొందరు ఎంపీలు కూడా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి ఉండవచ్చని జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇదే సమయంలో, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోశాయి. "మనస్సాక్షితో ఓటు వేసిన ఇండియా కూటమి ఎంపీలకు ప్రత్యేక ధన్యవాదాలు" అని ఆయన పేర్కొనడం విపక్షాలను ఇరకాటంలో పడేసింది. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామం రాహుల్ గాంధీ వ్యూహాలకు, కూటమి ఐక్యతకు పెద్ద సవాలుగా మారిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మరోసారి భారీ వర్షాలు..

## హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ కేంద్రం

రహదారులపై నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. యూసఫ్?గూడ, మధురానగర్?, అమీర్?పేట్?, ఎస్ఆర్? నగర్?, ఎర్రగడ్డ, సనత్? నగర్?, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్? పరిసర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఈ వర్షాలు మొదలయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ ఇవాళ (గురువారం) వర్షం కురిసింది. ఆదిలాబాద్?, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్?, నిజామాబాద్?, రాజన్న సిరిసిల్ల, జయశంకర్? భూపాలపల్లి, మహబూబాబాద్?, సిద్దిపేట, మెదక్?, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## లిక్కర్ స్కాంలో సిట్ దూకుడు

## జగన్ సన్నిహితుడు సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు

ఫౌండేషన్ గ్రీన్ టెల్ ఎంటర్ ప్రైజెస్ గ్రీన్ కార్ట్ మీడియా వయోలేటా ఫర్నిచర్స్ గ్రీన్ స్మార్ట్ జెన్నీస్ పెట్రో కెమికల్స్ అండ్ లాజిస్టిక్స్ గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రేడింగ్ ఇలా 10 కంపెనీలు నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ లిమిటెడ్, ఫౌండేషన్ హోదాల్లో సునీల్ రెడ్డి కార్యకలాపాలు రన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు చేస్తుండడంతో కీలక ఆధారాలు లభ్యమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు మధ్యంతర బెయిల్? గడువు ముగియటంతో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో లొంగిపోయారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేసేందుకు మిథున్‌రెడ్డికి కోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. బెయిల్ గడువు ముగియటంతో ఈ రోజు మిథున్‌రెడ్డి జైలులో లొంగిపోయారు. మద్యం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మిథున్‌రెడ్డి జులై 20 నుంచి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. 'బిగ్‌బాస్' జాంబియాకు తరలించినట్లు సిట్ గుర్తించింది. అక్కడ మెటల్, మైనింగ్, ఆహార ప్రాసెసింగ్ రంగాల్లో సుమారు 400 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టారని దర్యాప్తులో బయటపడింది. ఈ డబ్బు హవాలా మార్గాలు, డొల్ల కంపెనీల ద్వారా రూటింగ్ చేసినట్లు సమాచారం. వైఎస్సార్సీపీ హయాంలో ఒక్కో కేసుకు 150 నుంచి 600 రూపాయల వరకు ముడుపులు వసూలు చేసి దాదాపు రూ.3,500 కోట్లు సొంతం చేసుకున్నారని సిట్ తేల్చింది. ఆ మొత్తంలో కొంత స్థిరాస్తి వ్యాపారాలు, ఎన్నికల ఖర్చులు, మరికొంత జాంబియా, దుబాయ్, యూకే, అమెరికాలకు తరలించినట్లు గుర్తించింది. జాంబియాలో ఒక నేత కుటుంబ సంస్థ రాగి శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేసిందని, అందులో మద్యం ముడుపుల సొమ్ము వాడినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రాజ్‌కెసిరెడ్డి, వెంకటేశ్‌నాయుడు తదితరులు జాంబియా, టాంజానియా, జింబాబ్వేల్లో మైనింగ్ ప్రాజెక్టులు ప్లాన్ చేసినట్లు సిట్ కనుగొంది.

## నేపాల్? టూ ఏపీ.. సహాయక చర్యలు సక్సెస్!

### రాష్ట్రంలో కలెక్టర్ల బదిలీ.. ఉత్తర్వులు జారీ

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్? ట్వీట్?చేశారు. ఖాట్మాండు నుండి విశాఖపట్నం, తిరుపతికి ప్రత్యేక విమానంలో 144 మంది తెలుగువారు చేరుకుంటారని అన్నారు. నేపాల్‌లో ఉన్న తెలుగువారి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలు ఫలించాయన్నారు. గత 36 గంటలుగా వారిని క్షేమంగా తీసుకురావడానికి అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. తెలుగువారి ముఖాల్లో కనిపించిన ఆనందం, ఊపిరి పీల్చుకున్న తృప్తి ఈ ప్రయత్నాల విజయాన్ని తెలి యజేస్తున్నాయని లోకేశ్?వెల్లడించారు. ఈ సహాయ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆర్టీజీఎస్, ఎన్ఆర్టీ, ఏపీ భవన్ బృందాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరి నిరంతర సేవలతోనే ఈ విమాన ప్రయాణం సాధ్యమైందన్నారు. ఇంకా నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు వారిని ఆదుకోవడానికి ఏపీ భవన్ 24/7 హెల్ప్‌లైన్ అందుబాటులో ఉంది. ప్రపంచం ఎక్కడ ఉన్నా, మీకు అండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిలుస్తుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## కేటీఆర్‌కు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. పర్యావరణ పరిరక్షణకు కేటీఆర్ కృషి చేశారంటూ, ఆయనను 'గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025'కు ఎంపిక చేశారు. ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఘనంగా జరగనుంది. ఈ నెల సెప్టెంబర్ 24వ తేదీన అక్కడ నిర్వహించనున్న 9వ 'ఎన్‌వైసీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్' వేదికగా కేటీఆర్‌కు ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. పర్యావరణ పరిరక్షణ, హరిత విధానాల అమలులో కేటీఆర్ గతంలో మంత్రిగా ఉన్నప్పుడు చొరవ చూపారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పురస్కారం కేటీఆర్‌కు వ్యక్తిగతంగానే కాకుండా, తెలంగాణలో పర్యావరణ పరిరక్షణకు జరిగిన ప్రయత్నాలకు లభించిన అంతర్జాతీయ గుర్తింపుగా పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## నీకు నీతి ఎక్కడిది... కేటీఆర్‌పై సీతక్క ఫైర్

ఇవ్వాళ కోర్టుకు వెళుతున్నావా. కేటీఆర్ నీకు నీతి ఎక్కడిది అని ప్రశ్నించారు. రాజీనామా చేయకుండానే మీ పార్టీలోకి చేర్చుకున్న ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కూడా ఇచ్చారని అన్నారు.

## హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యం.. మ్యాన్ హోల్‌లో పడిపోయిన చిన్నారి.. చివరికి!?

తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డిని మీ పార్టీలోకి చేర్చుకుని మంత్రి పదవులు ఇవ్వలేదా అని అడిగారు. మీకు దమ్ముంటే అప్పుడు మీ పార్టీలో జాయిన్ అయి ఇప్పుడు పదవిలో ఉన్న ఎమ్మెల్యేలను రాజీనామా చేయమను అంటూ సవాల్ చేశారు. ఫిరాయింపులపై కోర్టుకు వెళ్లే అర్హత మీకు లేదని అన్నారు. 2014, 2018లో భయపెట్టి, బెదిరించి టార్చర్ చేసి సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీలను మీ పార్టీలోకి తీసుకోలేదా అని నిలదీశారు. యూట్యూబ్‌లు పెట్టుకుని పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడించిన మాత్రాన తమకు ఏమీ కాదన్నారు. మీరేం చేశారో ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు.

# భారత్, మారిషస్ ఒకే కుటుంబం- ఇకపై లోకల్ కరెన్సీలో వాణిజ్యం

మొదటి పేజి తరువాయి



స్వేచ్ఛాయుత, బహిరంగ, సురక్షితమైన, స్థిరమైన, సంపన్నమైన హిందూ మహాసముద్రం భారత్, మారిషస్ రెండింటికీ ఉమ్మడి ప్రాధాన్యమని మోదీ పేర్కొన్నారు.

### సార్వభౌమాధికారానికి చారిత్రక విజయం!

భారత్ ఎల్లప్పుడూ హిందూ మహాసముద్ర ప్రాంతంలో మొదటి ప్రతిస్పందనదారుగా నిలుస్తుందని చెప్పారు. చాగోస్ ఒప్పందం ముగిసినందుకు మారిషస్ ప్రజలను ప్రధాని మోదీ అభినందించారు. అది సార్వభౌమాధికారానికి చారిత్రక విజయంగా అభివర్ణించారు. భారత్ ఎల్లప్పుడూ వలసరాజ్యాల నిర్మూలనకు, మారిషస్ సార్వభౌమత్వాన్ని పూర్తిగా గుర్తించడానికి మద్దతు ఇచ్చిందని తెలిపారు.

### అత్యున్నత పురస్కారం అందుకున్న మోదీ

రామ్‌గులాం ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్నారు. సెప్టెంబర్ 9వ తేదీన విచ్చేసిన ఆయన, 16 వరకు మన దేశంలో ఉండనున్నారు. తన పదవీకాలంలో భారత్?కు ఆయన రావడం ఇదే తొలిసారి. త్వరలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయోధ్య, తిరుపతిని సందర్శించనున్నారు. అయితే మోదీ, మార్చిలో మారిషస్‌ను సందర్శించారు. ఆ సమయంలో మారిషస్ అత్యున్నత పురస్కారం అందుకున్నారు. తమ దేశ అత్యున్నత పురస్కారం ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్‌ను మోదీకి రామ్‌గులాం ప్రకటించారు. ఆ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు.

### ఈ విషయం తెలుసా?

అయితే మరిషస్?లో ఎక్కువ మంది భారత సంతతి వ్యక్తులే ఉంటారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తారు. ఆ దేశానికి కష్టమొస్తే మొదట స్పందించేది మన దేశమే. పలు విపత్తుల్లో ఆపన్నహస్తం అందించింది. కొవిడ్ సమయంలో ఆ దేశానికి 13 టన్నుల ఔషధాలు, 10 టన్నుల ఆయుర్వేద మందులు పింపిణీ చేసింది. ఇండియన్ ర్యాపిడ్ రెస్పాన్స్ మెడికల్ టీమ్‌ను అక్కడికి పంపించింది. అంతేకాదు, లక్షల వ్యాక్సిన్లను ఉచితంగా పంపించింది. మారిషస్ కూడా భారత్‌కు 200 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్‌ను విరాళంగా ఇచ్చింది. 2016లో మారిషస్‌కు భారత్ స్పెషల్ ఎకనామిక్ ప్యాకేజ్ ప్రకటించింది. అక్కడ మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రాజెక్ట్, సుప్రీంకోర్టు భవనం, ఈఎన్‌టీ ఆస్పత్రి, సోషల్ హౌసింగ్ ప్రాజెక్ట్, విద్యార్థుల కోసం డిజిటల్ టేబుల్స్ కోసం రూ. 3వేల కోట్లు ప్రకటించింది. పలు ప్రాజెక్టుల కోసం మరో రూ.4వేల కోట్లు అప్పు రూపంలో ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఇవేకాకుండా ఉపాధ్యాయ్ ట్రైనింగ్ సెంటర్, జవహర్‌లాల్ నెహ్రూ ఆస్పత్రి, సుబ్రమణ్య భారతి కంటి ఆస్పత్రి, నేషనల్ లైబ్రరీ, పోలీస్ అకాడమీ, రాజీవ్ గాంధీ సైన్స్ సెంటర్, స్వామి వివేకానంద ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్ ప్రాజెక్టులకు భారత్ ఆర్థిక సాయం చేస్తోంది.

# రాహుల్ గాంధీ గీత దాటుతున్నారు!: ఖర్గేకు లేఖ రాసిన సీఆర్పీఎఫ్

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు గురువారం ఒక లేఖ రాసింది. రాహుల్ గాంధీ భద్రత విషయంలో అనుసరించాల్సిన పద్ధతులపై ఇందులో స్పష్టమైన సూచనలు చేసింది. రాహుల్ గాంధీకి జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను సీఆర్పీఎఫ్ కల్పిస్తోంది. అత్యంత కట్టుదిట్టమైన ఈ భద్రతా వలయంలో ఉన్నప్పటికీ, ఆయన తన విదేశీ ప్రయాణాల వివరాలను భద్రతా సంస్థలకు ముందుగా తెలియజేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికార వర్గాలు ఆరోపించాయి. ఇటీవల ఆయన ఇటలీ, వియత్నాం, దుబాయ్, ఖతార్, యూకే, మలేషియా వంటి దేశాల్లో వ్యక్తిగత, రాజకీయ పర్యటనలు చేశారు. ఈ పర్యటనలకు వెళ్లే ముందు ఆయన భద్రతా సిబ్బందికి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. సీఆర్పీఎఫ్‌తో పాటు, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్) కూడా ఈ విషయంపై రాహుల్ గాంధీకి నేరుగా ఒక లేఖ రాసి, దీనిని 'తీవ్రమైన అంశం'గా పరిగణించాలని సూచించింది. 'యెల్లో బుక్' ప్రోటోకాల్ ప్రకారం, ఉన్నత స్థాయి భద్రత పొందే వ్యక్తులు తమ ప్రయాణ వివరాలను, ముఖ్యంగా విదేశీ పర్యటనల షెడ్యూల్‌ను అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) బృందానికి తప్పనిసరిగా అందించాలి. దీనివల్ల ఆయా దేశాల్లో అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయడానికి వీలుంటుంది. అయితే రాహుల్ గాంధీ ఈ నిబంధనను పదేపదే ఉల్లంఘిస్తున్నారని, ఇది ఆయన భద్రతా వ్యవస్థను బలహీనపరుస్తుందని సీఆర్పీఎఫ్ తన లేఖలో పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని, భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకత్వాన్ని కోరింది. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దేశంలోని కీలక నేతల్లో ఒకరైన రాహుల్ గాంధీ భద్రత విషయంలో కేంద్ర బలగాలు నేరుగా పార్టీ అధ్యక్షుడికి లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.



ఈ లేఖలపై కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

# బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుంది.. మంత్రి పొంగులేటి ఫైర్

మొదటి పేజి తరువాయి

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి బీసీ విజయోత్సవ బహిరంగ సభ విజయవంతం కోసం జనసమీకరణ ఏర్పాట్లపై చర్చించామని తెలిపారు. 42శాతం బీసీ రిజర్వేషన్లతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. బహుజన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

### కేసీఆర్ ప్రభుత్వం ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదు: బీర్ల ఐలయ్య



గత కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు కూడా ఎందుకు ఇవ్వలేదని తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రశ్నించారు. ఆలేరు నియోజకవర్గానికి 3700 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని తెలిపారు. ప్రజా పాలనతో, బీర్ల ఫౌండేషన్ సహకారంతో పేదలకు ప్రోత్సాహం ఇస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు పట్టుబట్టలు, పొట్టేలు బహుకరిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇవాళ(గురువారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఆలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లను పార్టీలకు అతీతంగా ఇస్తున్నామని మాటిచ్చారు. 2007లో వర్టూర్ గ్రామంలో దళిత వాడల్లో మాజీ సీఎం కేసీఆర్ పల్లెనిద్ర చేశారని గుర్తుచేశారు. అప్పుడు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని పేదలకు కేసీఆర్ చెప్పారని.. కానీ తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని ధ్వజమెత్తారు. పేదలను కేసీఆర్ నట్టేట ముంచారని మండిపడ్డారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు ఉంటే అధికారంలోకి వచ్చిన వారంలోపే బీఆర్ఎస్ నేతల అరెస్టులు ఉండేవని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

# సాన్నిహిత్యం పెంచని సాహచర్యం

### ఆంధ్ర పాలకుల కథబీ తెలంగాణ వ్యథ-11

తెలుగు భాష సాధించిన ఇంకొక విజయం గురించి చెప్పుకోవడం అవసరం. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు మద్రాస్ హైకోర్టులో తెలుగుకు ప్రాచీన భాషగా గుర్తింపు ఇవ్వాలని కేసు వేశాడు. చంద్రబాబుకు భాష మీద చాలా ప్రేమ ఉందని పొరపాటు పడకండి. అది ఎందుకు చేశాడంటే, ప్రతి విషయంలో తమిళులతో ఆంధ్రవారికి పోటీ ఉంటుంది పాత సోదర వైరం ఉండనే ఉందిగా! అప్పటికే 2000 సంవత్సరాల చరిత్ర కలిగిన తమిళ భాషకు ఆ హోదా వచ్చింది మరి. అయితే ఆంధ్ర నాయకులు తెలుగుగా చెప్పుకొని నన్నయను (11వ శతాబ్దం) ఆదికవిగా, అనువదింపబడిన మహాభారతాన్ని మొదటి తెలుగు సాహిత్య గ్రంథంగా కోర్టుకు వివరాలు సమర్పించడంతో వాదనల తర్వాత కోర్టు ఈ కేసును కొట్టివేసింది. నన్నయ్య పుస్తకం వెయ్యేండ్ల కంటే తక్కువ కాలంలో రాసినది అనీ, పైగా అది అనువాదమనీ ఆ కేసు ఓడిపోయాడు బాబు. 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమయ్యాక కేసీఆర్ ఆ కేసును తిరగదోడి, ప్రమాణాలుగా తెలంగాణలోని సాహిత్యం, 2000 ఏండ్ల నాటి తెలుగు శాసనాలు, పద్య కవితలను సమర్పించడంతో మద్రాస్ హైకోర్టు తెలుగుకు ప్రాచీన హోదా ఇచ్చింది. హోదా వచ్చింది తెలంగాణ తెలుగుకు, ఆంధ్రుల భాషకు కాదు. అసలు ఆంధ్రులు తెలుగు, ఆంధ్రం ఒకే భాష అని కథలల్లి ఉమ్మడి రాష్ట్రాన్ని రాజకీయంగా సాధించారు. కానీ, సామాజిక సమానత్వం గాని, ఈ ప్రాంత సాహిత్యానికి గౌరవం గాని చూపలేదు. తెలుగు సాహిత్యంలో 22 ప్రక్రియల్లో తెలంగాణ కవులు మొట్టమొదటగా కవిత్వం వెలువరించారు. కానీ, ఆంధ్ర సాహిత్య చరిత్రకారులు తెలంగాణ సాహిత్య చరిత్రను అణచివేసి, ఆ 22 ప్రక్రియల్లో ఆంధ్ర కవులే ప్రప్రథమంగా రాశారని అబద్ధాలు రాశారు. అంతేకాదు, ఈ ప్రాంతంలో తెలుగు అసలు పెరగలేదన్నారు. నన్నయ్య ఆదికవి అని చెప్పుకొనే ఆంధ్రభాషకు 1,000 ఏండ్ల చరిత్ర ఉంటే, తెలంగాణ తెలుగు మూడో శతాబ్దానికి పూర్వం నుంచే ప్రజల భాషగా ఉన్నట్టు ఆధారాలున్నాయి. అంతేకాదు, తెలుగులో ఆదికవి నన్నయ్య కాదుబీ ఆయన కంటే 150 ఏండ్లకు ముందే వేములవాడకు చెందిన మల్లియ రేచన 'కవిజనాశ్రయము' అనే గ్రంథాన్ని రచించాడు. కనుక తెలుగు ఆదికవి మల్లియ రేచన అవుతాడు. ఆంధ్రులు నన్నయను గౌరవించదలచుకుంటే వారి భాష ఆంధ్రమే అని ఒప్పుకొని, నన్నయను ఆంధ్ర భాషకు ఆదికవి అని పిలుచుకోవచ్చు. ఆంధ్ర రాజకీయ నాయకులు, చరిత్రకారులు ఇంత వివక్ష చూపుతుంటే వారి ప్రాంతాలకు చెందిన వారి మీడియా-వార్తా పత్రికలు, దూరదర్శన్, యూట్యూబ్ మాధ్యమాలు.. 1956 నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా, 2014 నుంచి స్థానికులకు, స్థానికులతో ఏర్పడిన ప్రభుత్వానికి వ్యతిరేక శక్తుల లాగానే పనిచేస్తున్నాయి. 2009లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ప్రకటన వెలువడగానే ఖంగుతిన్నారు వీరందరు. మోసపూరిత రాజకీయాలలో భారతరత్న ఇవ్వదగిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు, ఆయనకు తగిన సహచరుడైన అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య కలిసి అత్యద్భుతమైన నాటకంతో కాంగ్రెస్ పార్టీ కేంద్ర పెద్దలను బెదిరించి 15 రోజులలోనే కేంద్ర ప్రభుత్వం తాను అత్యున్నత సభ పార్లమెంట్‌లో చేసిన ప్రకటనను వెనక్కి తీసుకునేట్టు చేయగలిగారు. ఇక తర్వాత ఐదేండ్లు తెలంగాణలో తిష్ఠ వేసుకొని వ్యతిరేక వార్తలు రాసే ఆంధ్ర వారి మాధ్యమాలకు అడ్డూ అదుపూ లేకపోయింది. ఉన్నవీ, లేనివీ వండి వార్చి వడ్డించారు. శ్రీశ్రీ అన్నట్టు విష పుత్రికలు అన్న బిరుదును సార్థకం చేసుకున్నారు. ఈ మాధ్యమాలు 2023 డిసెంబర్ నుంచి ఎలా ప్రవర్తిస్తున్నాయో అందరూ చూస్తున్నారు కాబట్టి, ఇంకా వీటి గురించి ఎక్కువ రాయనక్కర్లేదు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే 'ఇక్కడ బతుకడానికి వచ్చిన వారితో మాకు సమస్యలు లేవు. ప్రాంత వ్యతిరేకులతోనే ఆ సమస్య. 1956 తర్వాత వచ్చినవారిని కూడా 'సెటిలర్స్ అనవద్దు' అని



కొత్త ప్రభుత్వం చాలా హుందాగా ప్రకటించింది. అయితే ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన వారిలో ఇక్కడి సమాజం, ప్రాంత సంస్కృతి నచ్చిన వాళ్లూ ఉన్నారు. ఆంధ్ర నాయకుల ప్రభుత్వం మళ్లీ ఇక్కడ రావాలని అనుకుని ఆ రకంగా స్థానిక ప్రభుత్వాన్ని పడదోయాలని చూసేవాళ్లూ ఉన్నారు. అయితే ఈ పరిస్థితిలో తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా, ఐక్యంగా ఉండి తెలంగాణకు మంచి చేసిన, చేయాలనే తపన, చేసే ప్రజ్ఞ ఉన్న ప్రతినిధులనే ప్రతి ఎన్నికల్లో ఎన్నుకుంటే 2014 నుంచి 23 దాకా జరిగిన అభివృద్ధిని కొనసాగించవచ్చు. ఆంధ్ర వాళ్లు విశాలాంధ్ర భజన చేస్తున్న రోజుల్లోనే కాక, అంతకుముందు నుంచీ తెలంగాణ ప్రజలకు ఆంధ్రులు అంటే విముఖత ఏర్పడటానికి చాలా బలమైన కారణాలున్నాయి. 1920-30 సంవత్సరాల మధ్యనే తెలంగాణలో వివిధ ప్రాంతాలు చూసి ఆంధ్రులకు ఇక్కడ వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి వంటివి పండించుకోవడానికి అనువైన నల్లరేగడి భూములు కంటపడ్డాయి. కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన గొలుసుకట్టు చెరువుల వల్ల నీటి వసతి సమృద్ధిగా ఉండింది. ఇక వారు తెలంగాణ ప్రాంతంలోని వైరా (ఖమ్మం), నిజాంసాగర్ (నిజామాబాద్), లక్నవరం, పాకాల (వరంగల్), ఘనపూర్ (మెదక్), కడెం (ఆదిలాబాద్) తదితర ప్రాంతాలకు వచ్చి భూములు కొనుక్కొని, ఖాళీగా ఉన్నవి ఆక్రమించి వ్యవసాయం మొదలుపెట్టారు. వీరిలో అత్యధికులు కృష్ణా, గుంటూరు జిల్లా వాసులే. అయితే వలస వచ్చామన్న సోయి లేకుండా స్థానిక ప్రజలతో అహంభావం, ఆధిపత్య ధోరణితో వ్యవహరించారు. వివిధ సందర్భాల్లో ప్రజలను, వారి ఆచారాలను, సంస్కృతి, భాషను అవహేళన చేయడంతో తెలంగాణ ప్రజలకు ఆంధ్ర వారి మీద మంచి అభిప్రాయం ఏర్పడలేదు. ఇక్కడి స్థానిక రైతులకు వ్యవసాయం చేయడం రాదని, వారు మంచి భాష మాట్లాడరని, తెలంగాణ వారంతా తెలివి తక్కువవారు, బద్ధకస్తులు, సోమరిపోతులు, తాగుబోతులని నోటికి వచ్చినట్టు మాట్లాడేసరికి ఆంధ్ర వారి మీద ఏ మాత్రం మంచి అభిప్రాయం కలిగే అవకాశం లేకుండా పోయింది. అప్పటిదాకా వందల సంవత్సరాల పాటు భారతదేశంలోని ఇతర ప్రాంతాల వారు వేలల్లో ఇక్కడికి వచ్చి స్థిరపడినా, వారు స్థానిక ప్రజలతో స్నేహంగా మెలిగారే తప్ప, ఎవరూ ఆంధ్ర వారిలాగా ప్రవర్తించలేదు. వీరు మాత్రం ఒక్క శాతం కూడా తెలంగాణ సంస్కృతిలో కలవకపోగా, నిరంతరం హేళన చేస్తూనే ఇక్కడ తిండి తిన్నారు, ఇక్కడి గాలి పీల్చారు, ఇక్కడే బతుకుదెరువు తెల్లార్చుకున్నారు. ఇక్కడి పండుగలలో స్థానికులతో కలువకపోగా వారి నివాసాలు కూడా వీరికి దూరంగా గుంటూరు పల్లెలని, రెడ్డిగూడెంలని ఏర్పాటు చేసుకొని బతికారు. ఈ అనాదరం, ఒంటెత్తు గుణాలు, వారిపై స్థానికులలో వ్యతిరేకతను బలంగా పెంచాయి. కొన్ని కారణాల వల్ల ఉస్మానియా యూనివర్సిటీలో చదువలేని విద్యార్థులు ఆంధ్ర యూనివర్సిటీలో డిగ్రీ కోర్సులు ప్రవేశం ఇవ్వాలని వైస్ ఛాన్సలర్ కట్టమంచి రామలింగారెడ్డిని అభ్యర్థించగా, ఆయన 'నిజాం రాష్ట్రం నుంచి వచ్చిన విద్యార్థులకు ప్రవేశం ఇవ్వను' అని నిరాకరించాడు. ఆ విద్యార్థులకు నాగపూర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆదరించి నాగ్‌పూర్, జబల్‌పూర్ కాలేజీల్లో సీట్లు ఇచ్చాడు. వారిలో తెలంగాణ ముఖ్యమంత్రిగా, భారతదేశ ప్రధానమంత్రిగా అత్యుత్తమ పాలన అందించిన పీవీ నరసింహారావు గారు కూడా ఉన్నారు. ఇదీ ఆంధ్ర 'సోదరుల' ప్రేమ తెలంగాణ వారి మీద! అంతేకాదు, రజాకార్ల బాధ పడలేని కొన్ని కుటుంబాలు సరిహద్దు ప్రాంతాలైన ఇతర రాష్ట్రాల్లోకి వెళ్లాయి. సోలాపూర్, నాగ్‌పూర్, బొంబాయి, పుణె మొదలైన మహారాష్ట్రలోని పట్టణాలకు, కిందవైపు విజయవాడ, గుంటూరు, కృష్ణా జిల్లాలోని ఇతర ప్రాంతాలకు ఇంకొందరు వెళ్లారు. కా నీ, వీరికి ఎదురైన అనుభవాలు ఘోరమైనవి. ఇం టి అద్దెలు పెంచేసి, పాలు, పెరుగు ధరలు పెంచేసి వారిని దోచుకున్నారు. అద్దెకున్న వారి నగలను, వస్తువులను దోచుకున్నారు. దాస్తామని చెప్పి తీసుకొని తిరిగివ్వలేదు. నైజాం ప్రజలు సంపన్నులని హోటళ్లలో, లాడ్జీలలో ధరలన్నీ పెంచేశారు. కానీ, మహారాష్ట్ర వైపు వెళ్లినవారిని అక్కడి ప్రజలు ఆదరించి, రూములు ఫ్రీగా ఇచ్చి, వారిని సొంత మనుషుల్లా చూసుకున్నారు. హైదరాబాద్‌లో పరిస్థితులు చక్కబడ్డాక తిరిగి వచ్చిన కుటుంబాలు వారి అనుభవాలు కథలుగా చెప్తుంటే మహారాష్ట్ర ప్రజల మానవీయతకు మురిసిపోయినవారు, ఆంధ్రుల ప్రవర్తనకు నిర్ఘాంతపోయారు. ఇదీ ఆంధ్ర వారి మంచితనం వేరే వారి పట్ల! ఇట్లా ఆంధ్ర వారి సంస్కారం కొద్ది కొద్దిగా రుచి చూసి వారితో ఒకే రాష్ట్రంగా కలిసి బతుకటానికి తెలంగాణ ప్రజలు చాలా భయపడ్డారు, వ్యతిరేకించారు. వారి భయాలు 57 ఏండ్ల ఏడు నెల ల్లో బలపడ్డాయే కానీ ఏ మాత్రం వారి పట్ల సౌహార్ద్రత పెంచుకోవడానికి వీలుపడలేదు. ఆంధ్ర రాజకీయ నాయకులు గాని, తెలంగాణకు ఉద్యోగాల వల్ల, వ్యాపారాల కోసం వలస వచ్చిన జనాలు గాని తమ పట్ల తెలంగాణ సామాన్య ప్రజలకు కలిగిన ఏహ్యాభావం తగ్గించుకోవాలని ఏ మాత్రం ప్రయత్నించలేదు. రాజధాని కట్టుకునే చేవలేక, ఆర్థికంగా రాష్ట్రాన్ని బలపరుచుకునే సత్తా లేక కలవడం కోసం నాటకాలాడి, కలిశాక వాళ్ల నిజస్వరూపం చూపిన వీరి మీద ఎప్పటికీ తెలంగాణలో మంచి అభిప్రాయం కలుగదు. (ద వాంక్విష్డ్ కేమ్ అండ్ యాక్టెడ్ యాజ్ విక్టర్స్) ఓడిపోయి వచ్చినవాళ్లు విజేతల్లా ప్రవర్తించారు. కలవడానికి ఎన్ని నాటకాలు ఆడారో వచ్చే వ్యాసంలో!

# సంపాదకీయం

## మోహన్ భగవత్ కరుణార్ద్ర నేత

ఈ రోజు సెప్టెంబరు 11... 'వసుధైవ కుటుంబకం' సూత్రంతో ప్రేరణ పొంది, సామాజిక మార్పు%-%సామరస్యం, సోదరభావ స్ఫూర్తి బలోపేతం లక్ష్యంగా తన జీవితాన్ని అంకితం చేసిన ఒక మహనీయుడి జన్మదినమిది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)తో అనుబంధంగల లక్షలాది మంది ఆయనను సగౌరవంగా.. ప్రేమాభిమానాలతో పరమ 'పూజ్య సర్‌సంఘ్‌చాలక్' అని పిలుచుకుంటారు. అవును... నేను చెబుతున్నది మోహన్ భగవత్ గురించే! ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో ఆయన 75వ జన్మదిన వేడుక నిర్వహించుకోవడం యాదృచ్ఛికం. ఈ సందర్భంగా నా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ దైవం ఆయనకు దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. మోహన్ భగవత్ కుటుంబంతో నా అనుబంధం ఎంతో లోతైనది. ఆయన తండ్రి దివంగత మధుకర్ రావు భగవత్‌తో సన్నిహితంగా పనిచేసే అదృష్టం నాకు దక్కింది. ఈ అనుభవాన్ని నా రచన 'జ్యోతిపుంజ్'లో విస్తృతంగా వివరించాను. న్యాయ వ్యవస్థతో తన అనుబంధంతో పాటు, దేశ ప్రగతి కోసం ఆయన తనను తాను అంకితం చేసుకున్నారు. గుజరాత్ రాష్ట్రవ్యాప్తంగా 'ఆర్ఎస్ఎస్'ను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించారు. దేశ పురోగమనంపై మధుకర్ రావు తపన ఎంతటిదంటే%-% తన కుమారుడు మోహన్ రావును భారత పునరుజ్జీవనం దిశగా కృషికి పురిగొల్పింది. మధుకర్ రావు ఒక పరుసవేది కాగా, మోహన్ రావు రూపంలో మరో 'మణి'ని తీర్చిదిద్దారు. మోహన్ 1970 దశకం మధ్య భాగంలో ఆర్ఎస్ఎస్ ప్రచారక్ అయ్యారు. 'ప్రచారక్' అంటే%-% ఏదో ఒక సిద్ధాంతం ఆధారంగా సంబంధిత ప్రబోధాలను ప్రచారం చేసే బాధ్యతగా కొందరు అపార్థం చేసుకోవచ్చు. కానీ, ఆర్ఎస్ఎస్ పనితీరు గురించి తెలిసిన వారికి 'ప్రచారక్' అనేది సంస్థలో కీలక పని సంప్రదాయమనే వాస్తవం చక్కగా తెలుసు. గడచిన వంద సంవత్సరాలుగా దేశభక్తి ప్రేరణగా వేలాది యువత 'భారతదేశమే ప్రధానం' లక్ష్యంగా దాన్ని సాకారం చేసే దిశగా తమ జీవితాలను అంకితం చేశారు. ఇందుకోసం వారు ఇల్లూవాకిలీ సహా కుటుంబ బంధాలన్నిటినీ వదులుకుని దేశమాత సేవలో తరించారు. ఆయన 'ఆర్ఎస్ఎస్'లో ప్రవేశించిన తొలినాళ్ల సమయాన్ని భారత చరిత్రలో అంధకార యుగంగా అభివర్ణించవచ్చు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత క్రూర ఎమర్జెన్సీ విధించిన సమయమది. ప్రజాస్వామ్య సూత్రాలను గౌరవిస్తూ, దేశం ప్రగతి పథంలో పయనించాలని ఆకాంక్షించే ప్రతి వ్యక్తీ దీన్ని ప్రతిఘటిస్తూ ఉద్యమంలో దూకడం అత్యంత సహజం. అదే తరహాలో మోహన్ సహా అసంఖ్యాక 'ఆర్ఎస్ఎస్' స్వయంసేవకులు కూడా ఇలాగే చేశారు. మహారాష్ట్రలోని గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో... ముఖ్యంగా విదర్భలో ఆయన విస్తృతంగా పనిచేశారు. తద్వారా పేదలు, అణగారిన వర్గాల సమస్యలను ఆకళింపు చేసుకునే అవకాశం ఆయనకు లభించింది. అనంతర కాలంలో భగవత్ 'ఆర్ఎస్ఎస్'లో వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. ఆయా విధుల నిర్వహణలో ఆయన అసమాన నైపుణ్యం ప్రదర్శించారు. ముఖ్యంగా 1990 దశకంలో 'అఖిల భారతీయ శారీరక్ ప్రముఖ్' అధిపతిగా మోహన్ పనిచేసిన కాలాన్ని చాలామంది స్వయంసేవకులు నేటికీ ఎంతో ప్రేమాభిమానాలతో స్మరించుకుంటుంటారు. ఆ సమయంలో ఆయన బిహార్ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో సంఘ్ నిర్మాణం కోసం అవిరళ కృషి చేశారు. జనజీవనంలోని క్షేత్రస్థాయి సమస్యలపై ఆయన అవగాహనను ఈ అనుభవాలు మరింత పెంచాయి. అటుపైన 21వ శతాబ్దారంభంలో ఆయన 'అఖిల భారతీయ ప్రచార ప్రముఖ్'గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 2000లో 'సర్‌కార్యవాహ్' అయ్యారు. ఈ రెండు పదవుల్లోనూ తనదంటూ ప్రత్యేక పనిశైలిని ఆచరణలో పెట్టారు. అత్యంత సంక్లిష్ట పరిస్థితులను సులువుగా, కచ్చితత్వంతో నిభాయించారు. ఆ తర్వాత 2009లో 'సర్‌సంఘ్‌చాలక్'గా ఆర్ఎస్ఎస్ పగ్గాలు చేపట్టిన నాటినుంచీ అందరికీ ఉత్తేజమిచ్చే విధంగా పనిచేస్తున్నారు. ఈ పదవీ నిర్వహణ సంస్థాగత బాధ్యతను మించిన కర్తవ్యం. సంస్థ ఉద్దేశాలు, నిర్దేశాలపై స్పష్టత, భరతమాతపై అపార ప్రేమగల అసాధారణ వ్యక్తులు త్యాగం, అచంచల నిబద్ధతతో ఈ బాధ్యతలకు కొత్త నిర్వచనమిచ్చారు. మోహన్ భగవత్ ఈ గురుతర బాధ్యతను అనితర సాధ్యంగా నిర్వహించడంతోపాటు స్వీయ శక్తిసామర్థ్యాలు, మేధస్సు జోడించి కరుణార్ద్ర నాయకత్వాన్ని ఆచరణాత్మకంగా చూపారు. 'దేశమే ప్రధానం' అన్న సూత్రమే వీటన్నిటికీ ప్రేరణ! అవిచ్ఛిన్నత, అన్వయం.. మోహన్ జీ మనఃపూర్వకంగా భావించిన, తన కార్యశైలిలో ఇముడ్చుకున్న ముఖ్యమైన అంశాలపై ఆలోచిస్తే ఈ రెండూ నాకు స్ఫురిస్తాయి. మనం గర్వించే సంస్థాగత భావజాలపరంగా రాజీపడకుండా, అదే సమయంలో మారుతున్న సామాజిక అవసరాలకూ అనుగుణంగా.. సంక్లిష్టమైన అంశాల్లోనూ ఆయన సమర్థంగా సంస్థను ముందుకు నడిపారు. ఆయనకు యువతతో సహజమైన అనుబంధం ఉంది. ఎప్పుడూ పెద్ద సంఖ్యలో యువతను సంఘ్‌పరివార్‌లో భాగస్వాములను చేయడంపై దృష్టి సారించారు. ఆయనెప్పుడూ బహిరంగ చర్చల్లో పాల్గొంటూ, ప్రజలతో సంభాషిస్తూ కనిపిస్తారు. నేటి గతిశీల, డిజిటల్ ప్రపంచంలో ఇది అత్యంత ప్రయోజనకరమైన అంశం. స్థూలంగా చెప్పాలంటే, వందేళ్ల ఆర్ఎస్ఎస్ ప్రస్థానంలో భగవత్ జీ బాధ్యతలు నిర్వర్తించిన కాలం అత్యంత విప్లవాత్మక సమయమని చెప్పక తప్పదు. యూనిఫాంలో మార్పు నుంచి శిక్షా వర్గలలో (శిక్షణ శిబిరాలు) మార్పుల వరకు.. ఆయన నేతృత్వంలో అనేక ముఖ్యమైన మార్పులు వచ్చాయి. మానవత్వం విపత్తుతో తలపడిన కోవిడ్ కాలంలో మోహన్ జీ కృషి నాకు ఎప్పటికీ గుర్తుంటుంది. మన జీవితకాలంలో మునుపెన్నడూ చూడని ఆ విపత్తు వేళ ఆర్ఎస్ఎస్

# కూటమి సర్కారు బరితెగింపు



జనం పక్షాన నిలిచిన కలంపై ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం కత్తిగట్టింది. గత పదిహేను నెలల పాలనలో వరస కుంభకోణాలూ, వంచనలూ తప్ప చేసిందేమీ లేదని బట్టబయలవుతున్నకొద్దీ దిక్కుతోచక 'సాక్షి'పైనా, ఎడిటర్ ఆర్. ధనంజయరెడ్డిపైనా అక్రమ కేసులతో రెచ్చిపోతోంది. రాజ్యాంగానికి లోబడి ప్రజాస్వామ్యబద్ధంగా పాలించాల్సిన బాధ్యతను పక్కనబెట్టి రాష్ట్రాన్ని పోలీసు రాజ్యంగా మారుస్తోంది. పత్రికలపై కక్షగట్టడంలో ప్రభుత్వ నైచ్యం హద్దులు దాటింది. ప్రభుత్వ వ్యతిరేక వార్తలు వస్తే వెనువెంటనే కేసులు రిజిస్టర్ చేయాలంటూ కూటమి సర్కారు మౌఖిక ఆదేశాలిచ్చిందంటున్నారు. అందులో భాగంగానే సోమవారం ఏపీ పోలీసులు హైదరాబాద్‌లోని 'సాక్షి' కార్యాలయానికొచ్చి ఎడిటర్ ధనంజయరెడ్డికి నోటీసులు అందజేశారు. గత మే నెలలోనే కూటమి ప్రభుత్వం ఈ అరాచకానికి నాంది పలికింది. విజయవాడలో ధనంజయరెడ్డి ఇంట్లోకి ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) తప్పుడు సాకులతో అక్రమంగా చొరబడి,'మద్యం కేసు నిందితులు మీ ఇంట్లో ఉన్నారేమో తెలుసుకోవటానికి వచ్చామంటూ మూడు గంటలపాటు హడావుడి సృష్టించింది. తలుపులు మూసి, సోదాలు చేసి, దౌర్జన్యంతో ఫోన్ లాక్కొనే ప్రయత్నం చేసింది. ఈ ప్రభుత్వం వాస్తవాలను ఏ మాత్రం సహించే స్థితిలో లేదు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆఖరుకు వార్తలను, వ్యాఖ్యలను కవర్ చేసినా కూడా ఎడిటర్, రిపోర్టర్లపై కేసులు పెడుతోంది. విద్య, వైద్యం, వ్యవసాయం సహా అన్ని రంగాల్లోని వైఫల్యాలపై ప్రశ్నిస్తున్నందుకే ఇలా కక్షగట్టింది. అసలే స్కాంలు చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య. ఎక్కడిదాకో ఎందుకు... 2015 మొదలుకొని 2019 వరకూ అధికారం వెలగబెట్టినప్పుడు ఏటా రూ. 1,300 కోట్ల చొప్పున అయిదేళ్లలో ఖజానాకు వేల కోట్ల రూపాయల మేర గండికొట్టిన ఘనుడాయన. ఇది ఎవరో చేసిన ఆరోపణ కాదు. కాగ్ ఆధ్వర్యంలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ నిశితంగా గమనించి బట్ట బయలు చేసిన చేదు నిజం. దీన్నంతటిని వెలుగులోకి తెస్తున్నందునే 'సాక్షి'పై సర్కారు వారి అక్కసు. ఇదొక్కటే కాదు... అక్రమ మార్గాల్లో అధికారాన్ని చెరబట్టింది మొదలు కూటమి పెద్దలు చేయని అరాచకం లేదు. ఇసుక దోపిడీ, భూకబ్జాలు, పేరూ ఊరూ లేని సంస్థలకు విలువైన భూముల్ని కారు చౌకగా కట్టబెట్టడాలూ, మహిళలపై అఘాయిత్యాలూ.... ఒకటేమిటి, కూటమి సర్కారు చేస్తున్న సమస్త అరాచకాలనూ 'సాక్షి' బయట పెడుతోంది. అందుకే తప్పుడు కేసులు బనాయించి నోరుమూయించాలని చూస్తోంది. మనది ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశం. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ నిత్యం రాజకీయ చైతన్యంతో తొణికిసలాడే ప్రాంతం. ఇలాంటిచోట ఎంతకైనా బరితెగించి పాలిద్దామని, నిజాలు బయటపెడుతున్నవారి నోరు నొక్కుదామని చూడటం తెలివితక్కువతనం. దేశంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించినప్పుడు కూడా మీడియా పైనా, ఎడిటర్లపైనా ఈ స్థాయిలో కక్ష తీర్చుకున్న దాఖలాలు లేవు. గతంలో 'సాక్షి' కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని టీడీపీ మూకలు దాడులు చేశాయి. ఈమధ్య పోలీసులే ఆ బాధ్యత తీసుకుంటున్నారు. ఇటీవల విజయవాడలోని 'సాక్షి' ప్రధాన కార్యాలయంలోకి అర్ధరాత్రి చొరబడి అరాచకం సృష్టించారు. ఇప్పుడిక వార్త ప్రచురించటాన్ని కూడా నేరంగా పరిగణించి నోటీసులు జారీ చేయటం, అక్రమ కేసులు బనాయించటం మొదలైందన్నమాట! ఒక పార్టీ నాయకుడు నిర్వహించిన మీడియా సమావేశం వివరాలు ప్రచురించటం నేరమెలా అవుతుందో సర్కారు చెప్పగలదా? మన రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కుల్లో పత్రికా స్వేచ్ఛ అంతర్భాగం. పత్రికా స్వేచ్ఛ అంటే సమాచారాన్ని తెలుసుకోవటానికి ప్రజలకుండే హక్కు. దీన్ని కాలరాయాలని చూస్తే ప్రజాస్వామ్య శక్తులు సహించవు. 'సాక్షి' గొంతు నొక్కితే తమ అరాచకాలను ప్రశ్నించేవారుండరని కూటమి ప్రభుత్వం కలలుగంటోంది. అందుకే నోటీసులతో, తప్పుడు కేసులతో బెదిరిస్తోంది. పాలకుల అక్రమాలనూ, అన్యాయాలనూ, అరాచకాలనూ బట్టబయలు చేయటం, ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయటం 'సాక్షి' కర్తవ్యం. పాలకుల చవకబారు ఎత్తుగడలకు భయపడి దీన్నుంచి వైదొలగే ప్రశ్నే లేదు.

# పదకొండేళ్లయినా.. తెలంగాణ ఉద్యమకారుల కల నెరవేరదా?



తెలంగాణ ఉద్యమాన్ని తన జీవితం నిండా మోసిన యోధుడు విలియం. 2025, సెప్టెంబర్ 7న ఆయన మృతి చెందడంతో, తెలంగాణ ఉద్యమ గాథలో ఓ బడుగు శబ్దం మౌనంగా మిగిలిపోయింది. ఈ రాష్ట్రం కోసం పోరాడిన వారు ఎందరో ఉన్నా, వెన్నెముకలాగా నిలిచిన వీరుల త్యాగానికి న్యాయం జరగకపోవడమే బాధాకరం.

**- ఎంతో జ్ఞానం అందించే వెబ్‌సైట్ రద్దు.. చట్ట పరిధిలో తప్పే కానీ నైతికత దృష్ట్యా?**

తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో మంది ఉద్యమకారులు తమ వ్యక్తిగత జీవితాన్ని విస్మరించి, నిరంతరం పోరాటాలకే అంకితమై, తెలంగాణ సాధించుకున్నా, ఈ రోజు దీన స్థితిలో కాలం గడుపుతున్నారు. నిస్సహాయంగా మిగిలిపోయి కాలం చెల్లిస్తున్నారు. అందులో విలియం ఒక ఉదాహరణ.

**మార్వాడీలు అక్రమ వలసదారులా? వారిపై కుట్రలు చేస్తున్న శక్తులేవి?**

**ఉద్యమానికి జీవంగా నిలిచిన యోధుడు..**

విలియం కేవలం తెలంగాణ ఉద్యమ యోధుడే కాదు. 1962లో గోవా విమోచన పోరాటంలో పాల్గొని జైలులో ఉన్న చరిత్ర కలిగిన వ్యక్తి. రామ్ మనోహర్ లోహియా సోషలిస్టు సిద్ధాంతాలకు నిబద్ధుడుగా, శ్రమజీవుల హక్కుల కోసం పోరాడిన యోధుడు. 1969 తెలంగాణ తొలిదశ ఉద్యమంలో, అప్పటి నాయకులైన కేశవ్ రావు, మదన్ మోహన్, ప్రతాప్ కిషోర్, బద్రి విశాల్, ఆరీఫుద్దీన్, పీజే సూరి, చిరంజీవి లాంటి వారితో కలిసి పనిచేసిన నాయకుడు. గుణ పార్క్‌లో అమరవీరుల స్మారక స్తూపం కట్టినప్పుడు అమరవీరులకు చెందిన పుస్తకాలను, బట్టలను సేకరించి, వారి జ్ఞాపకార్థంగా అందులో పొందుపరిచాడని ఉద్యమకారులు చెప్పుకుంటున్నారు. మలిదశ ఉద్యమంలో, తను నివాసముండే అల్వాల్ నే ఉద్యమ కేంద్రంగా మార్చి, 1136 రోజుల రిలే దీక్షలు నిర్వహించిన నిరంతర స్ఫూర్తి. అందులో 200 రోజులకు పైగా స్వయంగా నిరాహార దీక్షలో పాల్గొనడం ఉద్యమం పట్ల ఆయనలో ఉన్న నిజమైన నిబద్ధతకు నిదర్శనం.

**పేరుకే పార్ట్ టైమ్ జాబ్ కానీ ఫుల్ టైమ్ పని.. అయినా జీతాల్లేవ్!**

**ఆయనతో వ్యక్తిగత అనుబంధం..**

ఆయనను మొదటిసారి కలిసిన సందర్భం, నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నా దర్శకత్వంలో రూపొందిన ఫీచర్ ఫిల్మ్ "ఇంకెన్నాళ్లు- వాయిస్ ఆఫ్ తెలంగాణ" ప్రివ్యూ ప్రదర్శనకు ఆయన రావడం, ఆయనను ఆహ్వానించినవారు ప్రముఖ ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ గారు. ఆ సినిమాలో చూపించిన మూడు తరాల, వివిధ పోరాటాలను (తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, 1969 ఉద్యమం, నక్సల్ ఉద్యమం, మలిదశ తెలంగాణ ఉద్యమం) ఒక కుటుంబ చిత్రంగా మలిచిన విధానం, భావోద్వేగాలను, ఉన్నదున్నట్లు సహజ సిద్ధంగా చిత్రీకరించిన తీరుని మెచ్చుకొని ప్రోత్సహించారు. ఆ సినిమాలో ఉన్న ఒక ప్రధాన పాత్ర "బుచ్చి రాములు" ఆ పేరుతోనే నన్ను సంబోధించారు. వారు అల్వాల్‌లో నిర్వహించిన నిరాహార దీక్షకు సంఘీభావంగా 588వ రోజున, నేను పాల్గొని సెప్టెంబర్ 30న జరగబోయే తెలంగాణ మార్చ్‌లో పాల్గొనాలని ఆ వేదికపై నుండి పిలుపునిచ్చాను. అవన్నీ మరవలేని మహత్తర గడియలు. ఆ సందర్భంలో జరిగిన పరిచయం, తరువాత మేం కలిసి అనేక ఉద్యమ సమావేశాల్లో పాల్గొనడం. వయసులో తేడా ఉన్నా, ఉద్యమం పట్ల ఉన్న మమకారం మమ్మల్ని ఒకే తరానికి చెందినవారిలా చేసిందన్నది నా అనుభూతి.

**- రక్తమోడిన నేపాల్... దశాబ్దాల అసంతృప్తి ప్రతిఫలమా?**

**ఉద్యమం విజయం సాధించినా**

తెలంగాణ వచ్చి పదకొండు సంవత్సరాలు గడిచినా, ఉద్యమ యోధులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు కాలేదు. 250 గజాల స్థలం లేదు. ఉద్యోగ హామీలు.. ఊహల్లోనే ఉంటున్నాయి. పింఛన్, వైద్యం, గౌరవ గుర్తింపు. మాటలకే పరిమితం. ఉద్యమంలో మృతి చెందిన కుటుంబాలకు కనీస ఆదరణ లేదు. ఈ విఫల హామీలే అప్పటి ఇప్పటి తెలంగాణ పాలకులపై ప్రజల అసంతృప్తికి ప్రధాన కారణం అవుతున్నాయి. విలియంని పోలిన ఉద్యమ వీరులు గుమ్మాల కొద్దీ మౌనంగా మరణిస్తున్నారు. వారు బ్రతికి ఉండగానే తెలంగాణ రాష్ట్ర సాధన ఫలాలను అనుభవించి పోతే సంతృప్తిగా ఉంటుంది.

**ప్రభుత్వానికి స్పష్టమైన సందేశం**

తెలంగాణ ప్రభుత్వానికి ఇప్పటికైనా మెలుకువ రావాలి. వీరిని గుర్తించడం అనేది ఉపకారం కాదు. అదొక చారిత్రక బాధ్యత. ఎన్నికల ముందు మీరే కదా వాగ్దానం చేసింది! వీలైనంత త్వరగా ఉద్యమకారులకు కింది మౌలిక హక్కులు, సహాయాలు ఇవ్వాలి. నివాస స్థలం, ఉద్యోగ ప్రాధాన్యత, ఉచిత వైద్య సహాయం, ఉద్యమ గుర్తింపు పత్రం, గౌరవ వేతనం. ఉద్యమం గురించి బహిరంగంగా ఆవిష్కరించేందుకు జ్ఞాపక స్మారకాలు, ఉద్యమ కేంద్రాల అభివృద్ధి చేయాలి

**ఉద్యమం ఒక చరిత్ర కాదు, బాధ**

విలియం జీవితం... ఉద్యమం గురించి మా త్రమే కాదు, మన రాజ్యాంగం, మన సమాజం ఎంతగా శ్రమజీవుల కోసం పని చేయాలన్న సందేశాన్ని చెప్పేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా, ఉద్యమ స్ఫూర్తి నిలిచేది ఇలాంటి యోధుల వల్లే. వారిని మరచిపోతే, అది చరిత్రను ద్రోహం చేసి నట్లే. వారికి న్యాయం జరిగితే మాత్రమే, తెలంగాణ అనే కల నిజమౌతుంది.

# మూసీ గొంతులో మల్లన్న నీళ్లు



'మూసీ పునరుజ్జీవం' అనే మాట కాంగ్రెస్ ప్రభుత్వం మెదడులో తెలివిగా వచ్చిన ఆలోచన. ఎన్నికల హామీల నాడు ఆ ఊసు లేదు. రాష్ట్రం అప్పుల కుప్ప అయిందనే సాకుతో పెంచి ఇస్తామన్న సంక్షేమ పథకాలను మరిచిపోయింది. ప్రజల్లో పెరుగుతున్న అసహనం నుంచి దృష్టి మళ్లించేందుకు తెరపైకి హైడ్రాను తెచ్చింది. అది ఏడాది కాలంలో చేసిన హంగామాలో ప్రజలకు జరిగిన నష్టమే ఎక్కువ. నగరంలో చెరువుల సంరక్షణ పేరిట మొదలైన కూల్చివేతల కన్ను మూసీ నది పరీవాహక ప్రాంతంపై పడింది. నది ఇరువైపులా భూమిని కబ్జా చేసుకొని ఇళ్లు కట్టుకున్నారని వాటిని గుర్తించి, ఇళ్లకు మార్కింగ్ చేసి అక్కడి సామాన్య కుటుంబాలను బెంబేలెత్తించారు. వారంతా చిన్న వ్యాపారాలు, దినసరి కూలిపై బతికేవాళ్లే. ఎన్నో ఏండ్లుగా ఉంటూ, అక్కడే పుట్టి పెరిగినవారు ఇప్పుడు తట్ట బుట్ట పట్టుకొని ఎటు పోవాలని అధికారులను నిలదీశారు. ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు ప్రభుత్వ చర్యను తప్పుబట్టాయి. మూసీ పక్కన ఓ రాత్రి గడిపితే వారి బాధ మీకు అర్థమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విపక్షాలకు సవాల్ విసిరారు. వారం రోజులైనా అక్కడి జనంతో కలిసి బతుకడానికి సిద్ధమే అని హరీశ్‌రావు సవాల్‌కు సిద్ధపడ్డారు. ఇక తప్పదన్నట్టు పేదలకు డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద కట్టి ఉన్న ఇళ్లను వారిలో కొందరికి కేటాయించారు. తమ పని ప్రదేశాలకు దూరంగా వెళ్లలేమని చాలామంది కొత్త చోట్లకు వెళ్లడానికి నిరాకరించారు. నిరాశ్రయులు కాబోయే స్థితిలోకి వెళ్లిన ఆ పేద ప్రజలు ప్రస్తుతానికి తమ ఇండ్లలోనే బతుకుతున్నారు. అంతా రసాభాసగా మధ్యనే ఆగిపోయిన మూసీ పునరుజ్జీవం మళ్లీ ముందుకు వచ్చింది. దీనితో ముడిపడి ఉన్న సమస్యలేవీ దారిలోకి రాకముందే మూసీ కొత్త అందాల ప్రాజెక్టుకు ప్రభుత్వం ఇటీవల కొబ్బరికాయ కొట్టింది. మూసీ నది చుట్టుపక్కల ఎలాంటి మార్పులు తేవాలో తెలుసుకునేందుకు మంత్రుల, అధికారుల బృందం జనవరిలో సింగపూర్ వెళ్లి వచ్చారు. అక్కడ నది పక్కన అభివృద్ధి చెందిన పార్క్‌లు, వ్యాపార కేంద్రాలు చూసి వచ్చారు. లక్షా ముప్పై వేల కోట్ల రూపాయల ప్రణాళికతో మూసీ పునరుజ్జీవం ప్రభుత్వం చేపడుతున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హామీ ఇచ్చిన పథకాలకే డబ్బులు లేవని, అప్పులు పుట్టడం లేదంటున్న ప్రభుత్వం ఇంత భారీ ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తుంది, దానికోసం ప్రజలపై మళ్లీ కొత్త పన్నుల భారం మోపడం అవసరమా అని విపక్షాల నుంచి విమర్శ వచ్చింది. వెంటనే మాట మార్చిన రేవంత్‌రెడ్డి ఆ ప్రాజెక్టుకు ప్రభుత్వం లక్ష కోట్లు ఖర్చు పెడుతుందని అనలేదన్నారు. ఆ మొత్తంలో చాలా మట్టుకు ప్రైవేటు భాగస్వామ్యం కూడా ఉంటుందని సవరించారు. మూసీ ప్రక్షాళనలో పెట్టుబడికి, నిర్వహణకు సింగపూర్ ప్రభుత్వంతో కొన్ని ఒప్పందాలు అయినట్టు అప్పట్లో వార్తలు వచ్చాయి. మూడురోజుల కిందట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'గోదావరి తాగునీటి పథకంలోని రెండు దశలకు, మూసీ నది పునరుజ్జీవనం' కోసం గండిపేట వద్ద శంకుస్థాపన చేశారు. దీనికోసం మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి 20 టీఎంసీల నీటిని తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయం ప్రభుత్వం పత్రికలకు ఇచ్చిన ప్రకటనల్లో, వార్తల్లో స్పష్టంగా ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో నీటి నిల్వకు వీల్లేదని ఇంతకాలం చెప్పున్న ప్రభుత్వం అదే కాళేశ్వరం ఆధారంగా నిర్మించిన మల్లన్నసాగర్ నుంచి నగరానికి నీటి మళ్లింపు పథకానికి శంకుస్థాపన జరిపింది. ఒకవైపు కాళేశ్వరంపై సీబీఐ విచారణ కోరుతున్న సమయంలో అదే ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచి నీటి వాడకంపై బీఆర్ఎస్ నేతలు వేసిన ప్రశ్నలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాయి. గండిపేటకు తెస్తున్నది కాళేశ్వరం నీళ్లా.. కాదా.. అనేది ముఖ్యమంత్రి చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దీంతో రేవంత్‌రెడ్డి మాట మార్చారు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాదరావు ఎల్లంపల్లి ప్రాజెక్టే మూలమని కొత్త పాట ఎత్తుకున్నారు. ఆ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్మించిందన్నారు. కాంగ్రెస్ హయాంలో పునాదిరాయి పడిన ఆ ప్రాజెక్టుపై కేసీఆర్ ప్రభుత్వం రూ.2,052 కోట్లు ఖర్చుచేసి 2016లో పూర్తి చేసిందని హరీశ్‌రావు తెలిపారు. అంతేకాకుండా మల్లన్నసాగర్ 2008లో వైఎస్ రాజశేఖరరెడ్డి మొదలుపెట్టినదే అని రేవంత్ అన్నారు. ఈ మాటలు కూడా వివాదాలకు తావిచ్చాయి. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుసంధానమైన మల్లన్నసాగర్‌కు వచ్చే నీళ్లు కేవలం ఎల్లంపల్లివి అనడం సాంకేతికంగా తప్పే అవుతుంది. మేడిగడ్డలో నీళ్లు నిల్వ చేస్తే కట్ట తెగి కింది గ్రామాలు కొట్టుకుపోతాయని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పదే పదే అనేవారు. పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చేయడంతో నీళ్లు వదలక తప్పలేదు. వచ్చే వానకాలం నాటికీ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను రక్షించుకొని, వాటి నీటిని వినియోగించుకునేలా చర్యలు చేపట్టవలసిన అవసరం ఉన్నదని మంత్రి ఇటీవల అన్నారు. ఎంత వద్దనుకున్నా కాళేశ్వరం నీళ్లు వాడక తప్పని పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు తొలి అడుగు అయిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీలోని 85 పిల్లర్లలో రెండు మాత్రమే పాక్షికంగా దెబ్బ తిన్నట్టు నివేదిక స్పష్టం చేసింది. ఇప్పుడు కూడా వరదలకు తట్టుకొని ఆ బ్యారేజీ వంద టీఎంసీల నీటి నిల్వతో ఉందని, ఆ నీళ్లతో రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్లలో ఎత్తిపోతలు జరుగుతున్నాయని, చుట్టూ గ్రామాల్లో పంటలు పండుతున్నాయని ఇటీవల ఆ ప్రాంతాలను పర్యటించిన బీఆర్ఎస్ నేతలు చెప్తున్నారు. కాళేశ్వరం విషయంలో నిర్మాణం, అవినీతి, ప్రయోజనం అనే అంశాలను గంపగుత్తగా కాకుండా విడివిడిగా చూడాలి. కాళేశ్వరం నీళ్లు పంట పొలాల్లోకి వస్తున్నాయి. జనం దాహార్తి తీరుస్తున్నాయి. మూసీ నది ప్రక్షాళనకు పరుగులు తీస్తున్నాయి. 'కూలేశ్వరం' అనే మాట ప్రాసకు పనికొచ్చినా వాస్తవానికి సరిపోదు.

# గాంధీ చూపిన మార్గం ప్రపంచానికే దిక్సూచీ

**మహాత్ముని జీవనం నేటి విద్యార్థులకు ఆదర్శణీయం, అనుసరణీయం**

**వర్శిటీ లోని గాంధీ విద్యాకేంద్రం సేవలు అభినందనీయం**

**ఆచార్య వి బాలమోహన్ దాస్**

**ఎ ఎన్ యు పూర్వ ఉపకులపతి**





అక్షర విజేత మంగళగిరి...! : గురువారం, నాగార్జునవర్సిటీ(సెప్టెంబరు11): మహాత్మా గాంధీ చూపిన మార్గం నేడు యావత్ ప్రపంచానికీ దిక్సూచీగా నిలుస్తుందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య వి బాల మోహన్ దాస్ విద్యార్థులకు తెలియజేశారు. గురువారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని గాంధీ విద్యా కేంద్రంలో ఆయన కీలకోపన్యాసం చేశారు. నాటి మహాత్ముని జీవన విధానం నేటి విద్యార్థులకు ఎంతో ఆదర్శమనీ నేటి వర్తమాన పరిస్థితులలో అత్యావశ్యకమనీ, గాంధీ చూపిన మార్గంలో విద్యార్థులు పయనించాలనీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆచార్య ఎమ్ సురేష్ కుమార్ సారథ్యంలో గాంధీ విద్యాకేంద్రం సేవలు అభినందనీయమని ప్రశంసించారు. మహాత్మా గాంధీ జీవన విధానంపై నేటి విద్యార్థులకు తెలియజేసేలా విద్యావేత్తలతో అతిధి ఉపన్యాసలను అందించేలా కార్యక్రమం రూపొందించడం హర్షణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం కు ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రచార్యులు ఆచార్య ఎమ్ సురేష్ కుమార్ సభాధ్యక్షత వహించారు.ఆంగ్ల విభాగ ఆచార్యులు ఆచార్య జి చెన్నారెడ్డి,డా.నరసింహారావు,విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మహాత్మాగాంధీ జీవనం పై కీలకోపన్యాసం అందించిన పూర్వ ఉపకులపతి ఆచార్య వి బాల మోహన్ దాస్ ను గాంధీ విద్యాకేంద్రం సంచాలకులు ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రచార్యులు ఆచార్య ఎమ్ సురేష్ కుమార్,ఆచార్య జి చెన్నారెడ్డి విద్యార్థినీ విద్యార్థులు గౌరవ ప్రదం గా సన్మానించారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతుల పంపిణీ



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : చుంచులూరు ఉన్నత పాఠశాల నందు గత సంవత్సరం జరిగిన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి,ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు ముక్కు ప్రమీల,వారి భర్త కీ.శే.శ్రీనివాసులు జ్ఞాపకార్థం ఏడు వేలు,ఐదు వేలు,మూడు వేలు వంతున నగదు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు.ఇదే కార్యక్రమంలో కీ.శే కంచి ఉపేంద్రనాథ్ జ్ఞాపకార్థం వారి సోదరి కంచి అరుణ గత సంవత్సరం ఆరు నుంచి పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు వంతన నగదు ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు,పోటీ తత్వాన్ని పెంచేందుకు దాతలు చేస్తున్న కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ,ఉపాధ్యాయులు వెంకట రమణయ్య,పెంచలరావు,మల్లికార్జున స్వామి,బాలాజీ,తిరుపాలు,రహీమ,రాజేంద్రకుమార్,శ్రీనివాసులు,సునీత,గ్రామస్తులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ



అక్షర విజేత జీలుగుమిల్లి,: మండల కేంద్రం జీలుగుమిల్లి, రామన్నపాలెం కాలనీలో హోప్ మినిస్ట్రీస్ వారి సౌజన్యంతో, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యూత్ ప్రెసిడెంట్ దార మనోజ్ మాట్లాడుతూ 60 మంది మహిళలకు కుట్టు మిషన్లను రూ. 3,600 సబ్సిడీకే అందజేసినట్లు తెలియజేశారు. మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చుకునేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హోప్ మినిస్ట్రీస్ అధినేత గడ్డం జాషువా, బాలాజీ హాజరయ్యారు. ఈ మిషన్ల ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడగలరని, వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి అంబేద్కర్ యూత్ కార్యవర్గ సభ్యులు, వైస్ ప్రెసిడెంట్ అరుణ్, సెక్రటరీ మాధవ్, రాజేష్, జనార్ధన్, బొంతు రామకృష్ణ, దాసరి అనిల్, బి.వి రామారావు, సంతోష్, సిహెచ్ అంజిత్, స్థానిక మహిళలు హాజరయ్యారు. మహిళలకు తక్కువ ధరకు మిషన్లు అందజేసిన యూత్ సభ్యులను గ్రామ పెద్దలు నాయకులు అభినందించారు.

## జీవితం విలువైనది - ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు

**రీనోన్డ్ మోటివేషనల్ స్పీకర్, లైఫ్, బిజినెస్ కోచ్ కె.శ్రీధర్ బాబును సత్కరిస్తున్న**

**కెఎల్ యు డీన్ డాక్టర్ కెఆర్ ఎస్.ప్రసాద్ తదితరులు.**



అక్షర విజేత వడ్డేశ్వరం...! : కెఎల్ యూనివర్సిటీ లోని జాస్మిన్ హాలులో గురువారం నాడు ఆత్మహత్యల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, మానసిక వైద్యులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని ఆత్మహత్యలు పెరుగుతున్న పరిస్థితులను విశ్లేషించారు. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న రీనోన్డ్ మోటివేషనల్ స్పీకర్, లైఫ్, బిజినెస్ కోచ్ కె.శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆత్మహత్యలు సమాజానికి పెద్ద ముప్పుగా మారుతున్నాయని, సమస్యలను ఎదుర్కొనే ధైర్యం ప్రతి ఒక్కరిలో పెంపొందాలని సూచించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు మానసిక ఒత్తిడిలో ఉన్నవారిని అర్థం,చేసుకొని.ప్రోత్సహించాలన్నారు.ఈ సందర్భంగా ప్రసంగించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర కో కన్వీనర్ సురేష్ మాట్లాడుతూ జీవితం అమూల్యం అని, చిన్న సమస్యలతో జీవితాన్ని వదిలేయకుండా సమయానికి సహాయం కోరడం అత్యంత అవసరమని తెలిపారు. అలాగే యువతలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ పార్థ సారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏ.వి.ఎస్. ప్రసాద్, డాక్టర్ రాజశేఖర్ రావు, డాక్టర్ ఎన్.వెంకట రామన్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్ధి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కె.ఆర్.ఎస్.ప్రసాద్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య , వాల్యూ ఎడ్యుకేషన్ సెల్ సైకాలజిస్ట్ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## "కొడుకు లేని లోటు ఆ తల్లికి, ఆ కుటుంబానికి రానివ్వం"- గాదె వెంకటేశ్వరరావు



అక్షర విజేత గణపవరం : చిలకలూరిపేట నియోజకవర్గంలోని గణపవరం గ్రామంలో ఇటీవల జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు జగ్గారపు సంజయ్ ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఆయన కుటుంబానికి అండగా నిలుస్తూ జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా 5 లక్షల రూపాయల బీమా చెక్కును పంపించారు. ఆ చెక్కును ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, పి ఓ సీ తోట రాజా రమేష్ మరియు స్థానిక నాయకులు కలిసి సంజయ్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పంపిన సంతాప లేఖను క్రియా వాలంటీర్ మండలనేని చరణ్ తేజ చదివి వినిపించారు."జనసేన తమ కార్యకర్తలను ఎప్పటికీ మరిచిపోదు. కొడుకు లేని లోటు ఆ తల్లికి, ఆ కుటుంబానికి రానివ్వం" అని గాదె వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, జిల్లా సంయుక్త కార్యదర్శి సుభాని, పట్టణ నాయకులు మునీర్, చిలకలూరిపేట ఎ ఎం సి డైరెక్టర్ ఆమదాల లీలా కిషోర్, నాదెండ్ల మండలం అధ్యక్షులు శరత్ మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కర్నూలు రైతులకు బాసటగా నిలుద్దాం

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**సోలాపూర్ కన్నా కర్నూలు ఉల్లి మిన్న**

**రైతులతో కలిసి ఉల్లి వంటకాలతో భోజనం చేసిన కలెక్టర్**



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) : కర్నూలు ఉల్లి రైతులకు బాసట గా నిలవాలని వ్యాపారస్తులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. స్థానిక బ్రహ్మానంద రెడ్డి మార్కెట్లోని హోల్ సేల్ ఉల్లి వ్యాపార కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె వ్యాపారస్తులు, రైతులతో మాట్లాడుతూ ఈరోజు ఎక్కడి నుంచి ఉల్లిలోడ్లు వచ్చాయి ఎన్ని మెట్రిక్ టన్నులు వచ్చాయి ఎంత ధర పెరుగుతుంది అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. కడప నుంచి వచ్చిన రైతు వద్ద ఆరు రూపాయల చొప్పున ఉల్లిపాయలు కొనుగోలు చేశారని చెప్పగా కలెక్టర్ వ్యాపారస్తులతో మాట్లాడి తొమ్మిది రూపాయలు చొప్పున చెల్లించేలా ఒప్పించారు. దీంతో ఆ రైతు సంతోషం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ నాగరాణి సూచనలతో అన్ని రకాల కూరలు ఉల్లిపాయలతో తయారు చేయించి మార్కెట్ యార్డ్ నందు రైతులకు వ్యాపారస్తులకు ఏర్పాటు చేసిన భోజనాలలో వారితో పాటు కలెక్టర్ పాల్గొని ఉల్లి వంటకాలను రుచి చూశారు. కర్నూలు ఉల్లి వంటకాలు అద్భుతంగా ఉన్నాయని సోలాపూర్ ఉల్లి కంటే కర్నూలు రుచిగా ఉంది అన్నారు. తాను కూడా కర్నూలు ఉల్లినే వినియోగిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు, విద్యాసంస్థల గృహాలు, కర్నూలు ఉల్లినే వినియోగించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రిలయన్స్ డి మార్ ట్ 20 వాటిల్లో కూడా ఉల్లి అమ్మకాలకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పులి రైతులు



ఆదుకునేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టిందన్నారు. ఎప్పటికప్పుడు ఉల్లి అమ్మకాలపై సమీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కలెక్టర్ తో పాటు మార్కెటింగ్ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కె శ్రీనివాసరావు, జిల్లా మార్కెట్ యార్డ్ ఏడి ఎం సునీల్ కుమార్, తాసిల్దార్ కె సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం ఏసుబాబు పాల్గొన్నారు.

## అంబరన్నంటిన సంబరాలు




అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) : భారత 15 వ ఉపరాష్ట్రపతిగా ఎన్‌డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ అఖండ విజయం సాధించిన సందర్భంగా తాడేపల్లిగూడెంఅసెంబ్లీ బిజెపి ఇంచార్జి ఈతకోట తాతాజీ ఆధ్వర్యములో బిజెపి శ్రేణులు కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. స్థానిక కిరాణా వర్తక మర్చంట్స్ హాల్లో నిర్వహించిన సభలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట భీమా శంకరరావు (తాతాజీ) మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ నేపథ్యం ఉన్న తమిళనాడు బీసీ కులానికి చెందిన సి పి రాధాకృష్ణన్ ను ఉప రాష్ట్రపతిగా చెయ్యడం బిజెపి పార్టీకి బిసి ల పై ఉన్న ప్రేమకు నిదర్శనం అన్నారు. కార్యక్రమములో బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, జిల్లా జనరల్ సెక్రెటరీ దత్తు ప్రసాద్, పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను, పట్టణ ఇంచార్జ్ పుల్లాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోట రాంబాబు, పివి రాఘవులు, రూరల్ మండలం అధ్యక్షులు సమయమంతుల కాశీ విశ్వేశ్వరరావు, పెంటపాడు మండల అధ్యక్షుడు ఇమ్మంది శ్రీను సీనియర్ నాయకులు కర్రి ప్రభాకర్ బాలాజీ, నర్సాపురం మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు, సీనియర్ నాయకులు ముప్పిడి సురేష్ రెడ్డి , గట్టిం సింధు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవా దృక్పథంతో ఉచిత వైద్య శిబిరాలు

**చైతన్య ఎమర్జెన్సీ హాస్పిటల్ నిర్వాహకులు సోమేశ్వరరావు**



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: (తాడేపల్లిగూడెం )వ్యాపార దృక్పథం లేకుండా కేవలం సామాజిక సేవా దృక్పథం తోనే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నా మని తాడేపల్లిగూడెం చైతన్య ఎమర్జెన్సీ హాస్పిటల్ నిర్వాహకులు కే. సోమేశ్వరరావు అన్నారు. రూరల్ మండలం కొండ్రుప్రోలు లోని కే.ఎస్.ఎన్. కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల లోకి వెళ్లి ప్రజలకు అవసరమైన వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సీజనల్ వ్యాధులు ప్రబలే సమయంలో వారికి ముందు జాగ్రత్త చర్యగా అవసరమైన పరీక్షలు చేయడంతో పాటు మందులను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఇప్పటికే సుమారు 30 ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామని తెలియజేశారు. హాస్పటల్ అనేది వ్యాపార దృక్పథంతో కేవలం లాభార్జనే ధ్యేయంగా ఉండకూడదనేది తన ముఖ్య ఉద్దేశం అన్నారు. అందుకోసమే తమ చైతన్య ఎమర్జెన్సీ హాస్పిటల్ ద్వారా అవసరమైన ప్రాంతాలలో ప్రజలకు ఉచిత శిబిరాల ద్వారా వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఒక ట్రస్ట్ ను స్థాపించి దాని ద్వారా ఈ ఉచిత వైద్య సేవలను మరింత విస్తృత పరచాలని ఆలోచనలో ఉన్నట్లు సోమేశ్వరరావు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో న్యూరో సర్జన్ డాక్టర్ ఎన్.పాండు రంగారావు, జనరల్ మెడిసిన్ డాక్టర్ బి.దివ్య శ్రీ, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ భాగ్యరాజు తదితరులు వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. 300 మందికి చికిత్స జరిపి ఉచితంగా మందులు సరఫరా చేశారు. చైతన్య ఎమర్జెన్సీ హాస్పిటల్ నిర్వాహకులు కే. సోమేశ్వరరావు, పి.ఎం.పి. సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## దీపక్ మృతదేహాన్ని కి నివాళులర్పించి న మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత చిలకలూరిపేట : చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మునిసిపల్ కౌన్సిలర్ దివ్వెల రత్తయ్య కుమారుడు దీపక్ అకాల మృతికి చింతిస్తూ, వారి మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు.

## పేదలకు మెరుగైన ఉచితవైద్యం అందడం జగన్ కు ఇష్టంలేదు : ప్రత్తిపాటి






అక్షర విజేత నాదెండ్ల ఎడ్లపాదు : పేదలకు ద్రోహం చేయాలన్న ఆలోచనతోనే జగన్ మెడికల్ కాలేజీ టెండర్లు రద్దుచేస్తానంటున్నాడు : ప్రత్తిపాటి. కూటమిప్రభుత్వం త్వరగా కాలేజీలు పూర్తిచేయడానికి సిద్ధమైతే.. జగన్ వాటి నిర్మాణాన్ని అడ్డుకునే ఆలోచనలు చేయడం దుర్మార్గం రాష్ట్రంలోని పేదలకు మెరుగైన ఉచిత వైద్యసేవలు అందడం జగన్ కు ఇష్టంలేదని, అందుకే ప్రభుత్వం త్వరగా పూర్తిచేయాలనుకుంటున్న మెడికల్ కాలేజీ నిర్మాణపనుల్ని అడ్డుకుంటామని, కాంట్రాక్టులు పొందినవారి టెండర్లు రద్దుచేస్తామని జగన్ బెదిరిస్తున్నారని మాజీమంత్రి ప్రత్తిపాటి చెప్పారు. గురువారం ఆయన తన నివాసంలో నాదెండ్ల, యడ్లపాడు మండలాల పరిధిలోని పలువురు లబ్ధిదారులకు రూ.25లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి వర్గాల ఆరోగ్యరక్షణ కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలోనే సంజీవని పథకాన్ని తీసుకురాబోతున్నారని చెప్పారు. ఇప్పటికే కూటమిప్రభుత్వం పేదలకు రూ.2.50లక్షలవరకు ఉచిత వైద్యసేవలు అందుబాటులోకి తీసకొచ్చిందని, త్వరలోనే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలోని ప్రతిఒక్కరికీ రూ.25లక్షల ఉచిత ఆరోగ్య బీమా అమలు చేయనుందన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణంలో ప్రభుత్వం అనుసరిస్తున్న పీపీపీ విధానం తనకు ఎందుకు నచ్చలేదో జగన్ సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. పీపీపీ విధానమంటే గతంలో తాను అవలంభించిన డీబీటీ విధానంలా అవినీతికి ఆస్కారం ఉండేది కాదనే నిజాన్ని జగన్ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు నల్లమోతు హరిబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, వీర రెడ్డి, తుపాకుల అప్పారావు, మల్లవరపు జయప్రసాద్, పోపురి వెంకట రత్తయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన జిల్లా రవాణా శాఖ అధికారి జి.సంజీవ్ కుమార్





అక్షర విజేత గుంటూరు- వినుకొండ : పల్నాడు జిల్లాలో గుంటూరు- వినుకొండ రోడ్డులో, రోడ్డు రవాణా శాఖ సమన్వయంతో బుధవార రోడ్డు భద్రతపై జాయింట్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది.ఈ డ్రైవ్ ప్రధానంగా అతి వేగం వల్ల కలిగే ప్రమాదాలు మరియు రవాణా కాని వాహనాలలో సీటు బెల్టులు ధరించడం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడంపై దృష్టి పెట్టింది.ఈ కార్యక్రమంలో, అధికారులు వాహన డ్రైవర్లు మరియు ప్రయాణీకులకు ట్రాఫిక్ నియమాలను పాటించడం, సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులు మరియు హైవేలపై నిర్లక్ష్యం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.రోడ్డు వినియోగదారులకు కరపత్రాలు మరియు అవగాహన సామగ్రిని కూడా పంపిణీ చేశారు. దీనిలో భాగంగా అతివేగం మరియు సీటు బెల్టులను ఉపయోగించకపోవడం వంటి ఉల్లంఘనదారులపై అనేక కేసులు నమోదు చేయబడ్డాయి.ఈ డ్రవ్ అమలు చేయడమే కాకుండా, రోడ్డు భద్రతను నిర్ధారించడానికి మరియు ప్రమాదాలను తగ్గించడానికి వాహనదారులలో ప్రవర్తనా మార్పు తీసుకురావడం కూడా లక్ష్యంగా పెట్టుకుంది.సీటు బెల్టు ధరించిన వాహానాలపై 6 కేసు నమోదు చేశారు, మరియు బీమా లేకుండా తిరుగుతున్న వాహానాలపై 3 కేసు నమోదు చేయడం జరగడమైనది. రోడ్డు భద్రతా చర్యలకు అనుగుణంగా ఉండటం మెరుగుపరచడానికి మరియు ప్రయాణికుల ప్రాణాలను కాపాడటానికి జిల్లా అంతటా ఇటువంటి ప్రత్యేక డ్రవ్ల క్రమం తప్పకుండా నిర్వహించబడతాయని జి.సంజీవ్ కుమార్ పలనాడు

జిల్లా రవాణా శాఖ అధికారి తెలిపారు.

## సబ్ జైలు ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్ మరియు కలెక్టర్ పి.అరుణ్ బాబు ..






అక్షర విజేత పల్నాడు జిల్లా : ఈ రోజు ఉదయం 11 గంటలకు నరసరావు పేట లోని స్థానిక సబ్ జైలు ను పల్నాడు జిల్లా ఎస్పీ , జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైలు భద్రతా చర్యలు, ఖైదీల సంక్షేమానికి సంబంధించిన సదుపాయాలను వారు పరిశీలించారు. ఖైదీలతో ముచ్చటించి జైల్లో వసతులు, మెనూ ప్రకారం భోజనం అందించడం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సబ్ జైలు అధికారులు ఖైదీల హక్కులకు భంగం వాటిల్లకుండా మసలుకోవాలన్నారు. ఖైదీలు సత్ప్రవర్తనవైపు నడిచేలా జైల్లో కార్యక్రమాలు నిర్వహించాలని, జైలు జీవితం అనంతరం మంచి ఉపాధి పొందేలా నైపుణ్య శిక్షణ అందించాలన్నారు. జైలు సిబ్బందికి తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి కలెక్టర్ తో పాటు నరసరావుపేట ఆర్ డి ఓ మధులత , నరసరావుపేట ఎమ్మార్వో , సబ్ జైలు జైలర్ పాల్గొన్నారు.

## మంత్రాలయంలో వెలసిన గ్రామ దేవత మంచాలమ్మను శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం కు మొక్కలు తీర్చుకున్న టీటీడీ పాలక మండల సభ్యులు వై. సీతారామరెడ్డి.. సర్పంచ్ తెల్లబండ భీమయ్య



అక్షర విజేత మంత్రాలయం : కర్నూలు జిల్లా. మంత్రాలయం లో వెలసిన గ్రామ దేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్న పెద్దాయన టీటీడీ మాజీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి. ఈయనతో పాటు శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ. నరసింహ మూర్తి స్వామి , సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, జనార్దన్ రెడ్డి, శివ తదితరులు ఉన్నారు.

అక్షర విజేత

శుక్రవారం - 12- సెప్టెంబర్ 2025

## నేటి తరానికి వివేకనందుని జీవిత చరిత్ర పాఠాలు



అక్షర విజేత జీలుగుమిల్లి : భారతదేశ ఔనత్యం, దేశ సంస్కృతి, దేశ పరమ వైభవ స్థితిని, ఈ దేశ శాస్త్రీయ సాంకేతికను... చికాగోలో 1893 సెప్టెంబర్ 11న జరిగిన ప్రపంచ సర్వమత మహాసభలలో యుగదృష్ట స్వామి వివేకానంద... ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ఉపాధ్యాయులు వేదుల జనార్ధన రావు మాట్లాడుతూ,, స్వామి వివేకానందుని జీవితం, సందేశాలు.. నేటి తరానికి, విద్యార్థులకు.. స్ఫూర్తిదాయకాలని అన్నారు. నేడు వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు చికాగో లో జరిగిన సర్వమత మహాసభలలో... ప్రసంగించి, ఏటికి 132 సంవత్సరాలు అయిన సందర్భంగా, పాఠశాల ప్రధానాచార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరుగగా, స్వామి వివేకానందన విగ్రహానికి.. పాఠశాల ఉపాధ్యాయులు ఉర్రింకల శివశంకర్ పుష్పమాలను వేసి, నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో యు శివ శంకర్,కే గౌరీ శ్రీ, వి కామేశ్వరి,, వెల్ల మనోహర్ రెడ్డి, పి అమల మరియు విద్యార్థులు పాల్గొన్నారు... వేదుల జనార్ధన రావు.

## దీపక్ పార్థివ దేహాన్నికి నివాళులర్పించి, శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ..





అక్షర విజేత చిలకలూరిపేట : చిలకలూరిపేట పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దివ్వెల రత్తయ్య కుమారుడు దీపక్ నోయిడా లోని బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(బిట్)లో ఎం బి ఎ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గత మంగళవారం తన రూమ్ లో దారుణ హత్యకు గురయ్యాడు. వారి యొక్క పార్థివ దేహాన్ని ఇంటికి తీసుకువచ్చారని తెలుసుకొని వారి భౌతికకాయానికి సందర్శించి ఘన నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. దీపక్ మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని వారి మరణాన్ని తట్టుకునే శక్తిని, మనోధైర్యాన్ని భగవంతుడు ఆ కుటుంబానికి ఇవ్వాలని కోరుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ .. కార్యక్రమంలో వారి వెంట లిజల్లెడ గణేష్, గుంజి వీరాంజనేయులు తదితరులున్నారు.

## డయల్ యువర్ డీపీటీవోకి 18 అర్జీలు

అక్షర విజేత శ్రీకాకుళం జిల్లా : జిల్లాలో ప్రజా రవాణా సమస్యలపై గురువారం నిర్వహించిన డయల్ యువర్ డీపీటీవో కార్యక్రమానికి 18 అర్జీలు అందాయని జిల్లా ప్రజా రవాణా అధికారి సిహెచ్ అప్పలనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని బస్సులు సక్రమంగా మరియు సమయపాలనతో తిరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బస్టాప్ లో బస్సులు ఆగని యెడల ఆ సిబ్బంది పై విచారణ జరిపి, కౌన్సిలింగ్ ఇప్పించి చర్యలు తీసుకుంటామన్నారు. సాధ్యా సాధ్యనాన్ని పరిశీలించి తగు నిర్ణయం తీసుకొని పై అధికారులకు తెలియ చేస్తామని ఆయన అన్నారు. అర్జీలు యొక్క వివరములు టెక్కలి నాలుగు రోడ్ల కూడలి ఇందార గాంధీ బొమ్మ వద్ద 302156 పల్లెవెలుగు బస్సు ఆపకుండా వెళ్లడమే కాకుండా సిబ్బంది ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పలాస నుండి నువ్వులరేవు మీదుగా వజ్రపుకొత్తూరు ప్రస్తుతం తిరుగుచున్న ట్రిప్పులకు అదనపు ట్రిప్పులు కల్పించాలని పిర్యాదు చేసారు. పురుషుల కొరకు ప్రత్యేక బస్సులను కేటాయించండి. ప్రయాణపు దార్జి చెల్లించి నిలుచుని ప్రయాణించవలసి వస్తుంది. పురుషులకు కూడా ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తే బాగుంటుంది. ఇదివరకు పర్లాం మీదుగా మాకివలసకు బస్సు సౌకర్యం ఉండేది. పునరుద్ధరించండి. ప్రస్తుతం తిరుగుచున్న తిమడా బస్సు అంధవరం వరకూ పొడిగించండి. రాజాపురం నుండి విశాఖపట్నం వెళ్ళే ఎక్స్ ప్రెస్ సర్వీసు ఉదయం 05.30 గం" లకు బదులు ఉదయం గం.04.00లకు బయలుదేరే విధంగా మారిస్తే, ఉద్దానం ప్రాంతంలో నివసిస్తున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉపయుక్తంగా ఉంటుంది. ఈదుపురం నుండి డొంకూరు, కవిటి, ఇచ్ఛాపురం వరకూ పల్లెవెలుగు బస్సులు షటిల్ సర్వీసులుగా తిప్పాలి. పల్లెవెలుగు బస్సులు అన్ని స్టాపులలోనూ ఆపాలి. రిక్వస్ట్ స్టాప్ లో బస్సులను ఆపడం లేదు. రణస్థలం లో ప్రయాణీకులు బస్సుల కొరకు వేచి ఉండుటకు గానూ, బస్ షెల్టర్ నిర్మించాలని కోరారు. మధ్యాహ్నం 03.00 గంటల నుండి 04.00 గంటల మధ్య లో వరకూ విశాఖ నుండి పలాస మార్గంలో బస్సులు ఉండటం లేదు. ప్రయాణపు ఛార్జి చెల్లించి నిలబడి ప్రయాణించవలసి వస్తుంది. డబ్బులు చెల్లించి నరక ప్రయాణం చేస్తున్నాము. మహిళలు కనీసం గౌరవం ఇవ్వడం లేదు బస్సులలో గొడవలు జరుగుతున్నాయి. మహిళలకు ఉచిత బస్ పథకం నిర్దిష్టమైన సమయాలలో మాత్రమే అనుమతించాలి. శ్రీకాకుళం నుండి పాతపట్నం వయా సారవకోట మీదుగా తిరిగే పల్లెవెలుగు బస్సులలో రెండు బస్సులను తెంబూరు మీదుగా పాతపట్నానికి నడపాలని కోరారు. శ్రీకాకుళం నుండి విశాఖ, విజయనగరం మార్గాలలో తిరిగి సిబ్బంది ప్రవర్తన బాగులేదు. శ్రీకాకుళం నుండి టెక్కలి మార్గంలో బస్సుల సంఖ్య పెంచాలి. శ్రీకాకుళం నుండి హిరమండలం బస్సులు తగ్గిపోయాయి తిలారు రైల్వే బ్రిడ్జి మీద బస్సులు ఆపడం లేదు. శ్రీకాకుళం నుండి బత్తిలి మార్గంలో బస్సులు తగ్గిపోయాయి. దారిలో ఆగిపోవుచున్నవి. బస్సులు ఆపడం లేదు.

## 13న జాతీయ లోక్ అదాలత్



అక్షర విజేత శ్రీకాకుళం: జిల్లాలో ఈనెల 13వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలని జిల్లా జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా సూచించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాజీకి అనువైన క్రిమినల్, సివిల్, మోటారు ప్రమాదాలు, ప్రీ లిటిగేషన్ కేసులను ఇరు పక్షాల అంగీకారంతో పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కక్షిదారులు ఎటువంటి విభేదాలు లేకుండా సఖ్యతతో సమస్యలను ముగించుకోవాలని సూచించారు. భావోద్వేగాలకు లోనుకాకుండా, సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా న్యాయస్థానాల్లో ఈ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని. అందువల్ల ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జడ్జి కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు కూడా ఉన్నారు.

## అండర్ 17 ఆంధ్ర ప్రదేశ్ క్రికెట్ కెప్టెన్ గా నిహాల్



అక్షర విజేత చిలకలూరిపేట : స్కూల్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎంపికలలో భాష్యం స్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న షేక్ నిహాల్ ఉత్తమ ప్రతిభ కనబరిచినందున ఆంధ్రప్రదేశ్ కెప్టెన్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో అసోసియేషన్ సెక్రటరీ సిహెచ్ గురునాథ్ , యార్కర్ క్లబ్ డైరెక్టర్ మహేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ బి కృపారావు పి ప్రవీణ్ పలువురు అభినందనలు తెలిపారు .

## ఇళ్లు పొంది నివాసం లేనివారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోండి : ప్రత్తిపాటి





అక్షర విజేత చిలకలూరిపేట : టీడీపీ ప్రభుత్వంలో ఇళ్లు నిర్మించి, రోడ్లువేసి, మౌలిక వసతులు కల్పించినా నేటికీ వాటిలో ఉండకపోతే ఎలా? : ప్రత్తిపాటితాళాలు తీసుకొని కూడా ఇళ్లలో ఉండని. బ్యాంకు రుణాలు చెల్లించని టిడ్కో లబ్ధిదారుల గృహ రిజిస్ట్రేషన్లు రద్దుచేసి, ఇతరులకు కేటాయించండి. : ప్రత్తిపాటి టిడ్కో గృహ సముదాయంలో నిర్మిస్తున్న దుకాణాలు, పాఠశాల, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, సచివాలయం నిర్మాణపనులు త్వరగా పూర్తిచేయండి : ప్రత్తిపాటి. పట్టణ గృహ నిర్మాణం, టిడ్కో గృహాల స్థితిగతులపై అధికారులతో మాజీమంత్రి ప్రత్తిపాటి సమీక్ష కూటమి ప్రభుత్వం సదుద్దేశంతో చేపట్టిన గృహ నిర్మాణ పథకాన్ని ఇళ్లు లేని పేదలు సద్వినియోగం చేసుకోవాలని, టిడ్కో ఇళ్లుపొందిన వారు వాటిని వినియోగించుకోకుండా నిరుపయోగంగా ఉంచడాన్ని ప్రభుత్వం ఉపేక్షించదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. లబ్ధిదారులు టిడ్కోగృహాల్లో నివాసం ఉండనిపక్షంలో, వారి అర్హతను రద్దుచేసి, కొత్తవారికి కేటాయిస్తుందని త్వరలోనే ఈ దిశగా నిర్ణయం వెలువడుతుందని ఆయన స్పష్టంచేశారు. గురువారం ఆయన టిడ్కోగృహ నిర్మాణం, నివాసయోగ్యత, అర్హుల ఎంపికపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మౌలిక వసతులు కల్పించినా, రవాణా సౌకర్యం ఏర్పాటుచేసినా టిడ్కోఇళ్లు పొందిన లబ్ధిదారులు గృహాల్లో నివాసం లేకపోవడంపై ప్రత్తిపాటి అధికారుల్ని ఆరాతీశారు.

### 4512 ఇళ్లకు 1529లోనే నివాసముంటే ఎలా?

### నివాసానికి ఆసక్తి చూపని వారి రిజిస్ట్రేషన్లు రద్దు చేయండి

గతంలో టీడీపీప్రభుత్వంలోనే పట్టణంలో ఫేజ్-1లో భాగంగా 4,512 టిడ్కో ఇళ్లు నిర్మించడం జరిగిందని, వాటిలో కేవలం 1529 ఇళ్లలో మాత్రమే పేదలు నివాసముంటున్నారని, 2504 మంది లబ్ధిదారులు తాళాలు తీసుకొని కూడా ఇళ్లను నిరుపయోగంగా ఉంచారని అధికారులు ఎమ్మెల్యేకు తెలియచేశారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ వాటాతో పాటు, లబ్ధిదారులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణం సకాలంలో చెల్లించకపోవడంపైనా ప్రత్తిపాటి అధికారుల్ని ప్రశ్నించారు. ఇళ్లు పొందినవారు ఈఎమ్ఐలు కట్టడం లేదని, దానివల్ల కొత్తవారికి బ్యాంకులు రుణాలునిరాకరిస్తున్నాయని అధికారులు చెప్పారు. తొలిదశలో ఇళ్లు పొందినవారిలో 570 మందికి బ్యాంకులు నేటికీ రుణాలు ఇవ్వలేదని తెలిపారు. తక్షణమే మెప్మా సిబ్బంది ద్వారా ఇళ్లలబ్ధిదారులు తమవాటా సొమ్ము చెల్లించేలా చూడాలని, రుణాలు పొందాల్సిన వారికి మేలుజరిగేలా త్వరలోనే బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రత్తిపాటి సూచించారు. లబ్ధిదారులతో నేరుగా బ్యాంకులు మాట్లాడితే, వారి సందేహాలు తొలగిపోయి రుణమంజూరుకు మార్గం సుగమం అవుతుందన్నారు. బ్యాంకు అధికారులతో నెలనెలా బ్యాంక్ రుణాలు చెల్లించకపోయినా, ఇళ్లలో నివాసం ఉండకపోయినా, విద్యుత్ బిల్లులు చెల్లించకపోయినా ఇళ్లు పొందినవారి రిజిస్ట్రేషన్లు రద్దుచేసి, అర్హులైన కొత్తవారికి కేటాయిస్తామనే సమాచారాన్ని టిడ్కో లబ్ధిదారులకు తెలియచేయాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. అప్పటికీ వారు నివాసానికి ఆసక్తి చూపకుంటే వారి గృహ రిజిస్ట్రేషన్లు రద్దుచేయాలన్నారు. టిడ్కో గృహ సముదాయంలో నివాసముండే ప్రజలకోసం నిర్మిస్తున్న దుకాణ సముదాయం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పాఠశాల, సచివాలయం, రేషన్ దుకాణం నిర్మాణ పనుల్ని కూడా త్వరగా పూర్తిచేయాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. టిడ్కో నివాస సముదాయం సమీపంలోనే శ్మశానవాటిక ఉండేలా చూడాలన్న అధికారుల విజ్ఞప్తిపై మాజీమంత్రి సానుకూలంగా స్పందించారు. సమస్యపై మంత్రి నారాయణతో మాట్లాడతానని, ఈ లోపు శ్మశానవాటికకు అనువైన స్థలాన్ని అధికారులు ఎంపిక చేయాలని ప్రత్తిపాటి సూచించారు.

### 1008 ఇళ్లనిర్మాణం నవంబర్ కి పూర్తై సంక్రాంతికి గృహప్రవేశాలు జరిగేలా చూడండి

కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రారంభించిన రెండోదశ ఇళ్లనిర్మాణం ఎంతవరకు వచ్చిందని, ఈ దశలో నిర్మిస్తున్న 1008 ఇళ్లు ఎప్పటిలోగా పూర్తవుతాయని ప్రత్తిపాటి ప్రశ్నించగా, డిసెంబర్ నాటికి పూర్తవుతాయని, రోజుకు 200 మందికి పైగా పనివాళ్లు నిర్మాణపనులు చేస్తున్నారని అధికారులు తెలిపారు. నవంబర్ నాటికే నిర్మాణాలు పూర్తిచేసి, సకల హంగులతో 2026 సంక్రాంతికి పేదలు గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలని ప్రత్తిపాటి అదేశించారు. సమీక్ష సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, బేరింగ్ మౌలాలి, టిడ్కో అధికారులు, మెప్మా అధికారులు అరిఫా సుల్తానా తదితరులున్నారు.

## డ్రోన్ నిఘా నీడలో కొనసాగుతున్న కోటప్పకొండ పరిసర ప్రాంతాలు

**జిల్లా యస్.పి. కంచి శ్రీనివాసరావు ఐపిఎస్.,**

అక్షర విజేత కోటప్పకొండ: జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు ఈ రోజు సాయంత్రం నుండి డ్రోన్ తో కోటప్పకొండ పరిసర ప్రాంతాలు, నిర్మానుష్యమైన ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహించిన నరసరావు పేట రూరల్ పోలీసులు. ముఖ్యంగా పేకాట, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా... బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు లినేర నియంత్రణే లక్ష్యంగా క్రైమ్ ప్రోన్ ఏరియాల పై డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు. క్రైమ్ ప్రోన్ ఏరియాల పై డ్రోన్ కెమెరా లను ఉపయోగించి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి





వినియోగం, పేకాట నిర్వహణ, చైన్ స్నాచింగ్, రహదారి దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు





జరగకుండా తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న నిశితమైన ప్రదేశాలను ముందుగా గుర్తించి, పాడుపడిపోయిన బంగ్లాలు,తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులు, ముందుగా గుర్తించి,ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి,నిఘా ఏర్పాటు చేయడం జరిగినట్లు తెలిపారు. కావున ఎవరైన చట్ట వ్యతిరేక మరియు క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేశారు.జిల్లాలో ఇకపై సాంకేతికతతో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాల నియంత్రించుటకు పల్నాడు పోలీసులు వినూత్న చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కి తెలపాలని సూచించారు.

## ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులకు తీరని ద్రోహం- నేడు మొసలి కన్నీళ్లు

**రైతులకు అండగా కూటమి ప్రభుత్వం**

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

అక్షర విజేత చిలకలూరిపేట : నాడు రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలి, నేడు తాము రైతు పక్షపాతినని వైసీపీ నేతలు కొత్తవేషం వేస్తే రైతులు నమ్మే పరిస్థితిలో లేరని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ వైసీపీ పాలనలో రైతులను నరకం అనుభవించేలా చేశారని, యూరియా కోసం రైతులు రాత్రిళ్లు క్యూలలో నిలబడ్డారని గుర్తు చేశారు. జగన్ ఉచిత పంటల బీమా పేరుతో రైతులను మోసం చేశాడని, ఉద్యాన పంటలకు మద్దతు ధరలు ప్రకటించి నా ఒక్క కిలో కూడా కొనలేదని గుర్తు చేశారు. వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య రంగాలను సర్వనాశనం చేసి నేడు కూటమి ప్రభు త్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ధర్నాల పేరుతో ఏపీలో శాంతి భద్రతలకు జగన్, ఆయన అనుచరులు విఘాతం కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. రైతుల మనోభావాలతో జగన్ ఆటలాడుతున్నారని నిప్పులు చెరిగారు.రూ 48,340 కోట్లు కేటాయించి వ్యవసాయానికి పెద్దపీట కూటమి ప్రభుత్వం రైతుకు



అండగా నిలుస్తూ క్షణక్షణం పని చేస్తోందని, రైతులు ఇబ్బందిపడకుండా ముందుగానే యూరియా, విత్తనాలు, బీమా, మద్దతు ధరలతో సహాయాన్ని అంది స్తోందని బాలాజీ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అదనంగా 49,367 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించారని, దీంతో పూర్తిస్థాయిలో రైతులకు యూరియా అందుబాటులో ఉండి, యూరియా కొరత పూర్తిగా తీరిపోతుందన్నారు. ఈ ఏడాది వ్యవసాయ బడ్జెట్‌లో రూ 48,340 కోట్లు కేటాయించి వ్యవసాయానికి పెద్దపీట వేసింది కూటమి ప్రభుత్వమని గుర్తు చేశారు. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి, దిగుబడులు పెంచేందుకు అత్యాధునిక వ్యవసాయ ఆవిష్కరణకు కృషి చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి సాగు రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఏఐ ద్వారా వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి రైతులు ఆదాయాన్ని పెంచాలని ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యతనిచ్చి లాభసాటి వ్యవసాయమే ధ్యేయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయరంగంలో సాంకేతిక విప్లవం సృష్టించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వెల్లడించారు.

## కొత్తమ్మ తల్లి ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు

**డ్రోన్,సీసీ కెమెరాలతో ప్రత్యేక పర్యవేక్షణలో ఉత్సవాలు.**

**జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి .**

**కొత్తమ్మ తల్లి ఉత్సవాలు భద్రత ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్.**



అక్షర విజేత శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి. కొత్తమ్మ తల్లి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు,ఉచిత క్యూ లైన్లు దర్శనంలో సామాన్య భక్తులు సులభతరంగా అమ్మవారిని దర్శనం చేసుకునేలా పటిష్ట ఏర్పాట్లు జరగాలని ఆలయ నిర్వాహకులను,అధికారులను జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర్ రెడ్డి ఆదేశించారు. ఉత్సవాలలో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పి అన్నారు. ఉత్తరాంధ్ర ఆరాధ దైవం శ్రీ కొత్తమ్మ తల్లి అమ్మవారు ఉత్సవాలకు ఏర్పాటు చేయనున్న పటిష్ట బందోబస్తు ఏర్పాట్లును గురువారం జిల్లా జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ తో కలసి పరిశీలించారు. సెప్టెంబర్ 23,24,25, తేదీల్లో జరగనున్న కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లి అమ్మవారి పండగకు ఉత్తరాంధ్రతో పాటు ఒరిస్సా రాష్ట్రం నుంచి కూడా అత్యధిక సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నందుకు జిల్లా పోలీస్, రెవిన్యూ యంత్రాంగా సిద్ధమైంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ కొత్తమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు.మూడు రోజుల పాటు జరుగును అమ్మవారి ఉత్సవాలకు సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లపై ఆరా తీశారు. ప్రధానంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,బ్యారికేడ్లు, క్యూ లైన్లు ఏర్పాట్లు సక్రమంగా ఉండాలన్నారు. వాహనాలు పార్కింగ్ నకు ప్రత్యేక స్థలాలు కేటాయించి ఆయా నిర్దేశించిన ప్రదేశాల్లోనే వాహనాలు పార్కింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ ,సీసీ కెమెరాలను అనుసంధానం చేసి ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు.శోభాయాత్ర, గ్రామీణ క్రీడలు,ఎగ్జిబిషన్, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలకు తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం నిర్వహణ,పోలీసు బందోబస్తు నిమిత్తం అవసరమైన సిబ్బందిని కేటాయించి అన్ని శాఖల సమన్వయం తో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా అమ్మవారి ఉత్సవాలు జరిగేటట్లు ప్రత్యేక జాగ్రత్తలు,చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు.ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్ డి ఓ కృష్ణ మూర్తి, టెక్కలి సబ్ డివిజన్ డిఎస్పీ లక్ష్మణరావు,టెక్కలి రూరల్ సర్కిల్ సీఐ శ్రీనివాస్, కోటబొమ్మాళి పోలీసు స్టేషన్ ఎస్సై సత్యనారాయణ, ఆలయ అధికారులు, నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు కుటుంబానికి అండగా నిలిచిన హెూంగార్డులను అభినందించిన పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ కంచి.శ్రీనివాస రావు ఐపిఎస్



అక్షర విజేత పల్నాడుజిల్లా : తోటి సహెూద్యోగుల కుటుంబాలకు సహాయం చేయడానికి మరణించిన హెూంగార్డు కి ఒక్కరోజు వేతనం అందించిన పల్నాడు జిల్లా హెూంగార్డులు. అభినందించిన ఎస్పీ కంచి.శ్రీనివాస రావు ఐపిఎస్ . వినుకొండ టౌన్ పీఎస్ నందు విధులు నిర్వర్తిస్తూ ది.22.05.2025 వ తేదీన హెచ్ జి 209 కె.వెంకట సుధాకర్ అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. అందుకు గాను కె.వెంకట సుధాకర్ కుటుంబానికి హెూంగార్డు లు అందరూ వారి ఒక రోజు వేతనం మొత్తం రూ. 5,00,000/- సాయం చేసారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో రూ. 5,00,000/- చెక్కును కె.వెంకట సుధాకర్ భార్య అయిన ఉమాదేవి కి జిల్లా ఎస్.పి శ్రీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ చేతుల మీదుగా అందచేశారు. సాటి హెూంగార్డ్ లకు సాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన పల్నాడు జిల్లా హెూమ్ గార్డులను ఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అదనపు ఎస్పీ తో పాటు ఏ.ఆర్ డిఎస్పి మహాత్మా గాంధీ రెడ్డి , హెూంగార్డు ఆర్.ఐ ఎస్ కృష్ణ పాల్గొన్నారు.

# మీ వయస్సును బట్టి.. మీరు ఎంత సేపు నిద్రపోవాలో ఇక్కడ తెలుసుకోండి

మనిషికి ఆహారం ఎంత ముఖ్యమో మంచి నిద్ర కూడా అంతే ముఖ్యం. రాత్రి ఎంత హాయిగా పడుకుంటే నెక్స్ట్ డే అంత ఆహ్లాదకంగా ఉంటుంది. అలాగే మనం యాక్టీవ్‌గా కూడా ఉంటాం. ఒకవేళ రాత్రి నిద్ర సరిగ్గా లేకపోతే మీ శారీరక, మానసిక ఆరోగ్యం రెండూ దెబ్బతింటాయి. కాబట్టి ఏ వయస్సు వారు ఎంత సమయం నిద్రపోవాలి, ఆ నిద్ర వాళ్ల ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనేది ఇక్కడ తెలుసుకుందాం.సాధారణంగా ఒక యువకుడు ఏడు నుండి ఎనిమిది గంటలు నిద్రపోవాలని చెబుతారు. అయితే ఒక్కో ఏజ్ గ్రూప్ వారికి ఒక్కో నిద్ర షెడ్యూల్ ఉంటుందనే విషయం మీకు తెలుసా? అవును మన వయస్సును బట్టి మనకు ఎంత నిద్ర అవసరమో వైద్య నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం.. మూడు నెలల లోపు నవజాత శిశువులు 14 నుండి 17 గంటలు నిద్రపోతావాలి. లేదంటే వారి ఆరోగ్యంపై నిద్ర ప్రభావితం పడుతుంది. అలాగే నాలుగు నుండి 11 నెలల వయస్సు గల పిల్లలు 12 నుండి 15 గంటలు పాటు నిద్రపోవాలి. దీన్ని తగ్గించడం మంచిది కాదు. ఒకటి నుండి రెండు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రతిరోజూ 11 నుండి 14 గంటలు నిద్ర అవసరం.మూడు నుండి ఐదు సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలు 10 నుండి 13 గంటలు నిద్రపోవాలి. ఈ వయస్సులో పిల్లలు చాలా నేర్చుకుంటారు. అర్థం చేసుకుంటారు, కాబట్టి వీళ్లకు విశ్రాంతి తప్పనిసరి. ఆరు నుండి 12 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలు ప్రతిరోజూ తొమ్మిది నుండి 12 గంటలు నిద్రపోవాలి. వారు పాఠశాలకు వెళ్లే పిల్లలు కాబట్టి, వారికి అవసరమైన నిద్ర వచ్చేలా చూసుకోవడం చాలా ముఖ్యం.ఇవి కూడా చదవండి: నగరవాసులకు గుడ్ న్యూస్.. ఇకపై వాట్సాప్‌లోనూ %+ఎవీజ% సేవలు!13 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న పిల్లలు ఎనిమిది నుంచి పది గంటలు నిద్రపోవాలి. టీనేజర్లుగా వారి శరీరాలు, మనస్సులు గణనీయమైన మార్పులకు గురవుతున్న సమయం ఇది. కాబట్టి, ఈ దశలో వారికి మితమైన విశ్రాంతి అవసరం. 18 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారికి ఏడు నుంచి తొమ్మిది గంటల నిద్ర అవసరం. వీరు సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది.ఇవి కూడా చదవండి: మీరు వెయిట్ లాస్ అవ్వాలనుకుంటున్నారా?.. ఈ



ఫుడ్స్ జోలికి అస్సలు వెళ్లకండి!61 ఏళ్లు పైబడిన వారు రోజుకు ఏడు నుండి ఎనిమిది గంటలు నిద్రపోవాలి. వృద్ధులు తక్కువ నిద్రపోయే అవకాశం ఉంది. అయితే, ఇతర ఆరోగ్య సమస్యలు, అనారోగ్యాలను దూరంగా ఉంచడానికి, మీరు తగినంత నిద్ర పొందుతున్నారని నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం.

# వామ్మో.. ఈ 5 లక్షణాలు కనిపిస్తే మీ లివర్ షెడ్డుకు పోతున్నట్లే.. నిర్లక్ష్యం చేశారో ఇక అంతే

ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. అలాంటి సమస్యల్లో ఫ్యాటీ లివర్ వ్యాధి ఒకటి.. ఫ్యాటీ లివర్ అంటే కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం.. ఈ రోజుల్లో అందరికీ ఇది ఒక సాధారణ సమస్యగా మారుతోంది.. అయితే.. కానీ ఇది క్రమంగా తీవ్రమైన సమస్యగా మారుతోందని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నాయి.ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. అలాంటి సమస్యల్లో ఫ్యాటీ లివర్ వ్యాధి ఒకటి.. ఫ్యాటీ లివర్ అంటే కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం.. ఈ రోజుల్లో అందరికీ ఇది ఒక సాధారణ సమస్యగా మారుతోంది.. అయితే.. కానీ ఇది క్రమంగా తీవ్రమైన సమస్యగా మారుతోందని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నాయి. గతంలో ఈ వ్యాధి మద్యం సేవించేవారిలో ఎక్కువగా ఉండేది.. కానీ ఇప్పుడు మద్యం తాగకుండా కూడా ప్రజలు నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (%చీూఖీణ%) బారిన పడుతున్నారు. దీనికి అతిపెద్ద కారణం పేలవమైన ఆహారపు అలవాట్లు, ఊబకాయం, నిశ్చల జీవనశైలి, ఒత్తిడి.. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా, ప్రతి నాల్గవ వ్యక్తి ఫ్యాటీ లివర్ సమస్యను ఎదుర్కొంటున్నారు..కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమైన వెంటనే.. కాలేయం కొన్ని సంకేతాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది.. కానీ మనం ఆ సంకేతాలను తరచూ విస్మరిస్తాము. పరిస్థితి తీవ్రంగా మారినప్పుడు, లక్షణాలు కూడా తీవ్రంగా మారతాయి. ఆ తర్వాత రోగి వైద్యుడి వద్దకు వెళతాడు. అయితే, ఫ్యాటీ లివర్ లక్షణాలను ప్రారంభంలోనే గుర్తిస్తే.. చాలా సార్లు వైద్యుడి వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. జీవనశైలి %-% ఆహారపు అలవాట్లలో కొన్ని మార్పులు చేయడం ద్వారా, మీరు ప్రారంభంలోనే కొవ్వు కాలేయ సమస్యను అధిగమించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.సమస్య ఏమిటంటే.. ఫ్యాటీ లివర్ ప్రారంభ లక్షణాలు చాలా సాధారణం.. ప్రజలు వాటిని తరచూ విస్మరిస్తారు. కానీ శరీరం క్రమంగా కాలేయం ప్రమాదంలో ఉందని సంకేతమిస్తుంది. ఈ సంకేతాలను సకాలంలో గుర్తించినట్లయితే.. వ్యాధి ముందుకు సాగకుండా నిరోధించవచ్చు. గ్రేటర్ నోయిడాలోని సర్వోదయ హాస్పిటల్‌లోని గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం అధిపతి డాక్టర్ అశోక్ కుమార్ ఫ్యాటీ లివర్ కు సంబంధించిన కొన్ని లక్షణాలను వివరించారు.. అవేంటో తెలుసుకుందాం..ఎప్పుడూ బలహీనంగా.. అలసిపోయినట్లు అనిపించడం: మీరు ఎక్కువ పని చేయకుండానే తీవ్రంగా అలసిపోయి.. రోజంతా శక్తి లేకపోవడం అనిపిస్తే, ఇది కాలేయ రుగ్మతకు సంకేతం కావచ్చు. కొవ్వు కాలేయం (ఫ్యాటీ లివర్) కారణంగా, శరీరం నిర్విషీకరణ ప్రక్రియ నెమ్మదిస్తుంది.. జీవక్రియ బలహీనపడుతుంది.. తరచూ మీరు అలసిపోయినట్లు అనిపిస్తుంది.కడుపులో కుడి వైపున బరువు లేదా తేలికపాటి నొప్పి: కాలేయం కడుపులో కుడి ఎగువ భాగంలో ఉంటుంది. మీకు అక్కడ తేలికపాటి నొప్పి, భారం లేదా ఒత్తిడి అనిపిస్తే.. అది కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమై ఉండవచ్చు. తరచుగా ప్రజలు దీనిని గ్యాస్ లేదా అజీర్ణం అని భావించి విస్మరిస్తారు.బరువు పెరగడం -బొడ్డు చుట్టూ కొవ్వు: ఫ్యాటీ లివర్ తరచుగా ఊబకాయంతో సంబంధం కలిగి ఉంటుంది.. ముఖ్యంగా బొడ్డు కొవ్వు.. మీ నడుము రేఖ వేగంగా పెరుగుతుంటే లేదా మీ బొడ్డు ఉబ్బిపోతుంటే, అది మీ కాలేయంలో కొవ్వు పేరుకుపోతున్నదానికి సంకేతం కావచ్చు..చర్మం %-% కళ్ళు పసుపు రంగులోకి మారడం (తేలికపాటి కామెర్లు): ఈ లక్షణం తరువాతి దశలలో కనిపించినప్పటికీ, కొన్నిసార్లు ఫ్యాటీ లివర్ ప్రారంభ సంకేతాలలో కూడా చర్మం రంగు మారడం ప్రారంభమవుతుంది. కళ్ళలోని తెల్లసొన పసుపు రంగులోకి మారడం లేదా చర్మం పసుపులోకి మారడం, నీరసంగా ఉండటం కాలేయం దెబ్బతినడానికి సంకేతం కావచ్చు. ఈ పరిస్థితిని కామెర్లు అంటారు. ఇది రక్తంలో బిలిరుబిన్ అనే పసుపు వర్ణద్రవ్యం పేరుకుపోవడం వల్ల వస్తుంది. కాలేయం సరిగ్గా పనిచేయనప్పుడు బిలిరుబిన్‌ను ప్రాసెస్



చేయలేకపోయినప్పుడు లేదా రక్తంలో ఎర్ర రక్త కణాలు ఎక్కువగా విచ్ఛిన్నమైనప్పుడు ఇది సంభవిస్తుంది.ఆకలి లేకపోవడం %-% త్వరగా కడుపు నిండినట్లు అనిపించడం: కాలేయ పనితీరు తగ్గడం జీర్ణక్రియను ప్రభావితం చేస్తుంది. ఫలితంగా తక్కువ మొత్తంలో ఆహారం తిన్న తర్వాత ఆకలి లేకపోవడం, ఉబ్బరం లేదా వికారం వస్తుంది. ఈ లక్షణాలు తేలికపాటివి, కానీ ఎక్కువ కాలం నిర్లక్ష్యం చేస్తే తీవ్రంగా మారవచ్చు.నిర్లక్ష్యం చేయడం వల్ల కలిగే నష్టాలు..ఫ్యాటీ లివర్ తేలికపాటి లక్షణాలను విస్మరించడం వల్ల అనేక తీవ్రమైన సమస్యలు వస్తాయి. వీటిలో హెపటైటిస్ %-% లివర్ సిర్రోసిస్ కూడా ఉండవచ్చు.. ప్రారంభ లక్షణాలు కనిపించినప్పుడు ఆహారాన్ని నియంత్రించడం ద్వారా ఈ తీవ్రమైన వ్యాధులను నివారించవచ్చు. ఫ్యాటీ లివర్ వ్యాధి నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంది.. లక్షణాలు కనిపించకుండానే.. క్రమంగా శరీరానికి హాని కలిగిస్తుంది. కానీ మీరు అలసట, కడుపు నొప్పి, ఆకలిలో, జీర్ణక్రియలో మార్పులు వంటి చిన్న చిన్న మార్పులను తీవ్రంగా పరిగణించి, సమయానికి వైద్యుడిని సంప్రదించినట్లయితే దానిని నివారించవచ్చు..ముఖ్యంగా.. సరైన ఆహారం, వ్యాయామం, బరువు నియంత్రణ, కాలానుగుణ ఆరోగ్య తనిఖీలు కొవ్వు కాలేయాన్ని నివారించడానికి ఉత్తమ మార్గాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. మీకు ఏదైనా సమస్య ఉంటే.. వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది.

# ఉదయం నిద్ర లేవగానే అలా అనిపిస్తుందా..? ఇలా చేస్తే ప్రాబ్లమ్ సాల్వ్..

కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు కామన్‌గా మారాయి. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి కారణం చెడు ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో చేసే కొన్ని తప్పులు. ఈ సమస్య నుంచి మీరు ఎలా ఉపశమనం పొందవచ్చో ఈ స్టోరీలో తెలుసుకుందాం..ఉదయం నిద్రలేవగానే కడుపు ఉబ్బరంగా, భారంగా అనిపిస్తుందా..? ఈ సమస్య మీకు మాత్రమే కాదు, చాలామందికి సర్వసాధారణంగా మారింది. ఆధునిక జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం దీనికి ప్రధాన కారణాలు. రాత్రిపూట భారీ భోజనం చేయడం వల్ల గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. కొంతమంది ఈ సమస్యలకు మందులపై ఆధారపడతారు. కానీ అవి దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. అటువంటి పరిస్థితుల్లో కొన్ని సహజ పద్ధతులను అనుసరించడం వల్ల సులభంగా ఉపశమనం పొందవచ్చు.గ్యాస్ ఎందుకు వస్తుంది?మన జీర్ణవ్యవస్థలో కార్బోహైడ్రేట్లు, చక్కెర, ఫైబర్ వంటి పదార్థాలు పూర్తిగా జీర్ణం కానప్పుడు, అవి పెద్ద ప్రేగులోకి చేరుకుంటాయి. అక్కడ ఉన్న బ్యాక్టీరియా వాటిని విచ్ఛిన్నం చేసేటప్పుడు గ్యాస్ ఏర్పడుతుంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఇతర ఆరోగ్య సమస్యలు రావొచ్చు.గ్యాస్ సమస్యల నివారణకు 4 సులభమైన మార్గాలు:ఉదయం వేడినీరు: మీకు గ్యాస్ సమస్యలు ఎక్కువగా ఉంటే ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు వేడినీరు తాగండి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, కడుపు తేలికపడటానికి సహాయపడుతుంది. కావాలంటే నిమ్మరసం కలిపి తాగితే శరీరం నుండి అదనపు సోడియం బయటకు వెళ్తుంది.తేలికైన ఆహారం: రాత్రిపూట భారీ భోజనం గ్యాస్, ఉబ్బరానికి ప్రధాన కారణం. కాబట్టి రాత్రి తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని మాత్రమే తినడానికి ప్రయత్నించండి. ఇలా చేయడం వల్ల ఉదయం కడుపు తేలికగా ఉంటుంది.హెర్బల్ టీ : పుదీనా, అల్లం, మెంతులతో చేసిన టీ తాగడం వల్ల గ్యాస్ నుండి త్వరగా ఉపశమనం లభిస్తుంది. ఈ పదార్థాలు జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించి, గ్యాస్ సులభంగా బయటకు వెళ్లేందుకు సహాయపడతాయి.ఉదర మసాజ్: కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యల నుండి ఉపశమనం కోసం సున్నితంగా ఉదర మసాజ్ చేసుకోవచ్చు. చేతితో వృత్తాకార కదలికలో బొడ్డు చుట్టూ మసాజ్ చేయడం వల్ల గ్యాస్ బయటకు వెళ్లి కడుపు తేలికగా అనిపిస్తుంది.ఈ సహజ పద్ధతులను మీ దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే, గ్యాస్



సమస్యల నుండి దూరంగా ఉండవచ్చు. ఏదైనా ఆరోగ్య సమస్య తీవ్రంగా ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# రాగి పాత్రలోని నీళ్లు ఏ సీజన్‌లో తాగాలో తెలుసా? 98 శాతం మందికి తెలియదు..



డీహైడ్రేషన్ ఉన్నవారు నీళ్లు అధికంగా తాగాలని వైద్యులు ఎల్లప్పుడు చెబుతుంటారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు ఉంటే, నీళ్లు తాగకుండా ఉండకూడదని హెచ్చరిస్తుంటారు. నిజానికి.. మానవ శరీరానికి నీళ్లు చాలా ముఖ్యం. శారీరక ఆరోగ్యానికి నీళ్లు ఎంత ముఖ్యమో, దానిని తాగడానికి ఉపయోగించే పాత్ర కూడా..ఆరోగ్యానికి నీరు చాలా అవసరం. అందుకే డీహైడ్రేషన్ ఉన్నవారు నీళ్లు అధికంగా తాగాలని వైద్యులు చెబుతుంటారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు ఉంటే, నీళ్లు తాగకుండా ఉండకూడదని హెచ్చరిస్తుంటారు. నిజానికి.. మానవ శరీరానికి నీళ్లు చాలా ముఖ్యం. శారీరక ఆరోగ్యానికి నీళ్లు ఎంత ముఖ్యమో, దానిని తాగడానికి ఉపయోగించే పాత్ర కూడా అంతే ముఖ్యం. ఏ సీజన్‌లో, ఏ పాత్రలో నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిదో ఇక్కడ తెలుసుకుందాం..వేసవిలో కుండ నీళ్లువేసవికాలంలో చల్లగా ఉండటానికి చాలా మంది కుండనీళ్లు తాగడానికి ఇష్టపడతారు. చాలా మంది రిఫ్రిజిరేటెడ్ నీటిని ఉపయోగిస్తారు. కానీ ఇది శరీరానికి హానికరం. బదులుగా మట్టి కుండలో నీరు తాగడం మంచి ఎంపిక. ఇది నీటిని సహజంగా చల్లగా ఉంచుతుంది. ఇందులో ఉండే ఖనిజాలు నీటి నాణ్యతను పెంచుతాయి. ఉదయం గోరువెచ్చని నీళ్లు తాగడం వల్ల శరీరం నుంచి విష పదార్థాలను తొలగిస్తుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇది ముఖానికి సహజమైన మెరుపును కూడా తెస్తుంది.శీతాకాలంలో బంగారు నీటి కుండశీతాకాలంలో శరీరానికి వెచ్చదనం, రోగనిరోధక శక్తి అవసరం. ఈ సమయంలో బంగారు పాత్రలో నీరు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. బంగారు పాత్ర లేకపోతే, మరే ఇతర లోహ పాత్రలోనైనా నీరు తాగవచ్చు. కానీ బంగారంతో చేసిన పాత్రలో నీరైతే బెటర్. ధనికుల ఇళ్లల్లో ఇలాంటి వస్తువులు ఉంటాయి. సామాన్యులు సాధారణ బిందెలో నీళ్లు తాగవచ్చు. ఈ నీరు నిరాశ, నిద్రలేమి, ప్రతికూల ఆలోచనలను దూరం చేయడానికి సహాయపడుతుంది. ఇది



దగ్గు, జలుబు, జ్వరం వంటి సీజనల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. కంటికి కునుకు కరువైతే రోగాలన్నీ క్యూ కట్టేస్తాయ్! కాస్త చూస్కోండి వర్షాకాలంలో రాగి పాత్ర నీళు వర్షాకాలంలో బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ సీజన్‌లో రాగి పాత్ర నీళ్లు తాగడం సురక్షితం, ఆరోగ్యకరమైనది. రాగి నీళ్లు శరీరం నుంచి హానికరమైన బ్యాక్టీరియాను తొలగిస్తుంది. దీనికి యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉంటాయి. రాగి పాత్రలోని నీటిని రాత్రిపూట తాగడం వల్ల శరీరాన్ని విషపూరిత మూలకాల నుంచి రక్షిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కాలానుగుణ వ్యాధుల నుంచి కూడా రక్షిస్తుంది.

# ఇక మలేరియా మటాష్..
# హైదరాబాద్‌లో తొలి స్వదేశీ వ్యాక్సిన్ తయారీ..




యాడ్‌ఫాల్సీ వ్యాక్స్ అని పిలువబడే ఈ వ్యాక్సిన్ భారత దేశపు మొట్టమొదటి స్వదేశీ, రీకాంబినెంట్ మలేరియా వ్యాక్సిన్. సాంప్రదాయ వ్యాక్సిన్‌ల మాదిరిగా కాకుండా మలేరియా పరాన్నజీవి ప్లాస్మోడియం ఫాల్సిపరంను గట్టిగా అడ్డుకుంటుంది. ఇది సంక్రమణ వ్యాప్తిని ఆపడంలో మరింత ప్రభావవంతంగా ఉంటుంది.మలేరియాపై పోరాటంలో కీలక అడుగు పడింది. దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసేందుకు దశాబ్ద కాలంగా జరుగుతున్న ప్రయత్నం ఫలించనుంది. ఈ చారిత్రక కృషిలో ప్రధాన పాత్ర పోషిస్తోంది మన హైదరాబాద్ నగరం. హైదరాబాద్‌కు చెందిన రెండు ప్రముఖ వ్యాక్సిన్ కంపెనీలైన ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్ (%××ూ%), బయోలాజికల్ %జు% లిమిటెడ్.. ఈ వ్యాక్సిన్‌ను తయారు చేయడానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (%×జవీ=%) నుండి లైసెన్స్ పొందాయి. 'అడ్‌ఫాల్సీ వ్యాక్స్ అనే పేరుతో ఈ వ్యాక్సిన్ రూపొందించబడింది. ఇది సాధారణ వ్యాక్సిన్‌ల మాదిరిగా కాకుండా మలేరియా పరాన్నజీవిని బహుళ దశలలో అడ్డుకుంటుంది. పరాన్నజీవి కాలేయంలోకి ఆ తర్వాత రక్తప్రవాహంలోకి ప్రవేశించే ముందు దాడి చేసి, వ్యాధి వ్యాప్తిని నిరోధించడంలో ఇది చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది.క్లినికల్ ట్రయల్స్ సక్సెస్:ఈ వ్యాక్సిన్ ఇప్పటికే కీలకమైన ప్రీ-క్లినికల్ ట్రయల్స్‌ను పూర్తి చేసుకుంది. జంతు నమూనాలు, ప్రయోగశాల అధ్యయనాలలో అద్భుతమైన సామర్థ్యాన్ని, భద్రతను ఇది నిరూపించుకుందని అధికారులు వెల్లడించారు. %×జవీ=% లైసెన్స్ ఇవ్వడంతో ఇప్పుడు కంపెనీలు ఈ టీకాను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడం, క్లినికల్ ట్రయల్స్ పూర్తి చేయడం, ఆపై సరఫరా చేయడం వంటి పనులు చేపడతాయి.వ్యాక్సిన్ ప్రత్యేకతలు:ఈ వ్యాక్సిన్ మలేరియా పరాన్నజీవి యొక్క బలహీనమైన లేదా చనిపోయిన వెర్షన్‌ను ఉపయోగించదు. బదులుగా ఇది ఒక ప్రత్యేకమైన రికాంబినెంట్ టెక్నాలజీని ఉపయోగిస్తుంది. జున్ను తయారీలో ఉపయోగించే బ్యాక్టీరియాలోకి మలేరియా పరాన్నజీవి నుండి ఒక చిన్న, హానిచేయని ప్రోటీన్‌ను చొప్పించి, ఆ ప్రోటీన్‌ను టీకాలో ఉపయోగిస్తారు. ఈ వ్యాక్సిన్ చాలా తక్కువ ధరలో అందుబాటులోకి వస్తుందని అంతా భావిస్తున్నారు. గది ఉష్ణోగ్రత వద్ద కూడా ఇది తొమ్మిది నెలలకు పైగా ప్రభావవంతంగా ఉంటుంది. ఇప్పటివరకు చేసిన పరీక్షలు ఒకే షాట్ దీర్ఘకాల రక్షణను అందిస్తుందని సూచిస్తున్నాయి. భారత్ మలేరియా రహిత దేశంగా మారడానికి ఈ స్వదేశీ వ్యాక్సిన్ ఒక బలమైన అస్త్రంగా నిలుస్తుందని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రాత్రి బ్రష్ చేయకపోతే ఏమవుతుంది..?
# నోటికి-నిద్రకు ఉన్న లింక్ ఏంటో తెలిస్తే అవాక్కే..



పళ్లు తోముకోవడానికి - నిద్రకు సంబంధం ఉందనే విషయం మీకు తెలుసా..? అవును రాత్రిపూట బ్రష్ చేసుకుంటే ఎన్నో లాభాలు ఉన్నాయి. ఉదయం కంటే రాత్రిపూట బ్రష్ చేసుకోవడమే ఆరోగ్యానికి మంచిది. దంతాలు శుభ్రం చేసుకోకపోతే.. అది మీ చిరునవ్వుతో పాటు ప్రశాంతమైన నిద్రను కూడా దూరం చేస్తుంది.చాలామందికి రాత్రి భోజనం చేశాక బ్రష్ చేసే అలవాటు ఉంటుంది. కానీ అది కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు.. మీ నిద్ర, మొత్తం ఆరోగ్యంపై ప్రభావం చూపే కీలకమైన అంశం. పడుకునే ముందు దంతాలు శుభ్రం చేసుకోకపోతే.. అది మీ చిరునవ్వుతో పాటు ప్రశాంతమైన నిద్రను కూడా దూరం చేస్తుంది. మనం నిద్రపోతున్నప్పుడు నోటికి విశ్రాంతి దొరుకుతుందని అనుకుంటాం. కానీ అప్పుడే నోటి వాతావరణంలో పెద్ద మార్పులు చోటుచేసుకుంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట లాలాజలం ఉత్పత్తి దాదాపు సగానికి పడిపోతుంది. లాలాజలం అనేది నోటికి సహజమైన రక్షణ వ్యవస్థ లాంటిది. ఇది యాసిడ్స్‌ను అదుపులో ఉంచి, దంతాలపై ఉన్న ఎనామిల్‌ను రిపేర్ చేస్తుంది.లాలాజలం తగ్గడం వల్ల బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. ఇది దంతాలపై పాచి పేరుకుపోవడానికి, చిగుళ్లు బలహీనపడటానికి కారణమవుతుంది. రాత్రి సమయంలో మన శరీరం తనను తాను రిపేర్ చేసుకుంటుంది. కానీ నోట్లో బ్యాక్టీరియా యాక్టివిటీ ఎక్కువగా ఉంటే ఈ హీలింగ్ ప్రాసెస్ ఆగిపోయి, ఇన్‌ఫ్లమేషన్ మొదలవుతుంది అని వైద్యులు చెబుతున్నారు. అందుకే ఉదయం బ్రష్ చేయకపోవడం కన్నా రాత్రి బ్రష్ చేయకపోవడం ఎక్కువ హానికరమని హెచ్చరిస్తున్నారు.నిద్ర సమస్యలు, నోటి ఆరోగ్యంసరైన నిద్ర లేకపోతే రోగనిరోధక శక్తి తగ్గి, చిగుళ్ల సమస్యలు పెరుగుతాయి. అదేవిధంగా పుచ్చిపోయిన పళ్లు, చిగుళ్ల ఇన్ఫెక్షన్లు, లేదా నిద్రలో పళ్లు కొరుక్కోవడం వంటి సమస్యలు మీ నిద్ర నాణ్యతను దెబ్బతీస్తాయి. రాత్రిపూట మీ నోటిని పట్టించుకోకపోతే, అది మీ చిరునవ్వును, నిద్రను రెండింటినీ పాడు చేస్తుంది అని డాక్టర్లు స్పష్టం చేస్తున్నారు.ప్రశాంతమైన నిద్ర కోసం కొన్ని సూచనలు:భోజనం, స్నాక్స్: పడుకోవడానికి కనీసం 60-90 నిమిషాల ముందు ఏమీ తినకండి. రాత్రిపూట తినే ఆహారం బ్యాక్టీరియాకు ఆహారంగా మారుతుంది.పూర్తి శుభ్రత: రోజూ రాత్రి బ్రష్ చేయడం, ఫ్లాసింగ్, టంగ్ క్లీనింగ్ తప్పనిసరి.మౌత్‌వాష్: ఘాటైన మెంతాల్ ఉన్న పేస్ట్‌లు కాకుండా, పుదీనా లేదా లవంగ నూనె ఉన్న మౌత్‌వాష్ వాడటం మంచిది. ఇది నోటి %జూ౦% బ్యాలెన్స్‌ను కాపాడటానికి సహాయపడుతుంది.ఇతర ఆరోగ్య సమస్యలున్నవారికిగురక, పళ్లు కొరకడం వంటి సమస్యలు ఉన్నవారు డాక్టర్లు సూచించిన నైట్ గార్డులు వాడాలి. ఇవి దవడ కండరాలకు విశ్రాంతినిచ్చి, గాలి ప్రసరణను మెరుగుపరుస్తాయి. అలాగే రాత్రిపూట చిగుళ్ల వాపు రక్తంలో కలిసి గుండె జబ్బులు, డయాబెటిస్ వంటి ప్రమాదాలను పెంచుతుంది. ముఖ్యంగా పిల్లలు, పంటి క్లిప్పులు ఉన్న టీనేజర్లు, మందులు వాడే వృద్ధులు, ఒత్తిడితో బాధపడేవారు రాత్రిపూట నోటి ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. పడుకోవడానికి మూడు, నాలుగు గంటల ముందు షుగర్ ఉన్న పానీయాలు, కెఫీన్, ఆల్కహాల్ వంటి వాటికి దూరంగా ఉండటం వల్ల నిద్ర, నోటి ఆరోగ్యం రెండూ మెరుగుపడతాయి.

## డ్రై ఫ్రూట్స్ ఎలా తినాలి? - ఏ వయసులో ఎన్ని తినాలి?

డ్రై ఫ్రూట్స్? వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు

మరి రోజుకు ఎన్ని తింటే మంచిదో మీకు తెలుసా?



ఆరోగ్యకరమైన ఆహారం అనగానే అందరికీ టక్కున గుర్తొచ్చేవి నట్స్, డ్రై ఫ్రూట్స్. కానీ ఎలా? రోజుకు ఎన్ని? ఏ వయసుల వారు ఎలా తినాలి? ఇలా రకరకాల సందేహాలు చాలా మందికి వస్తుంటాయి. అందుకే బాదం, పిస్తా, జీడిపప్పు, వేరుశెనగ, వాల్?నట్స్, ఖర్జూర, ఎండుద్రాక్ష, అంజీరా వంటి వివిధ రకాల డ్రై ఫ్రూట్స్?ను ఎలా తింటే శరీరానికి మేలు చేస్తుందో, వేటి వల్ల ఎలాంటి లాభం ఉంటుందో ఇప్పుడు తెలుసుకుందాం! బాదం : ఇందులో విటమిన్ %జు%, మెగ్నీషియం, ఫైబర్, ప్రోటీన్, కాల్షియం, ఆరోగ్యకరమైన కొవ్వులు, పొటాషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి చర్మ సంరక్షణకు ఉపయోగపడటంతో పాటు గుండె సమస్యల బారిన పడకుండా రక్తపోటును అదుపులో ఉంచుతుందని పేర్కొన్నారు. బాదంలో ఉండే ఫైబర్ రక్తంలో చక్కెరను మరింత స్థిరంగా ఉంచుతుందని, ఇది రక్తంలో చక్కెర పెరుగుదల ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనంలో పేర్కొంది. ఇక రోజుకి 6 నుంచి 7 పలుకుల వరకు తినొచ్చని, వీటిని నేరుగా కంటే నానబెట్టినవి తినడం వల్ల పోషకాలు అధికంగా అందుతాయని వివరించారు.



వేరుశెనగ : వీటిని తినడం వల్ల శక్తి స్థాయిలు పెరగడంతో పాటు గుండె సమస్యల నుంచి రక్షిస్తుందని చెబుతున్నారు. ఖర్జూర, ఎండుద్రాక్ష : వీటిని రోజుకి 1 నుంచి 2 వరకు తినొచ్చని, మధుమేహం ఉన్నవారు తినకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. ఎక్సర్?సైజ్ చేసే వారికి ఇవి తక్షణ శక్తినిస్తుందని, నానబెట్టినవి తింటే ఇంకా మంచిదని తెలిపారు.

### కొర్రమీను రుచిలోనే కాదు, ఆరోగ్యానికీ మేలు చేస్తుందట! - ఎందుకో తెలుసా?



అంజీరా : ఇందులో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ సమృద్ధిగా ఉంటాయని, ఇవి ఎముకల ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నారు. అంజీరాలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం వంటి సమస్యలు తగ్గడంతో పాటు రక్తపోటు, బరువు నియంత్రణలో ఉంటుందని పేర్కొన్నారు. వీటిని రోజుకి 1 నుంచి 2 వరకు నానబెట్టి తింటే ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నారు. 3 ఏళ్లు లోపు పిల్లలకి డ్రై ఫ్రూట్స్?ని పొడిలా చేసి ఇవ్వాలి. నేరుగా ఇవ్వకపోవడం మంచిది. ఆరు ఏళ్లు పైబడిన వారికి రోజుకి 3 నుంచి 4 వరకు అన్నీ కలిపి పెట్టొచ్చు. పెద్దవాళ్లు, డైట్ చేసేవారు 30 గ్రాములు తింటే సరిపోతుంది. అన్నీ నట్స్ కలిపి సలాడ్?లాగా తింటే మేలు. ఎందుకంటే వీటిలో మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్? ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్?లను పెంచుతాయిబి కస్తూరి కృష్ణవేణి, న్యూటిషనిస్ట్ జీడిపప్పు : ఇది ఒక రుచికరమైన, పోషకమైన ఆహారం. ఇది ఎముకలను బలోపేతం చేయడంతో పాటు గుండె ఆరోగ్యానికి, బరువు తగ్గడానికి, డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఇందులోని మెగ్నీషియం లెవల్స్ ఎక్కువగా ఉండటం వల్ల నిద్రలేమి సమస్యలు ఉన్న వారికి మంచి ఆహారమని వివరించారు. వీటిని రోజుకి 3 నుంచి 4 వరకు తినొచ్చని సూచిస్తున్నారు. వాల్?నట్స్ : ఇందులో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరిచి, జ్ఞాపకశక్తిని పెంచడంతో పాటు గుండె ఆరోగ్యానికి, కొన్ని రకాల క్యాన్సర్లను నివారించడంలో సహాయపడతాయని చెబుతున్నారు. పిస్తా : ఇవి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచి గుండె సంబంధింత జబ్బులను తగ్గించడంలో సహాయపడతాయని అధ్యయనంలో పేర్కొంది. ఇందులో ల్యూటీన్, జియాంక్సితిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని, ఇవి కంటి రెటీనా మధ్యభాగం దెబ్బతినకుండా రక్షణ కల్పిస్తాయని వివరించారు.

**ఆప్రికాట్స్ : వీటిలో విటమిన్ ఎ అధికంగా ఉంటుందని, ఇది కంటి సంరక్షణకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.**

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## విటమిన్ డి లోపంతో ఎన్నో ఆరోగ్య సమస్యలు?

### విటమిన్? డి లోపంతో బాధపడుతున్న మెజార్టీ పీపుల్?

### - ఈ జాగ్రత్తలు పాటిస్తే మంచిదంటున్న నిపుణులు!



కండరాల నొప్పులు, తీవ్రమైన అలసట, తరచూ ఇన్ఫెక్షన్లు సోకడం, జుట్టు ఊడిపోవడం లాంటివి విటమిన్ డి లోపం వల్ల కనిపించే లక్షణాలని నిపుణులు చెబుతున్నారు. దేశంలో దాదాపు 90 శాతం మహిళలకు డి- విటమిన్ లోపం ఉన్నట్లు పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఈ క్రమంలో విటమిన్ డి వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయి, వాటిని ఎలా అధిగమించాలో ఇప్పుడు తెలుసుకుందాం! ప్రస్తుతం ఎక్కువ మంది ఉద్యోగ రీత్యా నీడపట్టునే ఉండటం, బయటకు వెళ్లాల్సి వచ్చినా చర్మం నల్లబడుతుందేమోనని మాస్క్?లూ, స్కార్ఫ్?లతో శరీరాన్ని పూర్తిగా కప్పేస్తున్నారు. దీంతో చర్మానికి నేరుగా సూర్యకాంతి తగలడపోవడంతో విటమిన్ డి లోపానికి ప్రధాన కారణమవుతుందని పేర్కొంటున్నారు. అంతేకాకుండా కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహారాన్నే తీసుకుంటూ చేపలు, గుడ్లు, ఫోర్టిఫైడ్ ఫుడ్స్ వంటివి తక్కువగా తీసుకోవడం మరో కారణంగా చెబుతున్నారు. సమస్యలెన్నో!: ప్రస్తుతం బిజీ షెడ్యూళ్లు, ఒత్తిళ్ల మధ్య ఆరోగ్యం గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. కానీ, విటమిన్ లోపంలో అన్ని భాగాలూ క్రమేణా బలహీనమవుతాయని నిపుణులు చెబుతున్నారు. పిల్లలలో విటమిన్ డి లోపం తీవ్రంగా ఉంటే రికెట్స్ వ్యాధి వస్తుందని, పెద్దవారిలో అయితే అలసట, ఎముకలు, కండరాలు, కీళ్ల నొప్పులతో పాటు మానసిక స్థితిలో మార్పులు వస్తాయని అధ్యయనంలో పేర్కొంది. అందుకే రోజూ కాసేపైనా సూర్యరశ్మిలో గడపడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు ఆనందంగానూ అనిపిస్తుందని పేర్కొంటున్నారు.

'కిడ్నీలకు' ముప్పు తెచ్చే అలవాట్లు ఇవే! - నిపుణులు ఏమంటున్నారంటే!

దీన్ని అధిగమించేదెలా?: శరీరానికి అవసరమైన విటమిన్ డి ఎక్కువగా సూర్యకాంతి నుంచే లభిస్తుందని అందరికి తెలిసిన విషయమే! సూర్యకాంతి వల్ల చర్మం పై పొర 7-డీ హైడ్రోకొలెస్ట్రాల్ అనే అణువును ఉత్పత్తి చేస్తుందని, ఇది సూర్యకాంతి నుంచి వచ్చే యూవీ కాంతి సాయంతో విటమిన్ డి3ని తయారుచేస్తుందని వివరించారు. దీన్ని లివర్, కిడ్నీ విటమిన్? డిగా మార్చి శరీరానికి అందిస్తాయంటున్నారు. విటమిన్ డి శరీరం ఆహారం నుంచి కాల్షియం, భాస్వరం గ్రహించడానికి, ఎముకల అభివృద్ధికి సహాయపడుతుందని %జణజ% అధ్యయనంలో పేర్కొంది. వారానికి 2 నుంచి 3 సార్లు 5 నుంచి 15 నిమిషాలు సూర్యరశ్మి అందేలా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) సిఫార్సు చేసినట్లు వెల్లడించింది. ఉదయం, సాయంత్ర వేళల్లోని సూర్యకాంతిలో యూవీఏ కిరణాలు డి విటమిన్ తయారీకి పెద్దగా ఉపయోగపడవని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఆ సమయాల్లో సూర్యుడు 45 డిగ్రీల కోణంలో ఉంటాడని, కాబట్టి భూ వాతావరణం యూవీ కిరణాలను అడ్డుకుంటుందని పేర్కొన్నారు. సూర్యుడి నుంచి సరైన విటమిన్ %ణ% సప్లిమెంట్ పొందడానికి, సూర్యరశ్మికి ఉత్తమ సమయం మధ్యాహ్నం అని అధ్యయనంలో పేర్కొంది. అయితే ఎక్కువ సూర్యరశ్మికి నేరుగా గురవడం కూడా ప్రమాదకరమని, చర్మ క్యాన్సర్లు, రెటీనా దెబ్బతినడం వంటివి చోటుచేసుకుంటాయని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఎండలోకి వెళ్లేటప్పుడు ఎస్పీఎఫ్ తక్కువున్న సన్?స్క్రీన్, కూలింగ్ గ్లాసెస్, తేలికపాటి దుస్తులు ధరించాలని సూచిస్తున్నారు. అయితే ఎండలో గడపడం అందరికీ సాధ్యం కాదని, అలాంటి వాళ్లు ఆహారం ద్వారా విటమిన్ డి సమస్యను అధిగమించవచ్చని సలహా ఇస్తున్నారు. సాల్మన్, ట్యూనా, మాకేరెల్ వంటి కొవ్వు చేపలు విటమిన్ డి కి చాలా మంచి వనరులు అని అధ్యయనంలో పేర్కొంది. వీటితో పాటు గుడ్లు, పాలు, పుట్టగొడుగుల్ని ఆహారంలో తీసుకోవడంతో పాటు వైద్యుల సలహా మేరకు సప్లిమెంట్లనీ తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు

# ఉపరాష్ట్రపతికి సమున్నత బాధ్యత



'మాన్యత, ఉదాత్తత, విజ్ఞత, వివేకం, ఘనత, గాంభీర్యం ఆయనతో పాటుగానే సభామందిరంలోకి పాదం పెట్టేవి'%-% తొలి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ సభా సారథ్యం గురించి ఆయన హయాంలో రాజ్యసభ సభ్యుడుగా ఉన్న ఈ దినపత్రిక సంస్థాపక సంపాదకుడు నార్ల వెంకటేశ్వరరావు రాసిన మాటలవి. మంగళవారం నాడు మన 15వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన చంద్రాపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ తన కొత్త విధులను ఆ దార్శనిక పథ నిర్దేశకుడి స్ఫూర్తితో నిర్వర్తించినప్పుడే, తన బిడ్డ సార్థకనామధేయుడు కావాలన్న మాతృమూర్తి జానకీ అమ్మాళ్ మనోభీష్టాన్ని నెరవేర్చినవారవుతారు. భారత రాజ్యాంగం ఆవిష్కరించిన ఉత్తమ పాత్ర ఉపరాష్ట్రపతి పదవి. మన అధికార వ్యవస్థలో రెండో అత్యున్నత పదవి అయిన ఉపరాష్ట్రపతి భావనను అమెరికా రాజ్యాంగం నుంచి స్వీకరించినప్పటికీ మన పార్లమెంటరీ పాలనా వ్యవస్థ పరిధిలో ఒక విశిష్టతను సంతరించుకున్న రాజ్యాంగ బాధ్యత అది. ఉపరాష్ట్రపతి ప్రాథమిక విధి రాజ్యసభ (పార్లమెంటు ఎగువసభ)కు అధ్యక్షత వహించడం, దాని కార్యకలాపాలకు పక్షపాత రహితంగా మార్గనిర్దేశం చేయడం. ఈ విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించడంలో సర్వేపల్లిదే సమున్నత స్థానం. ఆయన తరువాత ఆ పదవిని అధిష్ఠించిన వారిలో ఒక్కరు మినహా తమ బాధ్యతలను ప్రశస్తంగా నిర్వహించినవారే. 14వ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ దురదృష్టవశాత్తు తన వ్యవహార సరళితో వివాదాస్పదుడై పదవీకాలం మధ్యలోనే నిష్క్రమించవలసివచ్చింది. ఆ రాజ్యాంగ పదవి మాన్యతను వివాదాల గ్రహణం నుంచి విడిపించి సమున్నతపరచవలసిన బృహత్తర బాధ్యత కొత్త ఉపరాష్ట్రపతిపై ఉన్నది. ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకొనే లోక్‌సభ (పార్లమెంటు దిగువసభ) సభ్యులకు భిన్నంగా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే రాజ్యసభ సభ్యులు దేశ సమస్యలు, పాలనా వ్యవహారాలు, విస్తృత సమాజ సంబంధ విషయాలపై భావావేశరహిత, విజ్ఞాన సాధికారతతో. సమగ్ర చర్చలు జరిపి ప్రభుత్వానికి సరైన విధాన నిర్దేశం చేస్తూ ప్రజాస్వామ్య పరిపూర్ణతకు దోహదం చేయగలరని మన రాజ్యాంగ నిర్మాతలు భావించారు. ఈ కారణంగానే సాధారణ రాజకీయవేత్తలకు బదులుగా వివిధ రంగాలకు చెందిన నిష్ణాతులు సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలో ఎగువ సభలో ఉండాలని ఆశించారు. అయితే ఇటీవలి కాలంలో రాజ్యసభ సమావేశాలు రాజ్యాంగ నిర్మాతల అభిమతానికి భిన్నంగా ఉంటున్నాయనేది సామాన్యులూ గ్రహించిన సత్యం. పార్లమెంటరీ చర్చలు ప్రభావదాయకంగా, ప్రయోజనకరంగా ఉండాలంటే సభాపతులు తమ విధులు నిష్పాక్షికంగా నిర్వర్తించడంతో పాటు సభా కార్యక్రమాల నిర్వహణలో పాటిస్తున్న నియమ నిబంధనల్లో మౌలిక మార్పులు తీసుకురావలసిన అవసరమున్నది. ఇప్పుడు అనుసరిస్తున్న ఈ నియమ నిబంధనలు వలసపాలకుల కాలం నాటి నిబంధనావళి నవీకరణలే. స్వాతంత్ర్యానికి పూర్వం చట్టసభలు పరిపాలకులకే అనుకూలంగా ఉండేవి. పాలనాపరమైన ఇబ్బందులు ఏర్పడకుండా పార్లమెంటరీ చర్చలను నియంత్రించడమే ఆ నియమ నిబంధనల లక్ష్యంగా ఉండేది. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్యంలో మన చట్టసభలు అసంకల్పితంగా వలసపాలకుల లక్ష్యపరిపూర్తికి అనుకూలమైనవిగా మారిపోవడం మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య దౌర్భాగ్యం. ఈ శోచనీయ పరిస్థితిని తొలగించి, రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షించిన విధంగా రాజ్యసభను 'వివేచనా నిలయం' (హౌస్ ఆఫ్ రీజన్)గా తీర్చిదిద్దాలి. ఇందుకు గౌరవనీయ సభ్యులతో సంప్రతింపులు, సమాలోచనలు జరిపి, సభా కార్యక్రమాల కొత్త నిబంధనావళి రూపకల్పనకు కొత్త ఉపరాష్ట్రపతి పూనుకోవాలి. గతం (2007%-%17)లో ఈ అత్యున్నత పదవిని నిర్వహించిన హమీద్ అన్సారీ తన పదవీ విరమణ చివరిరోజున ఇలా అన్నారు: ఏడు దశాబ్దాల స్వాతంత్ర్యంలో ప్రజాస్వామ్యం బాగా వేళ్లూనుకున్నది. ఓటర్లు మరింత అధిక సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొంటున్నారు. రాజకీయ రంగంలో పరిణామాలపై సామాన్యులూ విశేష శ్రద్ధ చూపుతున్నారు. అయితే దేశంలో వివిధ స్థాయిలలో రాజకీయ సంస్థలు పనిచేస్తున్న తీరు ఉండవల్సిన విధంగా ఉండడం లేదు'. తన కర్తవ్య పాలనలో సీపీ రాధాకృష్ణన్ ఈ మాటలను సదా గుర్తుంచుకోవాలి. స్వాతంత్ర్యోద్యమంలోను, ఆ తరువాత మన నాయకులు అనుసరించిన భావసమైక్యతా విధానం మరింత పరిపుష్టమయ్యేందుకు రాజ్యసభ చర్చలు దోహదం చేయాలి. గాంధీజీ ప్రాధాన్యమిచ్చిన వికేంద్రీకరణ పద్ధతులు, పూలే%-%అంబేడ్కర్‌ల సామాజిక న్యాయ దార్శనికత, గ్రామీణ ఉపాధికల్పనకు చేతివృత్తులను అభివృద్ధిపరచాలనే కమలాదేవి ఛటోపాధ్యాయ ఆలోచన, లౌకికతత్వంలో నెహ్రూ అచంచల విశ్వాసం మొదలైన భావస్రవంతులు ప్రజా జీవితంలో మరింతగా అంతర్భాగమయ్యేందుకు కృషి చేసేలా పార్లమెంటరీ పెద్దలను కొత్త ఉపరాష్ట్రపతి పురిగొల్పాలి.

# కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీద్దాం



నిలువెల్ల అగ్రవర్ణ దురహంకారాన్ని నింపుకొని 'బీసీల కోసం అది చేస్తున్నాను.. ఇది చేస్తున్నాను' అంటున్న సీఎం రేవంత్ చిత్తశుద్ధి నెమ్మదిగా తేటతెల్లమవుతున్నది. ఈ నెల 15న కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ విజయోత్సవానికి సన్నాహాలు చేస్తున్నది. ఆ సభకు రాహుల్, ప్రియాంకలను ఆహ్వానించాలని ఏర్పాట్లు చేస్తుండటం చూస్తుంటే నవ్వొస్తున్నది. 'ఏం సాధించారని విజయోత్సవ సభ నిర్వహిస్తున్నరు?' అన్న ప్రశ్నలకు సమాధానమే లేదు. బీసీ కోటా తేలనే లేదు. ఎన్నికల నిర్వహణ ఊసే లేదు. కానీ, అప్పుడే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేసినట్టు, అమలైపోయినట్టు విజయోత్సవ సభలు పెట్టడం హాస్యాస్పదం. తెలంగాణలో బీసీ కోటా వచ్చిందా? 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరుగుతున్నయా? ఇటీవలి వైన్ షాపు టెండర్లలో బీసీ కోటా ఎంత? మంత్రివర్గంలో, కార్పొరేషన్ పదవుల్లో, పోనీ పార్టీ పదవుల్లో బీసీలకు ఎంత శాతం పదవులిచ్చారు? సీఎంవోలో బీసీ ఉద్యోగుల సంఖ్య ఎంత? ఆర్టీఏలో బీసీ కమిషనర్లెందరు? బీసీ వాదన పెరిగే కొద్దీ గుట్టుచప్పుడు కాకుండా ఉన్నత వర్గాల కోసం ఇచ్చిన చీకటి జీవోలెన్ని? సీఎం నుంచి మొదలుకొని వివిధ శాఖల అధిపతుల వరకు లెక్కలు తీస్తే బీసీలు కనీసం 10 శాతం కూడా లేకపోవడం దుర్మార్గం. ఏ రాష్ట్రమైనా ఆర్డినెన్స్ ఇచ్చి ఎన్నికలకు వెళ్లిందా? చట్టబద్ధత లేని ఆర్డినెన్స్‌లు కోర్టుల్లో నిలబడవని తెలిసినా రేవంత్ ప్రభుత్వం మొండిగా ఎందుకు ముందుకెళ్తున్నది? ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లను ఆపితే, అప్పుడు బీఆర్ఎస్‌ను బద్నాం చేయాలనే దురుద్దేశంతోనే రేవంత్ ఈ ఆర్డినెన్స్ నిర్ణయం తీసుకున్నారు! సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థల ఎన్నిక లు పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశించిన దరిమిలా సీఎం రేవంత్ మొండిగా, ఉన్నపళంగా ఎన్నికలు నిర్వహించాలన్న పంతంతో ఉంటే, రిజర్వేషన్లు అమలు చేశాకే ఎన్నికలకు వెళ్లాలని మిగతా మంత్రులు భీష్మించుకు కూర్చున్నారు. అటు సీఎం, ఇటు మంత్రుల నడుమ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఓ ప్రహసనంగా మారుతున్నది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం గవర్నర్, రాష్ట్రపతికి బిల్లులు పంపి ఐదు నెలలైంది. లోపభూయిష్టంగా ఉండటంతో ఆ బిల్లులు ఆమోదానికి నోచుకునే అవకాశమే లేదు. జీవో తెచ్చి ఎన్నికలకు వెళ్లాలని ఉవ్విళ్లూరుతున్నా అదీ సాధ్యపడదు. రాజ్యాంగబద్ధ ప్రామాణికత లేకుండా క్యాబినెట్ ఆమోదిస్తే న్యాయస్థానాలు ఊరుకుంటయా? రాజ్యాంగ నిబంధనల ప్రకారం డెడికేటెడ్ కమిషన్ రిపోర్టును ముందుగా పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలి. అనంతరం అది మంత్రివర్గం ముందుకురావాలి. దీనిపై చర్చ జరిగిన అనంతరం ఆమోదించాలి. కానీ, ఇప్పటి వరకు డెడికేటెడ్ కమిషన్ రిపోర్టు ప్రజల ముందు పెట్టనేలేదు. పైగా బీసీ కమిషన్‌కు, డెడికేటెడ్ కమిషన్‌కు ఒక్కరినే చైర్మన్‌గా నియమించడం రాజ్యాంగ విరుద్ధమని నిపుణులు చెప్తున్నారు. నిజానికి రాష్ట్రాలు చేసే కులగణన కూడా చెల్లుబాటు కాదని కేంద్రం ఎప్పుడో చెప్పింది. అలాంటి చెల్లుబాటు కాని కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పడం.. రిజర్వేషన్లను పూర్తిగా ఎగ్గొట్టే కుట్ర తప్ప మరోటి కాదని బీసీ సంఘం నేతలు ఆరోపిస్తున్నారు. బీసీ రిజర్వేషన్లపై కామారెడ్డి డిక్లరేషన్ సాక్షిగా మసిపూసి మారేడుకాయ చేస్తున్న కాంగ్రెస్ ఏం సాధించిందని సభ పెడుతున్నదో స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉన్నది. కామారెడ్డి డిక్లరేషన్‌లోని ఒక్క అంశాన్నీ నెరవేర్చని కాంగ్రెస్‌ను ప్రశ్నించాల్సిన అవసరం ఉన్నది. కామారెడ్డికి కదం తొక్కి ఆ పార్టీని నిగ్గదీసి నిలదీయాల్సిన సమయం ఆసన్నమైంది. అంబేద్కర్ బాటలో రిజర్వేషన్లపై మరో పోరు చేయాల్సిన అనివార్యత ఏర్పడింది. కుడి చేత్తో ఇచ్చి ఎడమచేత్తో లాక్కొనే ప్రయత్నాన్ని ఎండగట్టాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే కాంగ్రెస్‌కు బీసీలు బుద్ధిచెప్పడమే కాదు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి గోరీ కట్టడం ఖాయం. స్థానిక ఎన్నికలు ఎదుర్కోవడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధంగా లేరు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ప్రభుత్వానికి, సీఎంకు ఎంత మాత్రం ఇష్టం లేదన్నది సుస్పష్టం. అందుకే బీసీ రిజర్వేషన్లపై డ్రామాలాడుతున్నారు.

# రాత్రిపూట నిద్రలేవడానికి కారణాలు ఇవే!

రాత్రిపూట అదే పనిగా నిద్ర మేల్కొంటున్నారా? - ఈ ట్రిప్స్ ట్రై చేస్తే బెటర్ అంటున్న నిపుణులు!

సాధారణంగా మనిషి రోజుకు ఏడు నుంచి ఎనిమిది గంటలు ప్రశాంతంగా నిద్రపోవాలి. ఇది అందరికీ తెలిసిందే. అయితే చాలా మంది ఎనిమిది గంటలకు పైగా బెడ్? పైన ఉంటారు కానీ, వారు ప్రశాంతంగా నిద్రపోతున్నారనుకుంటే పొరపాటే! ఎంత తొందరగా నిద్రపోవాలని బెడ్? పైకి వెళ్లినప్పటికీ ఎంత సేపటికి నిద్రపట్టకపోవడం, ఒకవేళ నిద్రపోయినా రాత్రిపూట మధ్యమధ్యలో మెలకువ వస్తూ ఉంటుంది. ఇలా చాలా సార్లు మేల్కొనడం వల్ల నిద్ర సరిపోకపోవడంతో మరుసటి రోజంతా డల్?గా ఉంటారు. అయితే ఈ పరిస్థితి దీర్ఘకాలంలో ఇతర అనారోగ్య సమస్యలకూ దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరి, ఈ పరిస్థితికి కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

### రాత్రిపూట చాలాసార్లు నిద్రలేస్తున్నారా?

రాత్రుళ్లు మధ్యలో తరచుగా మేల్కోవడం, మళ్లీ నిద్రపట్టకపోవడం సాధారణమైన విషయం కాదని అంటున్నారు. సర్కాడియన్ రిథమ్?లో లోమార్పులు, అధిక ఒత్తిడి నిద్రలేమికి కారకాలుగా చెబుతున్నారు. ఇది నిద్రపోవడం లేదా నిద్రపోవడం కష్టతరం చేసే ఒక సాధారణ రుగ్మతని పేర్కొన్నారు. దీని వలన మీరు చాలా త్వరగా మేల్కొని తిరిగి నిద్రపోలేరని, మేల్కొన్నప్పుడు కూడా అలసిపోయినట్లు అనిపించవచ్చని వివరిస్తున్నారు. అంతేకాకుండా నిద్రలేమి శక్తి స్థాయిని తగ్గించడంతో పాటు మానసిక స్థితిని, ఆరోగ్యం, పనితీరును జీవన నాణ్యతను కూడా ప్రభావితం చేస్తుందని %ఝఎశీఱశ్రీఱఅఱఎ% అధ్యయనంలో పేర్కొంది. ప్రపంచ జనాభాలో దాదాపు 10% మంది నిద్రలేమిని అనుభవిస్తున్నారని పలు అధ్యయనాల్లో వెల్లడైంది.

రాత్రిపూట చాలాసార్లు నిద్రలేస్తున్నారా?

మీకు "6-6-6 వాకింగ్ రూల్"? తెలుసా? - ఇలా చేస్తే గుండె జబ్బుల ముప్పు తగ్గుతుందట!

ప్రకారం, నిద్రలేమి లక్షణాలు : నిద్రపోయే ముందు ఎక్కువసేపు



మేల్కొని ఉండటం తక్కువ సమయం మాత్రమే నిద్రపోవడం రాత్రి ఎక్కువ సమయం మేల్కొని ఉండటం అస్సలు నిద్రపోలేదన్న భావన చాలా త్వరగా నిద్ర లేవడం రాత్రిపూట చాలాసార్లు నిద్రలేస్తున్నారా?

### నిద్రలేమికి కారణాలు :

వయస్సు : వయస్సు పెరిగే కొద్దీ సర్కాడియన్ రిథమ్?లో మార్పులు వస్తాయని, ఇది నిద్ర నాణ్యతను తగ్గించడమే కాకుండా మేల్కొనే, నిద్రపోయే సమయాలను కూడా మార్చి, అనేకసార్లు మేల్కొనేలా చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఒత్తిడి : పని, పాఠశాల, ఆరోగ్యం, డబ్బు లేదా కుటుంబం గురించిన ఆందోళనలు రాత్రిపూట మనస్సును చురుగ్గా ఉంచుతాయని, దీని వలన నిద్రపోవడం కష్టమవుతుందంటున్నారు. వ్యక్తి మరణం లేదా అనారోగ్యం, విడాకులు లేదా ఉద్యోగం కోల్పోవడం వంటి ఒత్తిడితో కూడిన జీవిత సంఘటనలు కూడా నిద్రలేమికి దారితీయవచ్చని పేర్కొన్నారు. మందులు : కొన్ని యాంటిడిప్రెసెంట్స్, ఉబ్బసం లేదా రక్తపోటు కోసం వాడే మందులు నిద్రకు అంతరాయం కలిగిస్తాయని అధ్యయనంలో పేర్కొంది. కొన్ని నొప్పి నివారణ మందులు, అలెర్జీ, జలుబు మందులు, బరువు తగ్గించే ఉత్పత్తులు వంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా లభించే అనేక మందులలో కెఫిన్, నిద్రకు అంతరాయం కలిగించే ఇతర ఉద్దీపనలు ఉంటాయని తెలిపింది. గ్యాస్ట్రోఇంటెస్టినల్ రిఫ్లక్స్ డిసీజ్ : పడుకునే ముందు తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. కానీ, రాత్రిపూట ఎక్కువగా తినడం వల్ల పడుకున్నప్పుడు అసౌకర్యంగా అనిపించవచ్చని తెలిపారు. అంతేకాకుండా చాలా మందికి గుండెల్లో మంట కూడా వస్తుందని పేర్కొన్నారు. ఈ సమస్య మిమ్మల్ని రాత్రిళ్లు మేల్కొని ఉంచవచ్చని వివరించారు. అంతేకాకుండా ఆర్థరైటిస్, డిప్రెషన్, పురుషులలో ప్రోస్టేట్ గ్రంథి పెరగడం, మెనోపాజ్ వంటి సమస్యల కారణంగా కూడా రాత్రిపూట సరిగ్గా నిద్రపోలేరని చెబుతున్నారు.

రాత్రిపూట చాలాసార్లు నిద్రలేస్తున్నారా?

రాత్రిపూట ప్రశాంతంగా నిద్రపోవడం ఎలా?:

రోజు ఒకే సమయానికి పడుకోవడానికి, నిద్రలేవడానికి ప్రయత్నించండి.

పడకగదిని సౌకర్యవంతంగా, చీకటిగా, నిశ్శబ్దంగా ఉంచుకోండి.

పడుకునే ముందు ధ్యానం చేయడం, పుస్తకం చదవడం లాంటివి అలవాటు చేసుకోండి.

నిద్రపోయే ముందు ఫోన్, టీవీ, కంప్యూటర్ లాంటివి చూడటం ఆపివేయండి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.

సాయంత్రం వేళల్లో కెఫెన్ ఉన్న పానీయాలు తాగడం మానుకోండి.

పడుకోవడానికి కనీసం రెండు గంటల ముందు భోజనం చేయండి.

ధూమపానం మానుకోండి ఇలా పైన చెప్పిన సలహాలు పాటించడం వల్ల సరైన నిద్రకు అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు.

%చీశుజు% : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# టాలీవుడ్ లో సత్తా చాటుతున్న తెలుగమ్మాయి!



మిగతా భాష ఇండస్ట్రీలతో పోల్చుకుంటే టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తెలుగమ్మాయిలకు అవకాశాలు చాలా తక్కువగా ఇస్తారని.. ఇప్పటికే ఎంతోమంది ఈ విషయంపై తమ గొంతును వినిపించారు. ముఖ్యంగా అంజలి, అనన్య నాగళ్ళ ఇలా ఎంతోమంది తెలుగు హీరోయిన్స్ సత్తా చాటే ప్రయత్నం చేశారు కానీ సొంత భాషలో అవకాశాలు రాకపోవడంతో పరాయి భాషలో అవకాశాలు అందుకొని.. అక్కడ స్టార్ హీరోయిన్ లుగా చలామణి అవుతున్నారు. కానీ ఇప్పుడిప్పుడే తెలుగు హీరోయిన్లు కూడా టాలీవుడ్ లో సత్తా చాటే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే బేబీ సినిమాతో సంచలనం సృష్టించి అందరి దృష్టిని ఆకట్టుకుంది వైష్ణవి చైతన్య. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో తెలుగమ్మాయి కూడా వచ్చి చేరింది. ఆమె శివాని నాగారం. తాజాగా వచ్చిన 'లిటిల్ హార్ట్స్' అనే సినిమాతో సరికొత్త విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది ఈ చిన్నది. అసలు విషయంలోకి వెళ్తే... షార్ట్ ఫిలిమ్స్ ద్వారా కెరియర్ మొదలుపెట్టి ఇప్పుడు బిగ్ స్క్రీన్ లో సత్తా చాటుతూ ముందుకు వెళ్తోంది హైదరాబాదీ అమ్మాయి. ప్రస్తుతం 90స్ బయోపిక్ ఫేమ్ మౌళి సరసన లిటిల్ హార్ట్స్ సినిమాలో కాత్యాయని పాత్ర పోషించి యువ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. అంతేకాదు పెద్ద పెద్ద స్టార్ సెలబ్రిటీల చిత్రాలకు పోటీగా నిలిచి స్వదేశీ ప్రతిభ బలంగా నిలబడగలదు అని నిరూపించింది ఈ ముద్దుగుమ్మ. విషయంలోకి వెళ్తే.. సెప్టెంబర్ 5వ తేదీన లిటిల్ హార్ట్స్ సినిమా విడుదలైన విషయం తెలిసిందే. ఈ సినిమాకు పోటీగా అనుష్క 'ఘాటీ' , శివ కార్తికేయన్ 'మదరాసి' చిత్రాలు విడుదలయ్యాయి. ఈ ఇద్దరి బడా సెలబ్రిటీల చిత్రాలను కూడా వెనక్కి నెట్టి రూ.12 కోట్లకు పైగా కలెక్షన్లు వసూలు చేసి సరికొత్త రికార్డు సృష్టించింది ఈ సినిమా.దీంతో టాలెంట్ ఉంటే ఏ భాషలో అయినా సత్తా చాటవచ్చు అని మరొకసారి తెలుగమ్మాయి నిరూపించింది అంటూ పలువురు ఈమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈమె ఎవరు? ఈమె బ్యాక్ గ్రౌండ్ ఏంటి? అనే విషయాలు కూడా ఆరా తీస్తున్నారు.. శివాని నాగారం విషయానికి వస్తే.. ఈమె నటి మాత్రమే కాదు క్లాసికల్ డాన్సర్ అలాగే గాయని కూడా..

1988 హైదరాబాదులో పుట్టిన ఈమె చిన్నప్పటి నుంచే కూచిపూడి నేర్చుకుంది. విల్లా మేరీ కాలేజీలో కామర్స్ లో డిగ్రీ పూర్తి చేసిన ఈమె.. 'అంతర్గత' అనే షార్ట్ ఫిలిమ్ తో నటిగా మారింది. ఇక 2020లో మిస్టర్ గర్ల్ ఫ్రెండ్ అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఇన్స్టాగ్రామ్ లో ఈ మెసేజ్ చేసిన ఫోటోలు చూసిన దర్శకులు 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్' చిత్రంలో అవకాశం కల్పించారు. ఆ తర్వాత జాతి ర త్నాలం సినిమాలో కూడా ఒక చిన్న పాత్ర పోషించింది. సంగీతంలో ప్రావీణ్యం ఉన్న ఈమె ఖాళీ సమయంలో పిల్లలకు మ్యూజిక్, డాన్స్ నేర్పిస్తూ ఉంటుంది . అలాగే తమ్ముడితో కలిసి పాటలు పాడుతూ.. అటు సోషల్ మీడియాలో కూడా వీటిని పోస్ట్ చేస్తూ భారీ పాపులారిటీ అందుకుంది. ప్రస్తుతం సుహాస్ తో కలిసి ' హే భగవాన్'



అనే సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది. మొత్తానికి అయితే సరైన పాత్ర పడి అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె శ్రీ గౌరీ ప్రియ, వైష్ణవి చైతన్య వంటి కొత్త తరం తెలుగు హీరోయిన్ల జాబితాలో చేరి పోయిందని చెప్పవచ్చు.



## శత్రువులా చూస్తున్నారంటూ మోహన్ లాల్ ఆవేదన!

మాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోగా పేరు సొంతం చేసుకున్న మోహన్ లాల్.. ఇప్పుడు తనను చాలామంది శత్రువులుగా చూస్తున్నారంటూ ఆవేదన పడుతూ మాట్లాడిన మాటలు అభిమానులకు మింగుడుపడడం లేదు. అసలు విషయంలోకి వెళ్తే.. మాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో జస్టిస్ హేమా కమిటీ.. లైంగిక వేధింపులకు సంబంధించిన నివేదిక సమర్పించిన తర్వాత కొంతమంది.. తనపై, తన కమిటీ సభ్యులపై ఆరోపణలు చేయడమే కాకుండా తమను శత్రువుల చూస్తున్నారని పేర్కొన్నారు.. ఇదే విషయంపై మోహన్ లాల్ మాట్లాడుతూ..

"అధ్యక్షుడు అనేది ఒక పదవి మాత్రమే. ఏదైనా సమస్య వస్తే అధ్యక్షుడు ఒక్కడే కారణం కాదు. కానీ ఈ విషయం తెలియక నాపై చాలామంది శత్రుత్వం పెంచుకున్నారు. నిజానికి ఎందుకు నన్ను ఒక శత్రువులా చూస్తున్నారో ఇప్పటికీ అర్థం కావడం లేదు. నాతో పాటు రాజీనామా చేసిన ఇతర వ్యక్తులు తిరిగి కమిటీలోకి వస్తారా? లేదా? అన్నది పూర్తిగా వారి వ్యక్తిగత నిర్ణయం. కానీ అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ను ఎంచుకోవడం ఒక గొప్ప విషయం.. ఎందుకంటే గతంలో మహిళలు చర్చించలేకపోయిన ఎన్నో విషయాలు ఇప్పుడు ధైర్యంగా చర్చిస్తారు. "అమ్మ"కు సపోర్ట్ చేయడానికి ఎప్పుడూ నేను సిద్ధంగా ఉంటాను" అంటూ ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇకపోతే మలయాళ చిత్ర పరిశ్రమలో.. మహిళలు లైంగిక వేధింపులు ఎక్కువగా ఎదుర్కొంటున్నామంటూ జస్టిస్ హేమ కమిటీలో వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్ (అమ్మ) అప్పటి అధ్యక్షుడు మోహన్ లాల్ కూడా రాజీనామా చేశారు. అదే సమయంలో ఆయనతో పాటు మొత్తం 17 మంది సభ్యులు ఉన్న మొత్తం పాలకమండలి కూడా తమ పదవుల నుంచి వైదొలిగారు. ఆ తర్వాతనే ఈ ఏడాది ఎన్నికలు జరగగా శ్వేతా మేనన్ అధ్యక్షురాలిగా ఎన్నికయింది. అంతేకాదు 30 ఏళ్ల చరిత్ర కలిగిన అమ్మలో తొలిసారి ఒక మహిళ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టడం ఇదే తొలిసారి అని చెప్పవచ్చు. ఇక తాను తన పదవికి రాజీనామా చేసినా అమ్మకి మాత్రం ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు మోహన్ లాల్. మోహన్ లాల్ సినీ కెరియర్ విషయానికి వస్తే.. మలయాళం సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న ఈయన ఇటీవల హృదయపూర్వం సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పటికే రూ.50 కోట్ల క్లబ్ లో చేరిన ఈ సినిమా త్వరలో రూ.100 కోట్ల క్లబ్లో కూడా చేరబోతుందని సమాచారం. అలాగే మాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో రూ.100 కోట్ల క్లబ్లో చేరిన తొలి హీరోగా మోహన్ లాల్ రికార్డు సృష్టించడమే కాకుండా ఇటీవల వచ్చిన %ూ%2: ఎంపురాన్, తుడురమ్ చిత్రాలతో కూడా వరుసగా రూ.50 కోట్ల క్లబ్లో చేరి వరుసగా హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. ఇక మరొకవైపు టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలో దోస కింగ్ బయోపిక్ లో చేయబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కానీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.. ప్రస్తుతం వృషభ అనే సినిమా ప్రకటించిన విషయం తెలిసిందే.

# కిష్కింధపురిలో ఆ రిఫరెన్సులు?



: రీసెంట్ గా భైరవం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఇప్పుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అదే కిష్కింధపురి. శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన ఈ సినిమా హార్రర్ థ్రిల్లర్ జానర్ లో తెరకెక్కింది. కౌశిక్ పెగిల్లపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు గారపాటి నిర్మించారు. రెగ్యులర్ హార్రర్ సినిమాల్లా కాదు ఇప్పటికే ప్రోమోలు, టీజర్, ట్రైలర్ ద్వారా మంచి హైప్ ను తెచ్చుకున్న కిష్కింధపురి హార్రర్ థ్రిల్లర్ జానర్ లోనే కొత్తగా తెరకెక్కిందని అంటున్నారు. ఈ సినిమా రెగ్యులర్ హార్రర్ సినిమాల మాదిరి కాకుండా అందులోని గ్రిప్పింగ్ స్టోరీ, అసాధారణ కథతో అందరినీ ఆశ్చర్యపరుస్తుందని అంటున్నారు. ఈ కథకు శ్రీనివాస్ ఎంతో ఇంప్రెస్ అయ్యారని, కథ విన్న తర్వాత ఆయనెలాంటి మార్పులు చెప్పలేదని తెలుస్తోంది. అంతేకాదు, కిష్కింధపురి కథ రామాయణం నుంచి స్ఫూర్తి పొంది రామాయణం నుంచి ఇన్‌స్పైర్ అయి తీసుకుందని కూడా టాక్ వినిపిస్తోంది. వాస్తవానికి కిష్కింధపురి అనే టైటిల్ వినగానే ఎవరికైనా ముందు గుర్తొచ్చేది రామాయణమే. కథ, సినిమాలోని చాలా అంశాలు రామాయణంకు కనెక్ట్ అయి ఉంటాయని కూడా అంటున్నారు. ఇప్పటికే రామాయణం నుంచి స్ఫూర్తి పొందిన సినిమాలు ఎన్నో వచ్చాయి. అలా వచ్చిన సినిమాలన్నీ ఆడియన్స్ ను బాగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడు కిష్కింధపురి కూడా ఆ సక్సెస్‌ఫుల్ మార్గాన్నే ఎంచుకున్నట్టు కనిపిస్తోంది. టెక్నికల్ గా కూడా కిష్కింధపురి చాలా రిచ్ గా కనిపిస్తోంది.

అందుకే చిత్ర యూనిట్ సినిమాపై అంత కాన్ఫిడెంట్ గా కనిపిస్తోంది. మరో మూడు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా పాజిటివ్ బజ్ తో రిలీజ్ కానుంది. మరి కిష్కింధపురి ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.



# ఆశలన్నీ ప్రభాస్ మీదే పెట్టుకుంది...!

: మలయాళి ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్ద కాలంకు పైగా అయింది. అయితే ఇప్పటి వరకు ఒకటి రెండు సినిమాలు తప్ప పెద్దగా విజయాలను ఈమె సొంతం చేసుకోలేక పోయింది. హీరోయిన్గా ఈమె చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఫలితాలను అందించడంలో విఫలం అవుతున్నాయి. గత ఏడాది ఈమె నటించిన తంగలన్ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా ఫలితం తారుమారు అయింది, అంతే కాకుండా ఆ సినిమాలో ఈమె పోషించిన పాత్ర కారణంగా అసలు ఉందా లేదా అన్నట్లుగా కామెంట్స్ వచ్చాయి. ప్రస్తుతం మాళవిక మోహనన్ చేతిలో అరకొర సినిమాలు మాత్రమే ఉన్నాయి. అందులో ప్రభాస్‌తో నటిస్తున్న రాజాసాబ్ ఒకటి అనే విషయం తెల్సిందే. ప్రభాస్ రాజాసాబ్ మూవీలో ముగ్గురు ముద్దుగుమ్మలు ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమాలో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్న విషయం తెలిసిందే. ముగ్గురు హీరోయిన్స్‌లో ఒక హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటిస్తోంది. ఇప్పటికే ఈమె పార్ట్ షూటింగ్ పూర్తి అయిందని సమాచారం. రాజాసాబ్ ఈ ఏడాది ఆరంభంలో విడుదల కావాల్సి ఉండగా అనేక కారణాల వల్ల సినిమా వాయిదా పడుతూ వచ్చింది. మొదట ప్రభాస్ బిజీగా ఉండటం వల్ల షూటింగ్ ఆలస్యం అయింది, ఆ తర్వాత వీఎఫ్ఎక్స్ కారణంగా ఆలస్యం అవుతూ వస్తోంది. ఈమధ్య కాలంలో ఎక్కువ సినిమాలు వీఎఫ్ఎక్స్ ఆలస్యం కారణంగా వాయిదా పడుతూ వస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమాపై ఆశలు పెట్టుకుని మాళవిక మోహనన్ ఎదురు చూస్తున్న విషయం తెల్సిందే. ఆమె ఈ సినిమా విడుదల తర్వాతే తెలుగులో మరిన్ని సినిమాలు చేయాలని భావిస్తుందట. టాలీవుడ్లో మాళవిక మోహన్ ఎంట్రీ హీరోయిన్‌గా మాళవిక మోహన్ కి తెలుగులో మంచి ఎంట్రీ అని అంతా భావించారు. కానీ రాజాసాబ్ సినిమా ఆలస్యం కావడం వల్ల ఆమెకు ఎంత వరకు కలిసి వస్తుంది అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజాసాబ్ సినిమా విడుదలకు ముందే తమ సినిమాలో నటించాలి అంటూ పలువురు తెలుగు ఫిల్మ్ మేకర్స్ మాళవికను సంప్రదించారట. కానీ ఆమె మాత్రం ఇప్పటి వరకు తెలుగులో మరే సినిమాకు ఓకే చెప్పలేదు. రాజాసాబ్ సినిమా తర్వాత టాలీవుడ్‌లో తన క్రేజ్ అమాతం పెరగడం ఖాయం. కనుక అప్పుడు మంచి సినిమాల్లో ఆఫర్లు వస్తాయి అనే నమ్మకంతో ఆమె ఉంది. అందుకే ఆమె కొత్త సినిమాలను ఒప్పుకోవడం లేదు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కార్తీతో కలిసి సర్దార్ 2 మూవీలో ఇటీవల ఈమె మలయాళ మూవీ హృదయపూర్వక సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా పెద్దగా ఆడలేదు. పైగా ఆ సినిమా వల్ల మలయాళంలో ఈమెకు చేతి వరకు వచ్చిన ఆఫర్ సైతం కోల్పోవాల్సి వచ్చింది అంటూ పుకార్లు వినిపిస్తున్నాయి. రాజాసాబ్ పూర్తి చేసిన మాళవిక మోహనన్ మరో వైపు సర్దార్ 2 సినిమాలో నటిస్తోంది. కార్తీ హీరోగా నటిస్తున్న ఆ తమిళ మూవీలో ఈమె ఏ మేరకు ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపించబోతుంది అనే విషయంలో క్లారిటీ లేదు. తమిళనాట ఈ అమ్మడికి ఉన్న గుర్తింపు నేపథ్యంలో అక్కడ నుంచి వరుస సినిమాలు వస్తాయని అంతా భావించారు. కానీ ఆమెకు అక్కడ కూడా పెద్దగా ఆఫర్లు వస్తున్నట్లుగా లేవు. అందుకే ప్రస్తుతం చేతిలో సర్దార్ 2 సినిమా మాత్రమే ఉంది. టాలీవుడ్‌లో ఈమె మరిన్ని సినిమాలు చేయాలి అంటే రాజాసాబ్ హిట్ కావాల్సిందే. మరి మాళవిక పెట్టుకున్న ఆశలు ఎంత వరకు రాజాసాబ్ సినిమా నిలబెడుతుంది అనేది చూడాలి.

# బాహుబలి మాహిష్మతిని కొట్టేసేలా 30ఎకరాల్లో సెట్

: ముక్కుకు రింగు.. పచ్చబొట్టు.. పొడవాటి జడతో నేచురల్ స్టార్ నాని సర్ ప్రైజ్ ఇచ్చినప్పుడే ఇందులో ఏదో సంథింగ్ ఉందని అంతా ఊహించారు. ఇప్పటివరకూ నాని- శ్రీకాంత్ ఓదెల బృందం - ప్యారడైజ్ - టీజర్, పోస్టర్లతో చాలా మాయాజాలం సృష్టించింది. నాని తన కెరీర్ లో మునుపెన్నడూ లేనంతగా కండలు పెంచి ఆశ్చర్యపరిచాడు. తాను ఎంచుకున్న పాత్ర లుక్ కోసం కఠోరమైన శిక్షణ పొందాడు.

ఒక్క సినిమా కోసం రూపాల్ని మార్చే ఊసరవెల్లిలా మారాడు. ఈ సినిమా వచ్చే ఏడాది 26 మార్చిలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద స్క్రీన్లలో విడుదల కానుంది. ఆసక్తికరంగా స్పానిష్, ఇంగ్లీష్, బెంగాలీ సహా బహు భాషలలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ పర్ఫెక్ట్ ప్లానింగ్ తో ముందుకు సాగుతున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం సినిమాకి అదనపు బలం కానుంది. ఆసక్తికరంగా ప్యారడైజ్ కోసం 30 ఎకరాల్లో బాహుబలి మాహిష్మతిని మించేలా సెట్ ని నిర్మిస్తున్నారని సమాచారం.

ఇది వినడానికి కొంత జోక్ గా అనిపించినా కానీ, టైమ్ పాస్ కోసం చెప్పడం లేదు. నాని ఈ చిత్రంలో ఒక అద్భుతమైన పాత్రలో నటిస్తున్నాడు. అతడు మురికివాడల నుంచి ఎదిగిన గొప్ప వ్యక్తిగా కనిపించబోతున్నాడు. అంటే.. దీనికోసం మురికివాడను సృష్టించాలి కదా! అందుకే %-%బాహుబలి ఆఫ్ స్లమ్స్%-% పాత్ర కోసం %-%మాహిష్మతి ఆఫ్ స్లమ్స్%-%ని హైదరాబాద్ ఔటర్ లోని 30 ఎకరాల్లో ఒక పెద్ద స్లమ్ సెట్ ని క్రియేట్ చేస్తున్నారని తెలుస్తోంది. మురికివాడల మధ్యలో ఒక భారీ వంపు ఉంటుంది. ఇది సినిమా పోస్టర్లలో, టీజర్ లో కనిపించింది. ఈ వంపు ప్రధాన పాత్ర సామ్రాజ్యానికి కేంద్రం. %--%ఈ సెట్ %-%బాహుబలి ఫ్రాంచైజీ నుండి మహిష్మతి సామ్రాజ్యం అంత పెద్దది%--% అని చెబుతున్నారు. ఇంతకుముందు విడుదలైన టీజర్‌లో మురికివాడల నుండి వచ్చి అధికారంలోకి వచ్చే పాత్రను నాని పోషిస్తున్నాడని స్పష్టంగా క్లారిటీ వచ్చేసింది. ట్రైలర్ తో మరింత హైప్ పెంచుతారనడంలో సందేహం లేదు. ప్రస్తుతం పెండింగ్ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. - దసరా - లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని- శ్రీకాంత్ ఓదెల జోడీ ఈసారి ఏదైనా కొత్తగా ఏదైనా చేయాలని తపిస్తున్నారు. దానికోసం ఎంపిక చేసుకున్న కథాంశం కూడా భారీ కాన్వాసుతో కుదిరింది. ఈ చిత్రంలో నాని విభిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నాడు. నిర్మాతలు రాజీ లేని బడ్జెట్ ని వెచ్చించి ప్రామాణికతను సృష్టించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. నాని కెరీర్ లో ఈ చిత్రం మార్కెట్ పరంగా బెంచ్ మార్క్ ని సృష్టించనుందని

